నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శుక్రవారం 07, మార్చి 2025 16 పేజీలు







స్వామివారికి బ్రహ్మోత్సవాలకు రాష్ట్ర నలుమూలల నుంచి తరలివస్తున్న భక్తులు

# గోవర్ధనగిరిదారి అలంకారంలో దర్శనమిచ్చిన.. యాదగిరీశుడు

యాదగిరిగుట్ట మార్చి 6 ప్రభాతవార్త:

ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి ఆలయంలో స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 1 నుండి 11 వరకు అత్యంత వైభవముగా నిర్వహించబడుతున్నాయి. ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామి వారి ఆలయంలో కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు గురువారం ఉదయం శ్రీ స్వామి వారి ఆలయములో నిత్యారాధనల అనంతరం ఉదయం గం.900లకు స్వామి వారు గోవర్ధనగిరి దారి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆలయ అర్చకులు స్వామివారిని గోవర్ధనగిరి దారి అలంకారంలో అత్యంత సుందరంగా అలంకరించి ఆలయ ప్రధానార్చకులు ఉప ప్రధానార్చకులు, యజ్ఞాచార్యులు, వేద పండితులు, అర్చక బృందము, పారాయణీకులు మేళ తాళాలు మంగళ వాయిద్యాలు వేద పారాయణ నడుమ వేద పారాయణికులు స్వామి వారి పారాయణాల పటిస్తుండగా స్వామివారి సేవను ఆలయ మాడవీధులలో ఊరేగింపు సేవ నిర్వహించి ఆలయ తూర్పు రాజగోపురం ముందు స్వామి వారిని వేంచేపు చేసి ఆలయ ప్రధాన అర్చకులు నల్లందిగల్ లక్ష్మీనరసింహ ఆచార్యులు ఉప ప్రధానార్చకులు అర్చకులు స్వామివారి

2వ పేజీలో..

2 లో..



2 లో..

# నో సొల్యూషన్ .. ఓన్లీ రిజెక్ట్

తిరస్కరణకు గురవుతున్న దరఖాస్తులు

లబోదిబోమంటున్న లబ్ధిదారులు

ఏండ్ల తరబడి నుంచి రెవెన్యూ సమస్యలు

జిల్లా కలెక్టర్ ఆదేశించినా

క్షేత్రస్థాయిలో కదలని ఫైల్స్

భువనగిరి, ప్రభాతవార్త :

పెండింగ్‌లో ఉన్న ధరణి ధరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించి భూ సమస్యలకు చెక్ పెట్టాలంటూ జిల్లా కలెక్టర్, రెవెన్యూ అదనపు కలెక్టర్ స్పష్టమైన మార్గదర్శకాలను జారీ చేస్తున్నారు. క్షేత్రస్థాయిలోని కొంతమంది రెవెన్యూ అధికారులు మాత్రం డ్యాస్ బోర్డుపై అర్జీల సంఖ్యను తగ్గించుకోవడానికే ప్రాధాన్యత ఇస్తున్నారు తప్ప సమస్యలు మాత్రం పరిష్కరించకుండా క్షేత్రస్థాయిలోనే తిరస్కరణకు గురి చేస్తున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో గుండాల, అడ్డగూడూరు, మోటకొండూర్, ఆత్మకూరు(ఎం), వలిగొండ, రామన్నపేట, తుర్కపల్లి, బొమ్మలరామారం, తదితర మండలాల్లో భూ సమస్యలను పరిష్కరించాలంటూ ధరణి పోర్టల్‌ద్వారా అనేకమంది రైతులు తమ సమస్యలను పరిష్కరించాలంటూ చేసుకున్న ధరఖాస్తులు యేండ్లు గడిచిపోతున్నా సమస్యలు



# ఏసిబి అధికారులకు చిక్కిన ట్రాన్స్‌కో చౌటుప్పల్ ఏడిఈ శ్యామ్‌ప్రసాద్

**రూ.70 వేలను లంచంగా తీసుకుంటూ కార్యాలయంలోనే పట్టుబడిన వైనం**

చౌటుప్పల్, మార్చి 6 ప్రభాతవార్త

చౌటుప్పల్ ట్రాన్స్‌కో ఎడిఈ గాజుల శ్యామ్ ప్రసాద్ గురువారం తన కార్యాలయంలో రూ.70 వేలు లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ అధికారులకు పట్టుబడిన సంఘటన చోటు చేసుకుంది. అవినీతి నిరోధక శాఖ ఉమ్మడి జిల్లా డిఎస్‌పి ఎం.జగదీష్ చందర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని తంగడపల్లి రెవిన్యూ పరిధిలోని అక్రిట్ సోలార్ పరిశ్రమలో సోలార్ విద్యుత్‌ను

# సబ్సిడీపై సోలార్ యూనిట్లు

## పీఎం సూర్య ఘర్ పథకం అమలు



2 లో..

సోలార్ విద్యుత్ ప్యానళ్ళ ఏర్పాటుకు ముందుకు వస్తున్న జనం

తగ్గనున్న విద్యుత్ బిల్లులు

సోలార్ వినియోగంతో పర్యావరణానికి మేలు

జాతీయ బ్యాంకుల నుండి రుణం

ప్రభాతవార్త, నడిగూడెం (సూర్యాపేట)

రోజురోజుకు ప్రజల అవసరాలు పెరుగుతున్నాయి. అందుకు అనుగుణంగా విద్యుత్తు వాడకం కూడా పెరుగుతుంది. దీంతో బిల్లులు కూడా ఎక్కువ మొత్తంలో వస్తున్నాయి. వేసవి కాలము ప్రవేశించిందంటే విద్యుత్ వినియోగము రెండు మూడు ఇంత లు పెరుగుతుంది. ఈ క్రమంలో విద్యుత్తు బిల్లులు కూడా పెద్ద మొత్తంలో వస్తున్నాయి. వేసవిలో కూలర్లు, ఏసీలు ఎక్కువగా వినియోగిస్తారు. దీంతో విద్యుత్ బిల్లులు కూడా మండుతున్నాయి. సూర్య రష్మితో విద్యుత్తును ఉత్పత్తి చేసుకునేందుకు సోలార్ విద్యుత్తు ఎంతగానో ఉపయోగపడుతుంది. గత కొంతకాలంగా ఎక్కువ సంఖ్యలో విద్యుత్ వినియోగదారులు సోలార్ విద్యుత్తును వినియోగిస్తున్నారు. ప్రతి సంవత్సరం సోలార్ విద్యుత్తు వినియోగించే వారి సంఖ్య పెరుగుతుంది. ఈ క్రమంలో ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకము అమలు చేస్తున్నారు. సబ్సిడీపై సోలార్ యూనిట్లు అందజేస్తున్నారు. జాతీయ బ్యాంకుల కూడా రుణాలను ఇస్తుండడంతో విరివిగా సోలార్ యూనిట్లు కొనుగోలు చేసుకుంటున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా సోలార్ ప్యానల్స్

# గోవర్ధనగిరి దారి అలంకారంలో దర్శనమిచ్చిన యాదాద్రీషుడు..

(మొదటి పేజీ తరువాయి..)

వైభవాన్ని గోవర్ధనగిరి దారి అలంకార విశేషాలు భక్తులకు వివరించారు భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో స్వామివారిని సేవిస్తూ తరించారు.

**గోవర్ధనగిరి దారి అలంకార శేవ ప్రత్యేకత :**

పరమాత్మ శ్రీకృష్ణ అవతారములో బృందావనములో ఎన్నో లీలలను చూపాడు. ఒకనాడు బృందావనములోని గోపకులందరు మేఘాధిపతియైన ఇంద్రుడిని పూజిస్తే వర్షములు పడునని, తద్వారా గోవులకు గ్రాసము లభించునని ఇంద్రపూజ చేయడం ప్రారంభించారు. శ్రీకృష్ణుడు ఇంద్రపూజను నిరాకరించి గోవర్ధన పర్వతమును పూజించమని చెప్పగా. దానికి కోపగించిన ఇంద్రుడు, కుంభ వర్షమును కురిపించడం ప్రారంభించాడు. ఇంద్రుని గర్వాన్ని ఆణచుటకై శ్రీకృష్ణుడు తన చిటికెన వ్రేలుతో గోవర్ధన పర్వతాన్ని ఎత్తి గోవులను, గోపాలకులను రక్షించాడు ఇదియే గోవర్ధనగిరి దారి శ్రీకృష్ణుడు విశేషమును గ్రహించిన ఇంద్రుడు గర్వాన్ని వదిలి గోవిందః ఇతి లోకేత్వాం, గోస్య భువిమానవాః అని గోవింద అను నామమును శ్రీకృష్ణునికి బిరుదుగా ఇచ్చి ఉపక్రమించెను. శ్రీ స్వామి వారు గోవర్ధన గిరి ధారిగా భక్తులకు దర్శన భాగ్యము కలిగించాడు.

**సాయంకాల కార్యక్రమంలు :**

సాయంకాలము గం. 700లకు స్వామి వారిని సింహ వాహన శేవ లో అలంకరించి తిరు వీధులలో ఆలయ ప్రధానార్చకులు, ఉప ప్రధానార్చకులు, యజ్ఞాచార్యులు, వేదపండితులు, అర్చక బృందం, పారాయణీకులు అత్యంత వైభవముగా ఊరేగింపు వేడుక నిర్వహించారు. ఈ వేడుకలో ఆలయ అధికారులు, ఉద్యోగ సిబ్బంది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.సింహ వాహన శేవ ప్రత్యేకత :బ్రహ్మోత్సవములలో స్వామి వారు సింహవాహనారూపుడై భక్తులకు దర్శనం ఇచ్చారు. నృసింహ ఆకృతి కలిగిన స్వామి వారు మృగరాజైన సింహముపై ఊరేగుట భక్తులకు ఎంతో కనుల విందు చేసింది.. సింహవాహనారూపుడైన స్వామి వారిని దర్శించిన దుష్టశక్తుల భయము తొలగి స్వామి అనుగ్రహం కలుగునని శాస్త్రోక్తం.

**ధార్మిక, సాహిత్య, సంగీత మహాసభలు :**

బ్రహ్మోత్సవములలో నిర్వహించు సాంస్కృతిక కార్యక్రమములలో భాగంగా నిర్వహింపబడిన కార్యక్రమ వివరములు : శ్రీపుండరీక భక్త సేవా సమాజం, భూదానోపోచంపల్లి వారిచే భజన నిర్వహించారు శ్రీ భాగ్య లక్ష్మిమహిళా భజన మండలి, యాదగిరిగుట్ట వారిచే భజన నిర్వహించారు. ఆలయ ఆస్థానం విద్వాంసులు చే మంగళవాద్యం నిర్వహించారు ఆలయ ఆస్థానం విద్వాంసులు చే వైదిక ప్రార్థన నిర్వహించారు శ్రీమాన్ ఎ.కె.శ్రీ నివాసా చార్యులు , హైద్రాబాద్ వారిచే భగవత్ భక్తులు, వారిని భగవానుడు రక్షించిన విధానము ఉపన్యాసం నిర్వహించారు. శ్రీ ముదపాక బాలసుందరం భాగవతార్ , తాడేపల్లి గూడెం వారిచే విరాటపర్వం అనే హరికథా గానము చేసిరి హరికథ నిర్వహించారు. స్మరణ డాన్స్ అకాడమీ బృందం హైద్రాబాద్ వారిచే భరతనాట్యం నిర్వహించారు. మహతి ఆర్ట్స్, వింజమూరి లక్ష్మి బృందం, హైద్రాబాద్ వారిచే భక్తి సంగీతం నిర్వహించారు. దుర్గాబాయ్ దేశ్ ముఖ్ ఫైన్ ఆర్ట్స్ బృందం, హైద్రాబాద్ వారిచే భక్తి సంగీతం నిర్వహించారు. సాయంకాలము గం.600ల నుండి రాత్రి గం.900ల వరకు ప్రముఖ శాస్త్రీయ సంగీత విద్వాంసులు శ్రీ గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్ (టి.టి.డి. ఆస్థాన విద్వాంసులు) వారిచే అన్నమాచార్య సంకీర్తన విభావరి నిర్వహించారు.ఈ సేవలో ఆలయ ప్రధాన అర్చకులు ఉప ప్రధాన అర్చకులు వేద పారాయణికుల పారాయణాలు వేదపఠనాల నడుమ స్వామి వారి సేవ అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలలో ఆలయ ఆనువంశిక ధర్మకర్త బి.నరసింహ మూర్తి , ఆలయ కార్యనిర్వహణాధికారి ఎ. భాస్కర రావు , డిప్యూటీ ఈవో దోర్బల భాస్కర్ శర్మ, ఏఈవోలు గజవెల్లి రఘు, రమేష్ బాబు.ఆలయ అధికారులు ఆలయ సిబ్బంది,భక్తులు పాల్గొని శ్రీ స్వామి వారిని దర్శించుకుని సేవించుకున్నారు.

# సబ్సిడీపై సోలార్ యూనిట్లు

(మొదటి పేజీ తరువాయి..)

తీసుకున్న వారి సంఖ్య పెరిగింది. ఒకటి నుంచి ఆరు కిలోవాట్ల సామర్థం వరకు ప్యానళ్లు పొందవచ్చు. సూర్యాపేట జిల్లాలో ఇప్పటికే 97 వరకు గృహాల యజమానులు ఇళ్లపై సౌర విద్యుత్తు ప్యానల్ లు ఏర్పాటు చేసుకున్నారు. సూర్యగర్ యోజన పథకం కింద వీటిని ఏర్పాటు చేసుకొని సోలార్ విద్యుత్ను వినియోగించుకుంటున్నారు. దరఖాస్తులు చేసుకోగానే విద్యుత్ శాఖ అధికారులు గృహాలకు వచ్చి పరిశీలించి సోలార్ ప్యానల్స్ ఏర్పాటుకు అనుమతిస్తున్నారు. మరి కొంతమంది సోలార్ ప్యానల్స్ కొనుగోలు చేసుకునేపనిలో ఉన్నారు. ఒక్కో కుటుంబం ఒకటి నుంచి మూడు కిలోవాట్ల సామర్థం కలిగిన సౌర విద్యుత్తు ప్యానల్ లు ఏర్పాటు చేసుకునే అవకాశం ఉంది. కిలో వాట్ సామర్థం గల సౌర విద్యుత్తు ప్యానెల్ ఏర్పాటు చేసుకోవడానికి 80,000 వేల రూపాయలు ఖర్చు కాగా కేంద్ర ప్రభుత్వము 30 వేల రూపాయలు సబ్సిడీ ఇస్తుంది. రెండు కిలోవాట్ల సామర్థం గల సౌర విద్యుత్తు ప్యానల్ లు ఏర్పాటు చేసుకునేందుకు 1,60,000 ఖర్చుకాగా కేంద్ర ప్రభుత్వము 60 వేల రూపాయలు సబ్సిడీ ఇచ్చేందుకు ముందుకొచ్చింది. మూడు కిలోవాట్ల సామర్థం తో కూడిన సౌర విద్యుత్తు ప్యానల్స్ ఏర్పాటు చేసుకునేందుకు రెండు లక్షల పదివేలు రూపాయలు ఖర్చు వస్తుండగా కేంద్ర ప్రభుత్వము 78 వేల రూపాయలు సబ్సిడీ ఇవ్వనుంది. మూడు కిలోమీటర్ల సామర్థం కలిగిన ప్యానల్ తో నెలకు 400 నుంచి 500 యూనిట్లు విద్యుత్తు ఉత్పత్తి కానుంది. ఐదు కిలోమీటర్ల ప్యానల్ ఏర్పాటు చేసుకుంటే మూడు లక్షల ఇరవై వేల రూపాయలు ఖర్చు వస్తుంది. ఇందులో 78,000 రూపాయలు రాయితీ లభిస్తుంది. నెలకు 600 యూనిట్లు వరకు విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. వినియోగదారులు వాడుకున్న తర్వాత మిగిలిన విద్యుత్తు ను విద్యుత్ శాఖ కొనుగోలు చేసుకుని యూనిట్కు మూడు రూపాయల 25 పైసల చొప్పున ఆరు నెలలకు ఒకసారి నగదు చెల్లిస్తుంది. సౌర విద్యుత్తు ప్యానల్స్ ఏర్పాటు చేసుకునే వినియోగదారులు జాతీయ బ్యాంకుల నుంచి రుణం కూడా తీసుకోవచ్చు. ప్యానెల్స్ ఏర్పాటు చేసే కంపెనీ వారు జాతీయ బ్యాంకు అధికారులతో మాట్లాడి ఆయా బ్యాంకుల నుంచి రుణము మంజూరు చేయిస్తారు. తీసుకున్న రుణం బ్యాంకుకు వాయిదాల రూపంలో అనుకున్న సమయంలో చెల్లించాలి. వాయిదాల తేదీల ప్రకారము రుణాన్ని చెల్లించాల్సి ఉంటుంది. సౌర విద్యుత్తు ప్యానల్స్ పొందేందుకు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు చేసుకునే సమయంలో వ్యక్తిగత వివరాలు సెల్ నంబర్స్ ఓటిపి ఇంటి విద్యుత్తు సర్వీస్ కనెక్షన్ తదితర వివరాలు నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. దరఖాస్తులను విద్యుత్ శాఖ అధికారులు పరిశీలిస్తారు. ఆ తర్వాత విద్యుత్ శాఖ సిబ్బంది గృహాలకు వెళ్లి పరిశీలించి సౌర విద్యుత్తు ప్యానెల్స్ ఏర్పాటుకు సాంకేతికపరమైన అనుమతులు ఇస్తారు. వినియోగదారులకు ఇష్టమైన కంపెనీని ఎంపిక చేసుకుంటే సదర్ కంపెనీ సిబ్బంది వచ్చి ప్యానెల్స్ ఏర్పాటు చేస్తారు. అనంతరం లబ్ధిదారుల ఖాతాలో సబ్సిడీ సొమ్ము జమ చేస్తారు. సూర్యాపేట జిల్లాలో ఇప్పటివరకు 540 మంది దరఖాస్తులు చేసుకున్నట్లు సమాచారం. 517 మంది సౌర విద్యుత్తు ప్యానల్స్ ఏర్పాటు చేసుకున్నారు. మరో మూడు శాతం మంది ప్యానెల్స్ ఏర్పాటు చేసుకునే పనిలో నిమగ్నమయ్యారు. అదేవిధంగా నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాలో కూడా సూర్యరష్మితో విద్యుత్ ఉత్పత్తి చేసుకునేందుకుగాను సోలార్ విద్యుత్తును వినియోగించుకునేందుకు సోలార్ యూనిట్లు సబ్సిడీపై తీసుకుంటున్నారు.

తీసుకున్న వారికి మంచి ప్రయోజనం కలుగుతుండడంతో వారిని చూసి మిగిలిన వారు కూడా సబ్సిడీపై సోలార్ యూనిట్లు కొనుగోలు చేసుకునే పనిలో ఉన్నారు. సౌర విద్యుత్ వినియోగంతో విద్యుత్ బిల్లులు తగ్గటంతో పాటు పర్యావరణానికి మేలు జరుగుతుందని విలువైన భూగర్భ ఖనిజాలను పరిరక్షించుకోవచ్చని విద్యుత్ శాఖ అధికారులు అంటున్నారు. అధికారులు కూడా ప్రధానమంత్రి సూర్యఘర్ పథకంతో కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరిస్తున్నారు. సబ్సిడీపై సోలార్ యూనిట్లు అందజేస్తుండడంతో వినియోగదారులు ముందుకొస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సైతం విస్తృత ప్రచారం చేపట్టారు. ముఖ్యంగా వేసవిలో సోలార్ విద్యుత్ వినియోగము వినియోగదారులకు ఎంతో లబ్ధి చేకూరుస్తుంది. ఈ క్రమంలోనే సోలార్ యూనిట్లు కొనుగోలు చేసుకుంటున్నారు.

# నల్లగొండ జిల్లాలో ఫుడ్ సేఫ్టీ ఆన్ వీల్స్ ప్రారంభం

## పాల్గొన్న కలెక్టర్, అదనపు కలెక్టర్

**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త మార్చి 6**

నేడు నల్లగొండ జిల్లా లో "ఫుడ్ సేఫ్టీ ఆన్ వీల్స్" ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ముఖ్య అతిథులుగా హాజరై, వాహనాన్ని ప్రారంభించారు.ఈ వాహనం ప్రారంభించే ప్రధాన ఉద్దేశ్యం ప్రజలకు ఆహార భద్రత పై అవగాహన కల్పించడం, ఆహారంలో కల్తీని గుర్తించే విధానాలను ప్రజలకు అందించడం, అలాగే క్వాలిటీ ఫుడ్ వినియోగంపై ప్రజలను చైతన్యవంతులను చేయడం.ఫుడ్ సేఫ్టీ ఆన్ వీల్స్ ముఖ్య ఉద్దేశాలు: ఆహార నాణ్యత తనిఖీ: రహదారి పక్కన ఉన్న చిన్న వ్యాపారస్తులు, హోటళ్లలో అమ్ముతున్న ఆహార నాణ్యతను పరిశీలించడం. కల్తీ ఆహారాన్ని గుర్తించడం: ప్రాథమిక స్థాయిలో ఆహార పదార్థాలలో కల్తీ ఉందో లేదో పరీక్షలు నిర్వహించడం. సాధారణ ప్రజలకు



అవగాహన: వినియోగదారులకు ఫుడ్ సేఫ్టీపై అవగాహన కల్పించడం, కల్తీ ఆహారం తీసుకోవడం వల్ల కలిగే అనారోగ్య సమస్యలను వివరించడం. వ్యాపారులకు మార్గదర్శకాలు: హోటల్ యజమానులు, టిఫిన్ సెంటర్లు, ఇతర ఆహార ఉత్పత్తి చేసే వారు పాటించాల్సిన నిబంధనలను తెలియజేయడం.ఈ వాహనం ప్రజలకు అందుబాటులో ఉండి, ప్రత్యేకంగా గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు కూడా ఆహార భద్రత పై అవగాహన కల్పిస్తుంది. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, "నల్లగొండ జిల్లా ప్రజలు ఆరోగ్యంగా ఉండటానికి, కల్తీ రహిత ఆహారం అందుబాటులో ఉండేందుకు ఈ వాహనం ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ప్రజలందరూ దీనిని సద్వినియోగం చేసుకోవాలి" అని సూచించారు.అలాగే జోనల్ అసిస్టెంట్ ఫుడ్ కమిషనర్ వి. జ్యోతిర్మయి తెలంగాణ ఫుడ్ సేఫ్టీ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫుడ్ సేఫ్టీ కమిషనర్,తెలంగాణ ఆదేశాల మేరకు ఈ వాహనాన్ని నల్గొండ జిల్లాలో కేటాయించారని, ఈ వాహనం ద్వారా స్థానికంగా తక్షణ పరీక్షలు నిర్వహించి, ఆహార నాణ్యతను నిర్ధారించేందుకు ఉపయోగపడుతుందని, సురక్షితమైన ఆహార పదార్థాలను ప్రజలకు అందించడానికి, మరియు వారిలో ఆహార కల్తీల పట్ల అవగాహన చైతన్యం కల్పించడానికి ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఫుడ్ సేఫ్టీ అధికారి పి. స్వాతి, ఫుడ్ సేఫ్టీ అధికారి శివ శంకర్ రెడ్డి, ఫుడ్ సేఫ్టీ అధికారి ప్రభాకర్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# నో సొల్యూషన్ .. ఓన్లీ రిజెక్ట్

(మొదటి పేజీ తరువాయి..)

మాత్రం పరిష్కారానికి నోచుకోకుండా పోవడంతో ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతున్న అన్నదాతల సమస్యలు మాత్రం పరిష్కారానికి నోచుకోకుండా పోవడంతో ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతున్న అన్నదాతల సమస్యలు కోకోళ్ళలుగా ఉన్నాయి. వాస్తవంగా తమకు ఉండాల్సిన విస్తీర్ణం ధరణి ఆన్లైన్ పహానీలో తక్కువ నమోదు చేయడంతో మిగిలిన భూమిని సరిచేయాలంటూ ధరణి పోర్టల్లో డబ్బులు చెల్లించి ధరఖాస్తులు నమోదు చేసుకుని అందుకు సంబంధించిన పూర్తి వివరాలను క్షేత్రస్థాయిలోని తహసిల్దార్లకు అందజేస్తున్నారు. అయినా యేండ్లు గడిచిపోతున్నా భూ సమస్యలు మాత్రం పరిష్కరించకుండా సర్వే నెంబర్లో ఉండాల్సిన విస్తీర్ణం కన్నా అధికంగా నమోదై ఉందని సొల్యూషన్ చెప్పకుండా ధరఖాస్తులను రిజెక్ట్ చేయడం కొంతమంది రెవెన్యూ అధికారులకు పరిపాటిగా మారింది. క్షేత్రస్థాయిలో 2013 నుంచి చేతి రాతల పహానీల రికార్డులు నమోదు ఫుల్స్టాప్ పెట్టారు. దశాబ్ధకాలంగా భూముల చేర్పుల, మార్పుల వివరాలు పహానీలు లేకపోవడంతో గ్రామాల్లో సమస్యలు తరుచూ ఉత్పన్నం అవుతున్నాయి. ఇటీవల జిల్లా కలెక్టర్ రెవెన్యూ అదనపు కలెక్టర్ ధరణి గ్రీవెన్స్ సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి సారించి పూర్తి స్థాయి నివేదికలు పంపించాలని స్పష్టమైన ఆదేశాలు క్షేత్రస్థాయిలోని అధికారులకు జారీ చేస్తున్నా... కింది స్థాయి సిబ్బంది అస్పష్టమైన వివరాలతో జిల్లా స్థాయి అధికారులకు నివేదిస్తుండడంతో అనేకమంది రైతుల సమస్యలు పరిష్కారానికి నోచుకోకుండా తిరస్కరణకే గురవుతున్నాయి. ఇటువంటి సంఘటనలు యాదాద్రి జిల్లాపరిధిలో తరుచూ చోటుచేసుకుంటున్నాయి. ధరణి పోర్టల్ వచ్చిన నాటి నుంచి భూ సమస్యలు పరిష్కరించాలని క్షేత్రస్థాయిలో భూమి వివరాలు నమోదు చేయాలని ధరఖాస్తులు చేస్తుంటే ఎందుకు తిరస్కరణకు గురి చేస్తున్నారో వివరాలు తెలపకుండా తిరస్కరణకు గురి చేస్తుండడంతో ఇటీవల జిల్లా కలెక్టర్కు తమ సమస్యలను విన్నవించుకుంటున్న సంఘటనలు సైతం లేకపోలేదు. ప్రభుత్వం సాగునీటి వనరుల కల్పనలో భాగంగా భూ సేకరణలో ప్రభుత్వం సేకరించిన భూమికి రెట్టింపు ఆన్లైన్ ధరణి పహానీలో తొలగింపుకు గురి చేస్తున్నారు. ఈ సంఘటన ప్రధానంగా గుండాల మండలంలో నెలకొంది. గుండాల మండలంలో ఏ జిల్లా స్థాయి అధికారి పర్యటన చేసినా సర్వే నెంబర్లలో నెలకొన్న విస్తీర్ణం సమస్యను (ఆర్ఎస్ఆర్) తొలగించడంతో పాటు నవాబుపేట రిజర్వాయర్ కాలువ తవ్వకంలో భూములు కోల్పోయి పరిహారం పొందిన భూ విస్తీర్ణానికి బదులు రెట్టింపు భూమిని తొలగించారని విన్నవించుకున్నా సమస్యలు మాత్రం తీరడం లేదు. వేలాది రూపాయలు చెల్లించి సమస్యలు పరిష్కరించాలని ధరణి పోర్టల్లో ధరఖాస్తులు చేసుకుంటే నేటికి క్షేత్రస్థాయిలోని కొన్ని మండలాల తహసిల్దార్లు సమస్య పరిష్కారం కోసం నివేదికలు తయారు చేయకుండా క్షేత్రస్థాయిలోనే పెండింగ్లు పెట్టిన సంఘటనలు సైతం లేకపోలేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సర్వే నెంబర్లలో పెరిగిన భూ విస్తీర్ణాన్ని (ఆర్ఎస్ఆర్)ను సరిచేసి ధరణి పోర్టల్ ద్వారా భూ సమస్యల పరిష్కారం కోసం ధరఖాస్తులు చేసుకున్న లబ్దిదారుల సమస్యలను పరిష్కరించకుండా ఉద్దేశ్య పూర్వకంగా నెలల తరబడి కార్యాలయాల చుట్టూ తిప్పుకుంటున్న అధికారులపై జిల్లా కలెక్టర్ కొరడా ఝులిపించి సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోవాలని వ్యవసాయ రైతాంగం విజ్ఞప్తి చేశారు.

# ఎసిబి అధికారులకు చిక్కిన ట్రాన్స్కో చౌటుప్పల్ ఎడిఈ శ్యామ్ప్రసాద్

(మొదటి పేజీ తరువాయి..)



సిక్రమైజేషన్ చేయడం కోసం నెట్ మీటర్ పనులను డీఈ ఆపరేషన్స్ ద్వారా పనులు చేయించడం కోసం తనకు రూ.70 వేలు కావాలని నిజామాబాద్కు చెందిన ప్రివెన్సరీ సోలార్ కంపెనీ యజమాని నుంచి కోరి తీసుకోగా దాడులు నిర్వహించి పట్టుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ దాడుల్లో ఇన్స్పెక్టర్స్ రామారావు, వెంకట్రావు ఉన్నారు. అదే విధంగా ఏక కాలంలో కొత్తపేటలోని అతడి నివాసంపై సైతం ఇన్స్పెక్టర్స్ రఘునందన్, వెంకటేష్లు డాడులు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు పట్టుడిన ఎడిఈని నాంపల్లి ఎసిబి కోర్టు న్యాయమూర్తి ముందు హాజరు పర్చనున్నట్లు ఆయన తెలిపారు. ఎవ్వరైనా ప్రభుత్వ ఉద్యోగి లంచం అడిగిన సందర్భంలో, చట్టం ప్రకారం చర్యలు తీసుకోవడానికి ప్రజలు ఎసిబి అధికారుల టోల్ఫ్రీ నెం. 1064కు సమాచారం అందించాలన్నారు. ఫిర్యాదు దారుల పేర్లు గోప్యంగా ఉంచుతూ తాము తగిన చర్యలు తీసుకుంటామన్నారు.

# రోడ్డు మంజూరు చేయించిన నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జయవీర్

నాగార్జునసాగర్ ప్రభాతవార్త మార్చ6

నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎన్నికల సమయంలో నందికొండ మున్సిపాలిటీ ప్రజలకు కుందూరు జైవీర్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం 1 వ వార్డు విజయ్ విహార్ పక్కన ఉన్న రోడ్డు కు నిధులు విడుదల చేశారు, ఈరోజు ఈ సీసీ రోడ్డు పనులకు నాగార్జునసాగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉంగరాల శ్రీనివాస్, పగడాల నాగరాజు, నందికొండ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ ఈర్ల రామకృష్ణ, ఉపేందర్ రెడ్డిలు సిసి రోడ్డు పనులను ప్రారంభించారు, ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ గత ఎన్నికలలో ఇచ్చిన మాట ప్రకారం సిసి రోడ్డు నిర్మిస్తున్నందుకు గాను కాలనీ ప్రజల తరపున నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు, నాగార్జునసాగర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్ళటానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జై వీర్ రెడ్డి నందికొండ మున్సిపాలిటీనీ అభివృద్ధి పథంలో నడిపించడానికి ముందుంటారని ఇచ్చిన



మాట నిలబెట్టు కోవడంలో కుందూరు బ్రదర్స్ ఎప్పుడు ముందుంటారని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉంగరాల శ్రీనివాస్, పగడాల నాగరాజు, నందికొండ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ ఈర్ల రామకృష్ణ, ఉపేందర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్షా సామగ్రిని అందజేసిన మహారాజుల సేవా సంఘం

నాగార్జునసాగర్ ప్రభాతవార్త మార్చి 6



నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీకి హిల్ కాలనీకి చెందిన మహారాజుల సేవా సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పే బ్యాక్ టు సొసైటీ అనే నినాదంతో నాగార్జునసాగర్ పైలాన్ కాలనీ ఆదర్శ ఉన్నత పాఠశాల మరియు హిల్ కాలనీలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా సామగ్రిని అందజేయడం జరిగింది, ఈ సందర్భంగా మహారాజుల సంఘం సభ్యులు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో (పే బ్యాక్ టు సొసైటీ) అనే నినాదంతో పేద విద్యార్థులకు ఎంతో కొంత సహకారం అందించాలని లక్ష్యంతో గత కొన్ని సంవత్సరాలుగా ఈ కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు, ఈ కార్యక్రమంలో మహారాజుల సేవా సంఘం అధ్యక్షులు జి బద్రి, ఉపాధ్యక్షులు కే పుల్లారావు, కార్యదర్శి ఆర్ వీరబాబు, కోశాధికారి కె నకులరావు, సభ్యులు శ్రీనివాస్, శశిధర్, మోహన్, శివ, గోరంట్ల శివరామ ప్రసాద్, నాగరాజు, గోపాల్ మరియు పాఠశాల ఉపాధ్యాయులు నాగ పద్మ, సుధారాణి, శ్రీదేవి, రవీందర్, రామిరెడ్డి, బక్కయ్యలు పాల్గొన్నారు.

## జానా ఇంటికి సీఎం రేవంత్

హాలియా, ప్రభాతవార్త, మార్చి 6:



మాజీ సిఎల్పీ నేత కుందూరు జానారెడ్డి నివాసానికి గురువారం సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలవడానికి వెళ్లారు. ఈ సందర్భంగా సుమారు 30 నిమిషాల పాటు జానా, సీఎం రేవంత్ ఏకాంతంగా చర్చించారు. రాష్ట్రంలో త్వరలో జరగబోయే ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎంపిక అదే విధంగా వివిధ అంశాలపై చర్చించి ఉండవచ్చు అని సమాచారం. అనంతరం భోజనం చేసి వెళ్లారు. వారి వెంట ఎంపీ కుందూరు



రఘువీర్ రెడ్డి, నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డిలు ఉన్నారు. సీఎం రేవంత్ రెడ్డికు కోటిరెడ్డి సన్మానం: జానా ఇంటికి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డిని అక్కడే ఉన్న నాగార్జునసాగర్ నియోజకవర్గానికి చెందిన బైరెడ్డి కోటిరెడ్డి నియోజకవర్గ అభివృద్ధి, ఉన్నటువంటి సమస్యలపై సీఎం దృష్టికి తీసుకువచ్చి సహకరించాలని అదేవిధంగా సొంత గ్రామమైన అనుమల మండలంలోని చింతగూడెం గ్రామ అభివృద్ధికి కూడా తోడ్పడాలని కోరుతూ అనంతరం సీఎం రేవంత్ రెడ్డి ను శాలువాలతో సన్మానించి మెమెంటు బహుకరించారు. సీఎం సానుకూలంగా స్పందించినట్లు కోటిరెడ్డి తెలిపారు.

## వివాహ మహోత్సవంలో పాల్గొన్న నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ



**తిరుమలగిరి సాగర్ ప్రభాతవార్త మార్చి 06:** మండలపరిధిలోని రాజవరం గ్రామ వాస్తవ్యులు బవనారి రాంబాబు కుమార్తె ఉమామహేశ్వరి గోవర్ధన్ ల వివాహ మహోత్సవ వేడుకకి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి ననల్లగొండ జిల్లా శాసన మండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి ఆయనతో పాటు రాజవరం గ్రామ తాజా మాజీ సర్పంచ్ పోలేపల్లి సైదమ్మ ఆంజనేయులు,గ్రామ బి.ఆర్.యస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ,చుక్క పెద లచ్చయ్య మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు బీరుదరాజు పుల్లంరాజు ,అంజమ్మ,పోలేపల్లి శ్రీనివాస్, దేవోజు అంజయ్య చారీ తదితరులు పాల్గొన్నారు.

## సైదమ్మ కు నివాళులు అర్పించిన నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ

**తిరుమలగిరి సాగర్ ప్రభాతవార్త మర్చి 06:** మండల పరిధిలోని యల్లాపురం గ్రామంలో గ్రామ వాస్తవ్యులు మండల గోవింద్ యాదవ్ మాతృ మూర్తి మండల సైదమ్మ బుధవారం రాత్రి అనారోగ్యంతో మరణించటం జరిగింది గురువారం వారి నివాసంలో పార్థీవ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించి ననల్లగొండ జిల్లా శాసన మండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి సైదమ్మ మృతి పట్ల వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఎమ్మెల్సీ తో పాటు మాజీ యం.పి.పి అల్లి పెద్ది రాజు యాదవ్,మాజీ యం.పి.టి.సి గుండెబోయిన అంజి యాదవ్, నాయకులు భాషం వెంకటేశ్వర్లు, ఆవుల రామలింగయ్య, రావులపాటి గురువయ్య, రావులపాటి సైదులు, ఆవుల సత్యం, పగడాల నాగరాజు, శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు.






## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

బీబీనగర్, మార్చి 6 ప్రభాతవార్త:



రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన బుధవారం రాత్రి హిందుస్థాన్ గోడౌన్ సమీపంలో చోటు చేసుకుంది. సీఐ ప్రభాకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన పెరుమాండ్ల సూర్యప్రసాద్(24) బుధవారం రాత్రి బీబీనగర్ నుండి తన సొంత గ్రామం బ్రాహ్మణ పల్లి కి బైక్ పై వెళ్తుండగా, టీఎస్ 05 జీజే9787 కారు డ్రైవర్ అతివేగంగా అజాగ్రత్తగా నడుపుకుంటూ వచ్చి ఎదురుగా ఢీకొట్టడంతో సూర్యప్రసాద్ కి తలకి బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు సీఐ తెలిపారు. మృతుడి అన్న పెరుమాండ్ల భానుచందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## వాసాలమర్రి గ్రామంలో గడ్డివాముల దగ్ధం

తుర్కపల్లి, మార్చి 6 ప్రభాతవార్త



గడ్డివాములు దగ్ధమైన సంఘటన తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన కోల ఆంజనేయులు భాయి వద్ద గుర్తు తెలియని వ్యక్తులు సాయంత్రం సమయంలో గడ్డిమోపులకు నిప్పంటించడంతో సుమారు నాలుగువేల మోపుల గడ్డి దగ్ధం పూర్తిగా దగ్ధమైందని, నాలుగు లక్షల రూపాయల నష్టం వాటిల్లిందని తెలిపారు.

## పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న బుసిరెడ్డి

పెద్దవూర మార్చి 6 ప్రభాతవార్త



మండల పరిధిలోని మొసంగి గ్రామ వాస్తవ్యులు అయినటువంటి ఆడెపు సందీప్ గారి ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూ వరులు ఆడెపు అర్జున్‌శిరీషలను బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ గౌరవ శ్రీ బుసిరెడ్డి పాండురంగారెడ్డి ఆశీర్వదించారు. పెద్దవూర మండలం, శిరసన గండ్ల వాస్తవ్యులు అయినటువంటి కమ్మంపాటి సైదయ్యపున్నమ్మ ఆహ్వానం మేరకు పెద్దవూర రాఘవేంద్ర ఫంక్షన్ హాల్ నందు ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులు రవిభవాని లను బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ గౌరవ శ్రీ బుసిరెడ్డి పాండురంగారెడ్డి ఆశీర్వదించారు.ఈ కార్య క్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవల్లి దిలీప్ కుమార్ రెడ్డి, మాజీ వైస్ యంపిపి తిరుమలనాథ గుడి మాజీ చైర్మన్ బుర్రి రామిరెడ్డి,పెద్దవూర మాజీ సర్పంచ్ నడ్డి లింగయ్య యాదవ్, షేక్ ముస్తాఫ, గజ్జల నాగార్జున రెడ్డి, గజ్జల శివారెడ్డి, వంగాల భాస్కర్ రెడ్డి, నితిన్,పోలోజు రమేష్ చారి,మల్లిఖార్జున చారి,వైడిఆర్ బిపిఆర్ అధ్యక్షుడు గడ్డం సజ్జన్,పాతనబోయిన కోటేష్,నాగరాజు,కమ్మంపాటి గణేష్, నితీష్, శివ, నవీన్, శివాజీ,రవి మరియు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామంలో విజయవంతంగా మెగా హెల్త్ క్యాంప్

నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 6

మండలంలోని చెర్వుగట్టు గ్రామంలో గాంధీ న్యూరో హాస్పిటల్ సహకారంతో చెర్వుగట్టు తాజా మాజీ సర్పంచ్ మల్గ బాలకృష్ణ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించి బిపి, షుగర్ పెషేంట్లకు మందులు పంపిణి చేశారు. హాస్పిటల్ వైద్యులు డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి బృందం తమ గ్రామ ప్రజలకు అందించి వైద్య సేవలకు కృతజ్ఞతగా ఆయన వారిని షాలువాలతో సన్మానం చేశారు.కార్యక్రమంలో ఆస్పత్రి వైద్యుల బృందం, శ్రీనివాస్ రెడ్డి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు ..

# అనురాగ్ కళాశాలలో క్రియేటివ్ కార్నివాల్ టాలెంట్ హంట్ నిర్వహణ






*అనంతగిరి మార్చి 06 ప్రభాత వార్త:*
మండల కేంద్రంలోని అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఈరోజు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు రాష్ట్ర ప్రభుత్వం ఐటీ శాఖ పరిధిలోని టాస్క్ ఆధ్వర్యంలో క్లిక్ టాక్స్ సంస్థ సహకారంతో నృత్యం,నటన, యానిమేషన్,ఫిలిం మేకింగ్,ఫోటోగ్రఫీ తదితర అంశాలలో విద్యార్థులలోని సృజనాత్మక కళలను గుర్తించే విధంగా పర్యావరణ కాలుష్యం డ్రగ్స్ లాంటి మాదక ద్రవ్యాల వాడకానికి వ్యతిరేకంగా బాల కార్మిక వ్యవస్థ లాంటి సంఘ వ్యతిరేక అంశాలలో అనేక ప్రదర్శనలను ప్రదర్శించారు. ఫోటోగ్రఫీ,షార్ట్ ఫిలిం మేకింగ్ లలో మహిళల రక్షణ అంశాలలో తీసుకోవాల్సిన తగు జాగ్రత్తలను నాటకాల రూపంలో ప్రదర్శించారు. ాటలు పాడటం,నృత్య ప్రదర్శన,నటన తదితరాలను కళాత్మకంగా ప్రదర్శించి అలరించారు.ఈ కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన వారికి బహుమతులతో పాటుగా ప్రశంస పత్రాలను అందిస్తామన్నారు.వీరిని రాష్ట్రస్థాయి ప్రదర్శనలకు ఎంపిక చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి సురేష్ కుమార్ గారు,క్లిక్ టాక్స్ సంస్థ మేనేజర్ ఆర్య,కళాశాల యాజమాన్యం ప్రతినిధులు కే జైపాల్ రెడ్డి, కే పాండురంగాప్రసాద్ రావు, ఎమ్ భూపతిరావు,వివిధ విభాగాల అధిపతులు, బోధన, బోధనేతర సిబ్బంది,విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని కళాశాల టిపివో శ్రీ సాగర్ పర్యవేక్షించారు.

## బిజెపి విజయోత్సవ సంబరాలు



*నడిగూడెం, మార్చి 6, ప్రభాతవార్త:*
రాష్ట్ర బిజెపి నాయకురాలు నడిగూడెం మండల ఇంచార్జ్ బండారు కవిత రెడ్డి ఆదేశాల మేరకు ఉపాధ్యాయ ,పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ రెండు స్థానాల్లో ఘన విజయం సాధించిన సందర్భంగా మండల కేంద్రమైన నడిగూడెంలో గురువారం మండల బిజెపి అధ్యక్షుడు బండారు వీరబాబు అధ్యక్షతన బాణసంచా పేల్చి, స్వీట్ పంపిణీ చేసి విజయోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. రాష్ట్రంలో బిజెపి బలపడిందని స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజార్టీ స్థానాల్లో గెలుపొందటం ఖాయమన్నారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలను ఆకర్షించాయన్నారు. ఈ విజయోత్సవంలో నడిగూడెం మండల మాజీ అధ్యక్షుడు రోడ్ల శ్రీనివాస్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు, కేశవాణి పాపయ్య, మామిడి రామకృష్ణ, మండల కార్యదర్శి నూక బొంగు గురవయ్య, మండల నాయకులు మూల బిక్షమా రెడ్డి, భూత అధ్యక్షులు, రాజుల వినోద్, మహేష్, గట్టి కొప్పుల గోపిరెడ్డి, గంధం గురుస్వామి, చెనికేసి గోపాలకృష్ణ, పోలంపల్లి శ్రీధర్, తాళ్లూరి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## ఆధ్యాత్మిక దాతృత్వాలు పుణ్యకార్యాలు.



*కోదాడ, మార్చ్ 6, ప్రభాతవార్త:*
ఆధ్యాత్మిక దాతృత్వాలు పుణ్య కార్యాలని స్థానిక కోదండ రామాలయం ఆలయ కమిటీ చైర్మన్ నాగు బండి రంగా మరియు అడ్లూరు శివాలయ గుడి నిర్వాహకులు పింగళి నర్సిరెడ్డి అన్నారు. గురువారం పట్టణానికి చెందిన ఎన్నారై నారప రాజు లక్ష్మీనారాయణ పింగళి అమూల్య దంపతులు, కూతుర్లు హర్షిని, మేఘన లు కోదాడ రామాలయం అభివృద్ధికి 1 లక్ష,53 వేల రూపాయల విరాళం అందజేసిన సందర్భంగా దాతలను అభినందిస్తూ ఆయన మాట్లాడారు. ఉన్నత విద్యలు అభ్యసించి , అమెరికాలో స్థిరపడి జన్మభూమి కోదాడకు ఏదో ఒకటి చేయాలని సంకల్పంతో దాచుకున్న డబ్బులను ఆలయానికి విరాళం అందజేసిన హర్షిని మేఘన అభినందనీయులని పలువురు కొనియాడారు. వారిని ఆదర్శంగా తీసుకొని మరి కొంతమంది ఆలయ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు అదేవిధంగా మండల పరిధిలోని అడ్లూరులో నూతనంగా నిర్మిస్తున్న శివాలయానికి1 లక్ష యాభై మూడు వేల రూపాయలు దేవాలయ నిర్వాహకులు పింగళి నర్సిరెడ్డికి ఇదే రోజు అందజేశామని దాతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భవాని నగర్ విరాళాల కమిటీ సభ్యులు సేకు రమేష్, బండారు శ్రీనివాసరావు, జూలూరు బసవయ్య, సిరంగి నరసింహారావు, గరిడేపల్లి లక్ష్మణరావు ,అవినాష్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి పనులను పరిశీలించిన అదనపు కలెక్టర్



*నడిగూడెం, మార్చి 6, ప్రభాతవార్త:*
నడిగూడెం మండలం బృందావనపురం గ్రామంలో ఉపాధి పనులను జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు గురువారం పరిశీలించారు. బృందావనపురం నుండి కలకోవ గ్రామానికి వెళ్లే లింకు రోడ్డు పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా కూలీల హాజరు వివరాలను ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లును అడిగి తెలుసుకున్నారు. అనంతరం వేణుగోపాలపురం గ్రామంలో నిర్వహిస్తున్న నర్సరీని పరిశీలించారు.నిర్దేశించిన లక్ష్యాల మేరకు ప్రతి నర్సరీలో మొక్కలు పెంచాలని, మొక్కల పెంపకం పై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు ఉంటాయని తెలిపారు.వారి వెంట ఆర్డీవో సూర్యనారాయణ, ఎంపీడీవో సంజీవయ్య, ఎంపీఓ విజయ్ కుమారి, ఈసీ శ్రీను, టిఏ సురేష్, ఉపాధి సిబ్బంది యన్.విజయ్ కార్యదర్శి నారాయణరెడ్డి, విజయలక్ష్మి, ఫీల్డ్ అసిస్టెంట్ లు ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## లింకు రోడ్డు పనులు చేపట్టాలి

*నడిగూడెం, మార్చి 6, ప్రభాతవార్త:*
మండలంలోని చెన్నకేశవపురం గ్రామంలో గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన ఆర్ సి పి వర్క్ సైట్ పనులను జిల్లా గ్రామీణాభివృద్ధి ప్రాజెక్టు డైరెక్టర్ వి. వి.అప్పారావు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు పొలాలకు వెళ్లేందుకు సౌకర్యంగా ఉండేందుకు లింకు రోడ్ ల పనులు చేపట్టాలని తెలిపారు. కూలీలతో



మాట్లాడుతూ చేసిన పనికి తగిన వేతనం అందుతుందా లేదా అని, పని ప్రదేశాలలో మౌలిక వసతులు కల్పిస్తున్నారా లేదా అని ఆరా తీశారు. వారి వెంట ఎంపీడీవో దాసరి సంజీవయ్య, ఈసీ శ్రీను, ఉపాధి సిబ్బంది యన్ విజయ్,ఇన్చార్జి పంచాయతీ కార్యదర్శి అన్వర్, ఫీల్డ్ అసిస్టెంట్ అంబేద్కర్ ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ రఘు మృతి బాధాకరం.

*కోదాడ, మార్చి 6, ప్రభాతవార్త:*
జర్నలిస్ట్ రఘు మృతి బాధాకరమని ఐజేయు జిల్లా అధ్యక్షులు గింజల అప్పిరెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని అంబేద్కర్ కాలనీ లో ఐజేయు ఆధ్వర్యంలో ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన రఘు కుటుంబాన్ని పరామర్శించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రఘు కుటుంబానికి 20వేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందజేసి మాట్లాడారు.మీడియా రంగంలో రఘు కనపరిచిన ప్రతిభ ఎనలేనిదని కొనియాడారు. ఆయన మృతికి ఐజేయు ప్రగాఢ సానుభూతి ప్రకటిస్తున్నట్లు తెలిపారు. జర్నలిస్టు రఘు కుటుంబానికి అండగా ఉంటామన్నారు.ఈ కార్యక్రమంలో కోదాడ ఐజేయు ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు సలిగంటి మురళి,ఆవుల మల్లికార్జున్, పల్లపు శ్రీనివాస్, దామోదర్, అజయ్, వెలిశాల శ్రీనివాస్, కరుణాకర్, రమేష్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.




## ఈనెల 25లోపు డ్వాక్రా సంఘాల నూతన నాయకత్వాన్ని ఎన్నిక చేయాలి

*అనంతగిరి మార్చి 06 ప్రభాత వార్త:*



ఈ నెల మార్చి 25 లోపు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఉన్న డ్వాక్రా సంఘాలకు నూతన నాయకత్వం ఎన్నిక ప్రక్రియ పూర్తి చేయాలని అనంతగిరి ఏపిఎం లక్ష్మి వివోఏలకు ఆదేశాలు జారీ చేశారు.మండల కేంద్రంలోని మండల మహిళా సమైక్య కార్యాలయంలో గురువారం వివోఏలకు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ సంఘాల్లో కొంత నాయకత్వాన్ని ఎన్నిక చేసేందుకు మహిళలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత వివోఎల పైనే ఉందన్నారు.స్థానిక వివోఏలు ఎప్పటికప్పుడు సంఘాలపై దృష్టి సారించి బ్యాంకుకు సంబంధించిన లావాదేవీలపై అదేవిధంగా గ్రామాల్లో పెండింగ్ బకాయిలను త్వరగా చెల్లించే విధంగా చొరవ చూపాలన్నారు.డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అందజేస్తున్న ఎన్నో సంక్షేమ పథకాలను అంది పుచ్చుకునే విధంగా గ్రామాల్లో అవగాహన కల్పించాలని అన్నారు.

## కే ఆర్ ఆర్ గణిత అధ్యాపకుడు సైదిరెడ్డికి డాక్టరేట్



*కోదాడ, మార్చి 6, ప్రభాతవార్త:*
స్థానిక కె ఆర్ ఆర్ ప్రభుత్వ అటానమస్ డిగ్రీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ మ్యాథమెటిక్స్ గా పనిచేస్తున్న బోళ్ళ సైదిరెడ్డి ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి పీహెచ్డీ పూర్తి చేసి డాక్టరేట్ పట్టా ను పొందారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్ ఎస్ హరి సింగ్ నాయక్ మార్గదర్శకత్వంలో న్యూమారికల్ ఇన్వెస్టిగేషన్ అఫ్ ఎంహెచ్డీ(లీబీదీ) నాన్ న్యూటోనియన్ బౌండరీ లేయర్ ఫ్లూయిడ్ ఫ్లో ఓవర్ యాన్ ఎక్స్ పొనెన్షియల్లి స్ట్రెచింగ్ షీట్ అనే అంశంపై ఆయన పరిశోధన పత్రం సమర్పించి ఉస్మానియా యూనివర్సిటీ నుంచి పీహెచ్డీ డాక్టరేట్ పట్టా పొందారు. డాక్టరేట్ పట్టా పొంది పీహెచ్డీ పూర్తి చేసిన సైదిరెడ్డిని గురువారం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హద్సరాణి , వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ చందా అప్పారావు, అధ్యాపకులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు

## పరీక్షా కేంద్రాలు తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

*నడిగూడెం, మార్చి 6, ప్రభాతవార్త:*
మండల కేంద్రంలోని రెండు ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలను గురువారం జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు తనిఖీ చేశారు. సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసి హాజరు శాతాన్ని అడిగి తెలుసుకున్నారు. పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని సూచించారు. విద్యార్థులకు సౌకర్యాలు కల్పించారా అనే విషయమై ఆరా తీశారు. పరీక్షల నిర్వహణ పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సరిత, చీఫ్ సూపరింటెంట్ లు చింతలపాటి వాణి, శ్రీధర్, రవి, రమేష్ పాల్గొన్నారు.

## స్వామినాథన్ సిఫారసులు అమలు చేయాలి

*నడిగూడెం, మార్చి 6, ప్రభాతవార్త :*
రైతులు పండించిన పంటలకు మద్దతు ధర కల్పించాలని ఉత్పత్తి ఖర్చుల నియంత్రణ చట్టం చేయాలని స్వామినాథన్ సిఫారసులు అమలు చేయాలని మండల సిపిఎం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ కోరారు. ప్రభుత్వము రైతాంగానికి ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలన్నారు. రైతు భరోసా రుణమాఫీ సన్నధాన్యానికి 500 రూపాయల బోనస్ ఎస్సారెస్పీ ద్వారా చివరి భూములకు సాగునీరు ఎండిపోయిన వరి పంటలకు ఎకరానికి 30 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. సన్నధాన్యానికి బోనస్ చెల్లింపు పెండింగులో ఉందన్నారు. రైతు భరోసా కూడా పూర్తిస్థాయిలో అమలు జరగలేదన్నారు. రైతు సమస్యలపై ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు.

# డంపింగ్ యార్డ్ ను జనవాసాలకు దూరంగా

*బీబీనగర్, మార్చి 6 ప్రభాతవార్త:*

ఎయిమ్స్ బయో మెడికల్ వ్యర్థాలను బీబీనగర్ గ్రామ జనవాసాల మధ్య డంపింగ్ చేయడాన్ని బిఆర్ఎస్ పార్టీ తీవ్రంగా పరిగణిస్తుందని ఆ పార్టీ మాజీ మండల అధ్యక్షులు పిట్టల అశోక్ అన్నారు. బిఆర్ఎస్ పార్టీ బీబీనగర్ పట్టణ అధ్యక్షులు గోలి సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు డంపింగ్ యార్డ్ ను సందర్శించడం జరిగింది. అనంతరం ఎంపీడీవో కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పిట్టల అశోక్ మాట్లాడుతూ నిర్దేశిత స్థలంలో కాకుండా అనుమతులు లేని పోచంపల్లి రోడ్డులో జనవాసాల మధ్య ఉన్న పీర్లగుట్ట వద్ద డంపింగ్ యార్డ్ నిర్వహించడం ఎంతవరకు సబవని అధికారులను ప్రశ్నించారు.డంపింగ్ యార్డ్ నుండి వెలువడుతున్న దుర్గంధము, పొగ ఘాటైన వాసనలు వలన లేప్రాసి కాలనీ వాసుల ఆరోగ్యం చెడిపోవడమే కాకుండా తీవ్ర మనోవేదన గురవుతున్నారని అన్నారు. లక్షల రూపాయల ప్రజాధనం హెచ్చించి నిర్మించిన జైనపల్లి రోడ్డు లో గల డంపింగ్ యార్డ్ ను ఎందుకు వినియోగంలోకి తీసుకువస్తలేరని ఈ సందర్భంగా అధికారులను ప్రశ్నించారు. బీబీనగర్ గ్రామానికి సంబంధించిన వ్యర్థాలు మరియు ఎయిమ్స్ హాస్పిటల్ యొక్క బయో మెడికల్ వేస్ట్ ను పీర్ల గుట్ట వద్ద డంప్ చేసి కాల్చడం వల్ల ఏర్పడిన విషవాయువులను పీల్చుకొని గ్రామస్తులు అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉన్నదని ఆయన అన్నారు.ఎయిమ్స్



జీవవ్యర్థాల వలన ప్రమాదకరమైన అంటువ్యాధులు ప్రబలుతాయని ప్రజలు రేడియేషన్ కు గురయ్యే ప్రమాదం ఉందని అన్నారు. ఎయిమ్స్ ఆసుపత్రి పారిశుద్ధం బీబీనగర్ గ్రామపంచాయతీకి సంబంధం లేని విషయమని అధికారులు ఎందుకు ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారని వారు అధికారులను తెలిపారు. జనవాసాలకు దూరంగా డంపింగ్ యార్డ్ ను తరలించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బిఆర్ఎస్ పార్టీ ప్రత్యక్ష ఆందోళనకు పూనుకుంటుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుంటుపల్లి లక్ష్మీనారాయణ, దేవరకొండ శ్రీనివాస్, పంజాల మహేష్ గౌడ్ , వంగరి పరాంకుశం, మహమ్మద్ కుతుబుద్దీన్ పొట్ట శ్రీనివాస్, పంజాల ఈశ్వర్ గౌడ్, ముత్తాజ్ అశోక్ చారి తదితరులు పాల్గొన్నారు.

## దళిత ఎమ్మెల్యేని విమర్శిస్తే ఊరుకోం

*మోత్కూర్ మార్చి 6 ప్రభాతవార్త*

తుంగతుర్తి నియోజకవర్గం దళిత ఎమ్మెల్యే మందుల సామెల్ పై బిఆర్ఎస్ నాయకులు విమర్శించడం సిగ్గుచేటని సింగిల్ విండో చైర్మన్ వేలపుడి వెంకటేశ్వర్లు మాజీ మున్సిపల్ చైర్మన్ గుర్రం కవిత లక్ష్మీ నరసింహారెడ్డి కాంగ్రెస్ మండల కార్యదర్శి రాచకొండ బాలరాజు బద్దం నాగార్జున రెడ్డి సుంక్షాల అనిలు తీవ్రంగా విమర్శించారు గురువారం మోత్కూర్ లో విలేకరులతో మాట్లాడుతూ పొల్లు పొల్లు ప్రజలు ఓట్లు వేసి గెలిపిస్తే టిఆర్ఎస్ నాయకులు సొల్లు సొల్లు మాటలు మాట్లాడి ఇంకా గౌరవం తగ్గించుకుంటున్నారని అన్నారు ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ ఉన్నప్పుడు కలవడానికి వెళ్తే వెళ్లిన వారి దగ్గర డబ్బులు వసూలు చేసి ప్రజలు చీకొడితే అధికారానికి దూరమైన మీరు మాకు నీతిమాలిన మాటలు చెప్తారా అని తీవ్రంగా విమర్శించారు మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో మండలంలో గాని ప్రజల్ని అడిగితే ఎవరి వ్యక్తిత్వం ఏందో చెబుతారని అన్నారు పునాది గాని కాల్వ కోసం 240 కోట్ల రూపాయల అభివృద్ధితో



అభివృద్ధి చేస్తున్న ఏకైక ఎమ్మెల్యే మందుల సామేలని ఎక్కడ అభివృద్ధి చేసిన వసూలు చేసిన ఘనత మీదనే అన్నారు ప్రజల వద్దనే కాదు టిఆర్ఎస్ పార్టీ నాయకుల వద్ద కూడా కార్యకర్తల వద్ద కూడా నియంతగా వ్యవహరించిన టిఆర్ఎస్ పార్టీ నాయకులకు పార్టీలో కూడా గౌరవం లేదని తీవ్రంగా విమర్శించారు అభివృద్ధి విషయంలో కానీ ప్రజల మనల్ని విషయంలో గాని కాంగ్రెస్ పార్టీ కరెక్టా బి.ఆర్.ఎస్ పార్టీ కరెక్టా మా నాయకుడు కరెక్టా మీ నాయకులుకరెక్టా తేల్చుకోవడానికి మోత్కూర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద సిద్ధంగా ఉంటారని సవాల్ విశారు

## రైతుల ఉసురు పంచుకొంటున్న కాంగ్రెస్

*గుండాల ,మార్చి 6 ప్రభాతవార్త :*

తలాపునే రిజర్వాయర్ ఉన్నప్పటికీ నీటిని విడుదల చేయడంలో నిర్లక్ష్యం పంచుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ఊసురు పంచుకుంటుందని టెస్కాబ్ మాజీ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి ఆరోపించారు. గురువారం ఆయన గుండాల మండలంలోని పాచిల్ల గ్రామంలో సాగునీటి వనరులు పాతాళానికి అడుగంటి పోయి పచ్చని పంట పొలాలు బీటలు బారి ఎండిపోతున్న రైతు పొలాన్ని బిఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో పరిశీలించారు .ఈ సందర్భంగా రైతు కన్నీళ్లవ్యథ ను స్వయంగా పంటచెల్లోనే మూగజీవాలకు వేపుకుంటున్న సంఘటనను చూసి ఆయన చలించిపోయారు . పంటలు ఎండిపోయిన రైతు కుటుంబానికి ఎకరాకు 25 వేల చొప్పున పరిహారం అందించి ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ..గుండాల వ్యవసాయ రైతాంగానికి సాగునీరు అందక పచ్చని పంట పొలాలు ఎండిపోతు కర్షకులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న కనికరం చూపే నాథుడే కరవయ్యారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. .కోట్లాది రూపాయలు వెచ్చించి సాగినీటి వనరులను నిల్వ చేసే వనరులను బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన సకాలంలో సాగునీటి వనరులను విడుదల చేయకపోతుండడంతో చేతికి అందోచ్చిన పచ్చని పంట పొలాలు నీళ్లు లేక నోళ్లు తెరిచి బీటలు వారి ఎండిపోతున్న తరణములో గుండెలు బాదుకుంటున్న రైతులకు అండగా నిలవాల్సిన ప్రభుత్వం చేతులు దులుపుకుంటుదే తప్ప కనీసం రైతులకు మనోధైర్యం నింపలేకపోతుందని



ఆయన విమర్శించారు క్షేత్రస్థాయిలో ఎండిపోయిన పంటలను తక్షణమే గుర్తించి ప్రతి రైతు కుటుంబానికి ఎకరాకు 25 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించేలా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోకపోతే బిఆర్ఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతంగా చేపడతామని ఆయన హెచ్చరించారు ..పంట పొలాలు ఎండిపోయి అరిగోస లు పడుతున్న అన్నదాతలకు సాగునీటి వనరులను విడుదల చేయడంలో స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ,ఎంపీ చామలకిరణ్ కుమార్ రెడ్డి లు గోరంగా వైఫల్యం చెందారని ఆయన ఆరోపించారు . జిల్లాలో ఇద్దరు మంత్రులు ఉన్నప్పటికీ ఈ ప్రాంతానికి ఒరగబెట్టింది శూన్యం అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక రియాల్టర్ గానే పరిపాలన కొనసాగిస్తున్నారే తప్ప రాష్ట్ర ప్రజల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరిస్తున్నారన్నా రు.. ఆయన వెంట బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఎండి ఖలీల్ ,మాజీ వైస్ ఎంపీపీ మహేశ్వరం మహేందర్ రెడ్డి, నాయకులు మచ్చ చెన్నారెడ్డి అట్లా నర్సిరెడ్డి, వీరమల్ల సోమన్న,, జటంగి రాజు, బండెల ప్రమోద్ కుమార్, కందుకూరి చందు, వంగూరి అనిల్ కుమార్ , తదితరులు పాల్గొన్నారు

## పెంచికల్ దిన్న ఉన్నత పాఠశాల కు ఆర్థిక సహాయం

*నేరేడుచర్ల మార్చి 6 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మండలం పెంచికల్ దిన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు పూర్వ విద్యార్థి, రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి, నిమ్మల పాండురంగయ్య తన అర్ధాంగి కీర్తిశేషులు నిమ్మలఝాన్సీలక్ష్మి జ్ఞాపకార్థం 10,016 రూపాయల ఆర్థిక సహాయాన్ని ప్రధానోపాధ్యాయులు ఎల్ శ్రీనివాసరావుకు గురువారం అందజేశారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాండురంగయ్య కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం దాతలు ముందుకు రావాలని ప్రభుత్వ పాఠశాలను తల్లిదండ్రుల.ు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అందరూ కలిసి అభివృద్ధి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు టి . రాఘవరెడ్డి, ఎ.వెంకటేశ్వర్లు, కె.ఆర్. శ్యాంసుందర్రావు, కె.యాదయ్య, ఎస్.అనిల్ కుమార్, డి.ఏసు పాదం, బి.లింగయ్య పాల్గొన్నారు.



## యాదగిరి గుట్ట వార్త

## ఎమ్మెల్సీ అభ్యర్థులు గెలుపుపై బిజెపి సంబరాలు

*మోత్కూర్ మార్చి 6 ప్రభాతవార్త*



కరీంనగర్ మెదక్ నిజాంబాద్ ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాల ఉపాధ్యాయ పట్టబద్దుల ఎమ్మెల్సీ ఎన్నికలలో బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థులు అఖండ విజయం సాధించిన సందర్భంగా మోత్కూర్ పట్టణ బిజెపి శాఖ ఆధ్వర్యంలో గురువారం అంబేద్కర్ చౌరస్తా వద్ద బాణసంచా కాల్చి మిఠాయిలు పంచి ఘనంగా సంబరాలు నిర్వహించుకున్నారు ఈ సందర్భంగా పట్టణ బిజెపి అధ్యక్షులు చాడ మంజుల సీనియర్ బిజెపి నాయకులు కొనతం నాగార్జున రెడ్డి గౌరీ శ్రీనివాస్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు చూసి మేధావులైన ఉపాధ్యాయులు పట్టభద్రులు భారతీయ జనతా పార్టీకి ప్రకాశం కల్పించాలని రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి కాషాయ జెండా ఎగరవేస్తామని వారు అన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ మాజీ అధ్యక్షులు పోచం సోమయ్య పట్టణ నాయకులు చేకూరి మల్లేశం కందుకూరి ప్రకాష్ మోత్కూర్ బ్రహ్మచారి లింగాల శ్యాంసుందర్ రెడ్డి జిలకర దశరథ మధు సోమేశ్వరి పాలకం శివ ఏసబోయిన రమణ తీగల శ్రీధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

*భువనగిరి రూరల్ మార్చి 6 ప్రభాతవార్త*

: మండల పరిధిలోని ముత్తిరెడ్డిగూడెం కు చెందిన ఒక వ్యక్తి ఫోన్ కి బర్రెలు అమ్ముతామని ఫోటోలు వాట్సప్ ద్వారా పంపడంతో అతి తక్కువ ధరలో వస్తున్నాయని నమ్మిన ఆ వ్యక్తి ఫోన్లో మాట్లాడుకుని సుమారు 85 వేల వరకు ఫోన్ పే చేసాడు. మిగతా రూపాయలు చెల్లించి బర్రెలు తోలుకుంటానని చెప్పి తదుపరి ఫోన్ చేయగా సమాధానం రాకపోవడంతో మోసపోయానని తెలుసుకున్న ఆ వ్యక్తి పోలీసులను ఆశ్రయించాడు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్ చ్ఓ సంతోష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుర్తుతెలియని నెంబర్ల ద్వారా ఫోన్లు, మెసేజ్లు గాని వాట్సప్ కాల్స్ వస్తే వాటిని నమ్మి మోసపోవద్దని తెలిపారు.

# ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన ఆర్ డి ఓ

*నేరేడుచర్ల మార్చి 6 ప్రభాతవార్త*



నేరేడుచర్ల లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని గురువారం హుజూర్ నగర్ ఆర్ డి ఓ శ్రీనివాసులు తనిఖీ చేశారు, ఆయన తాహసిల్దార్ సురగి సైదులు తో కలిసి ఇంటర్ పరీక్షల రెండవ రోజు పరీక్షా కేంద్రంలోని తరగతి గదులను పరిశీలించి విద్యార్థులకు కావలసిన ఏర్పాట్లను పర్యవేక్షించారు, నేడు నిర్వహించినఇంటర్ రెండవ సంవత్సరం తెలుగు పరీక్షకు 309 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కావలసి ఉండగా 3 విద్యార్థులు గైర్హాజరు అయినట్లు చీఫ్ సూపరింటెండెంట్ వెంకటరమణ తెలిపారు, ఎస్ఐ రవీందర్ ఆధ్వర్యంలో 144 వ సెక్షన్ అమలు చేస్తూ బందోబస్తు నిర్వహించారు,

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే వీరేశం

కట్టంగూర్, మార్చి 6, ప్రభాతవార్త



మండలం ముత్యాలమ్మగూడెం గ్రామానికి చెందిన మేడబోయిన మల్లేష్ కుమార్తె వివాహానికి నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ముఖ్యఅతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆశీర్వదించిన వారిలో కట్టంగూరు మాజీ జడ్పిటిసి మాద యాదగిరి, మాజీ సర్పంచ్ సుంకరబోయిన వెంకన్న, పోలిశెట్టి వెంకటేశ్వర్లు, నిమ్మనగోటి లింగస్వామి, మర్రి రాజరత్నం, రెడ్డిపల్లి వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## వనం ఈశ్వర్ కు నివాళులర్పించిన మాజీ జెడ్పిటిసి మాద యాదగిరి

కట్టంగూర్, మార్చి 6, ప్రభాతవార్త



మండల కేంద్రానికి చెందిన వనం నరసింహ కుమారుడు వనం ఈశ్వర్ వర్ధంతి సందర్భంగా కట్టంగూరు మాజీ జెడ్పిటిసి మాద యాదగిరి ఈశ్వర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. నివాళులు అర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మరి రాజారత్నం, రెడ్డిపల్లి వీరస్వామి, చెవ్వు ని కన్నయ్య గౌడ్, అంతటి రామకృష్ణ గౌడ్, వనం జాని తదితరులు పాల్గొన్నారు.

## నీట్ నిర్వహణ సదుపాయాల పరిశీలన

నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 6



మెడికల్ అడ్మిషన్ల కొరకు జాతీయస్థాయి నీట్ పరీక్ష నిర్వహణ సామర్థ్యం సదుపాయాలను జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీ లు గురువారం పరిశీలించారు. నీట్ 2025 నిర్వహణకు ఎమ్ జి యు కళాశాలలోని సదుపాయాలను సౌకర్యాలను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మరియు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ పరిశీలించారు. ఎంజియులో కల్పిస్తున్న సదుపాయాల వివరాలను రిజిస్ట్రార్ ఆచార్య అల్వాల రవి ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ కె అరుణప్రియ అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమం లో నల్లగొండ ఆర్డీవో అశోక్ రెడ్డి, ఎంజీయూ అధికారులు పాల్గొన్నారు.

## శాస్త్రోక్తంగా దివ్య సుదర్శన హోమం

**నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 6** ప్రసిద్ధ హరిహర క్షేత్రం మండలం లోని గోపలాయిపల్లి శ్రీశ్రీ వారిజాల వేణుగోపాల స్వామి దేవాలయంలో రోహిణీ నక్షాత్రాన్ని పురస్కరించుకుని స్వామి వారి సన్నిధిలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కోమటిరెడ్డి మోహన్ రెడ్డి రాజేశ్వరి దేవిల ఆధ్వర్యం లో ఆలయ ఈఓ అంబటి నాగిరెడ్డి నేతృత్వంలో ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా సుదర్శన హోమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామస్థులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## పెండింగ్ ధరఖాస్తులు పూర్తి చేయాలి

...ఆర్డీవో శ్రీదేవి

మర్రిగూడ,6మార్చి,ప్రభాతవార్త :



పెండింగ్ ధరఖాస్తులను పరిశీలించి వాటిని త్వరగా పూర్తి చేయాలని చండూరు ఆర్డీవో శ్రీదేవి అన్నారు. గురువారం ఆమె తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించారు. కార్యాలయంలోని పలు రికార్డులను పరిశీలించారు. పెండింగ్ ధరఖాస్తులను సకాలంలో పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఉన్నతాధికారులనుండిగానీ ,రైతులనుండి గానీ వచ్చిన ధరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నట్లు ఫిర్యాదులు వచ్చినట్లయితే సంబందిత అధికారులపై కఠిన చర్యలు ఉంటాయని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, డిప్యూటి తహసీల్దార్ చంద్రశేఖర్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసు నాయక్, ఆర్ఐ పాండురంగారెడ్డి, జూనియర్ అసిస్టెంట్ సువర్ణ, సిబ్బంది ఉన్నారు.

## వాలీబాల్ టోర్నమెంట్ కరపత్రాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే

చింతపల్లి,6మార్చి,ప్రభాతవార్త:



చింతపల్లి ప్రెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 10వ తారీఖున నిర్వహించే దేవరకొండ డివిజన్ స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ కరపత్రాన్ని మండల కేంద్రంలో గురువారం ఎమ్మెల్యే బాలు నాయక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రెస్‌క్లబ్ కమిటీ సభ్యులు టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, మాజి ఎంపిపి భవాని పవన్‌కుమార్, సంజీవరెడ్డి, యాదిగౌడ్, అంగిరేకులగోవర్ధన్, హరిలాల్ నాయక్, సదానందం, గుణమోని కొండల్ యాదవ్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు చిక్కొండ సాయిరామ్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అలీ, గౌరవాధ్యక్షుడు బాబన్న, తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక ఆకర్షణగా స్వపరిపాలన దినోత్సవం

తిరుమలగిరి సాగర్ ప్రభాతవార్త మార్చి 06:



మండల పరిధిలోని నాయకుని తండా ప్రాథమిక పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు విద్యార్థిని విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా ఉన్నత అధికారులుగా చక్కటి ప్రత్యేక వేశాధారణలో కనువిందు చేసేలా వారి వారి పత్రాలను పోషించారు ఈ కార్య క్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ గా మోనిక జిల్లా విద్యాధికారిగా ప్రియాంక మండల విద్యాధికారిగా అఖిల అద్భుతంగా వారి యొక్క పాత్రలు పోషించడం జరిగింది గ్రామంలో పింఛన్ పంపిణీ కార్యక్రమం దగ్గరికి వెళ్లి పెన్షనర్లతో ముఖాముఖి నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా గ్రామస్తులు విద్యార్థుల ప్రతిభను ప్రశంసిస్తూ వారు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని దీవించడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పరిక అంజిబాబు ఉపాధ్యాయులు యన్ తావుర్యా ఎస్ రామాచారి మరియు విద్యార్థులు పాల్గొనడం జరిగింది




## మాదక ద్రవ్యాల నియంత్రణపై అధికారుల అవగాహన సదస్సు

మర్రిగూడ,6మార్చి,ప్రభాతవార్త :




తెలంగాణ నార్కోటిక్ బ్యూరో ఆధ్వర్యంలో మర్రిగూడ మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణపై గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ నార్కోటిక్ బ్యూరో డిఎస్పీ పి. భిక్షపతిరావు మాట్లాడారు. యువత తమ జీవితాన్ని మంచిమార్గంలో మలుచుకోవడానికి భవిష్యత్తు కార్యాచరణ రూపుదిద్దుకోవడానికి ప్రతి ఒక్కరూ చెడు వ్యస నాలను దరిచేర నీయకుండా కృషి చేయాలన్నారు. సమాజంలో గంజాయి, మత్తు మందు లాంటి వ్యసనాలను అరికట్టడానికి ప్రతి ఒక్కరూ నడుం భిగించి సహ కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ ఎల్. సామ్యా నాయక్, మర్రిగూడ ఎస్ఐ ఎం. కృష్ణారెడ్డి, మండల విద్యాశాఖ అధికారి బిట్టు శ్రీనివాస్, హెచ్ఎం కళా శ్రీనివాస్ , విద్యార్థులు పాల్గొన్నారు.

## నందీశ్వరుని విగ్రహం అందజేత

...దాత దూసరి వాణి సుదర్శన్‌గౌడ్

మర్రిగూడ,6మార్చి,ప్రభాతవార్త :



గట్టుప్పల్ మండలం అంతంపేట గ్రామంలో నూతన శివాలయం ప్రతిష్టాపనలో భాగంగా నందీశ్వరుని విగ్రహాన్ని మర్రిగూడ మండలం కుదా బక్షిపల్లి గ్రామానికి చెందిన దూసరి వాణి సుదర్శన్ గౌడ్ గురువారం అందజేశారు. అంతంపేట గ్రామంలో కొనసాగుతున్న శివాలయ ప్రతిష్టాపన సందర్భంగా గ్రామంలో పలువురు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. నూతన గుడి నిర్మాణం ,ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్య క్రమాలలో భాగంగా తనవంతుగా దూసరి వాణి సుదర్శన్‌గౌడ్ నందీశ్వరుని విగ్రహంతో పాటు, వెండి కళ్లను పూజారులకు అందజేశారు. అదేవిదంగా ఈ ప్రతిష్టాపన కార్య క్రమానికి ఇందుర్తి గ్రామానికి చెందిన కుంభం శ్రీనివాస్‌రెడ్డి ప్రీతి, పెద్దగోని సతీష్ గౌడ్, మాడ్గుల కృష్ణయ్య, కుదా బక్షుపల్లికి చెందిన దూసరి సుదర్శన్, అయితగోని శంకరయ్యగౌడ్, సిర్రపు మోహన్‌రెడ్డి, వీరమల్ల రాజుగౌడ్, పెద్దగోని రాజుగౌడ్, సడీళ్ల నర్సిహ్మ గౌడ్, జెరిపోతుల నగేష్ గౌడ్, జంపాల సాయిలు తమ సహ కారాన్ని అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూజారులు, గ్రామస్తులు, పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ ప్రజలకు ఉపాధి హామీ పనులు కల్పించాలి

*చిట్యాల, మార్చి 6, ప్రభాతవార్త*

చిట్యాల పట్టణాన్ని మున్సిపాలిటీగా అభివృద్ధి జరగక పోగా ఉన్న ఉపాధి హామీ పనులు కోల్పోయి పనులు లేక ఇబ్బంది పడుతున్న ప్రజలపై మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందంగా ఇంటి పన్నుల భారం భరించలేక పోతున్నారని సిపిఎం పార్టీ చిట్యాల మండల కార్యదర్శి అవిశెట్టి శంకరయ్య ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం నాడు ప్రజా సమస్యలపై సిపిఎం పోరాట కార్యక్రమంలో భాగంగా వెంకటాపురంలో సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామీణ వాతావరణంతో ఉన్న వెంకటాపురంలో చిట్యాల పట్టణం మున్సిపాలిటీ కావడంతోటి ఉపాధి పనులను కోల్పోవడంతో పాటు ఇక్కడి ప్రజల అవసరాల కోసం విశాలమైనటువంటి స్థలం ఉండే విధంగా ఏర్పాటు చేసుకున్న గృహాలకు మునిసిపాలిటీ నిబంధనల ప్రకారం గా పన్నులు వేయడంతో గతానికంటే నాలుగైదు రెట్లుగా పన్నుల భారం పెరిగి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. చిట్యాల పట్టణంలోని బహుళ అంతస్తులు కంటే మించి ఇక్కడ పనులు చెల్లించాల్సి వస్తుందని అన్నారు. మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రతి ఇంటికి కృష్ణా జలాలను త్రాగునీరుగా అందిస్తామని చెప్పి ఏళ్ళు గడుస్తున్నప్పటికీ స్థానిక బోర్ వాటర్ తో కలిపిన నీటిని ప్రజలు తాగుతున్నారని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు రేషన్



కార్డులు, పెన్షన్లు, రైతు భరోసా, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇండ్లు లాంటి అనేక పథకాలు నేటికీ ప్రజలకు అందటం లేదని విమర్శించారు. సమస్యల పరిష్కారం కోసం మార్చి 13వ తేదీన చిట్యాల మున్సిపాలిటీ కార్యాలయం ముందు ధర్నా రిలే దీక్షలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు జిట్టా సరోజ, పట్టణ కార్యదర్శి బొబ్బలి సుధాకర్ రెడ్డి, మండల కమిటీ సభ్యులు వెంకన్న, పాలమాకుల అర్జున్, శిరబోయిన గట్టయ్య, శిరబోయిన వెంకన్న, అవిశెట్టి నరసింహ, మహేష్, అవిశెట్టి కిరణ్, పెరుమాళ్ళ వెంకన్న, శిరబోయిన శివ, సత్తయ్య, నరసింహ, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.




# కిసాన్ క్రెడిట్ కార్డు రుణాలు పంపిణీ కార్యక్రమం



*చిట్యాల, మార్చి 6, ప్రభాతవార్త*

పాడి రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డులను స్థానిక ఏస్ బి ఐ బ్యాంకులో ఎంపిక చేసిన పాడి రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డులు, రుణాలను పంపిణీ చేశారు. మొత్తం 26 మంది లబ్దిదారులకు 22 లక్షలు రుణం మంజురుకు సంబంధించిన పత్రాలను అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాడి రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి, తిరిగి రుణాలు పొందవచ్చుని తెలిపారు. ప్రభుత్వం అందజేసిన సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా శీతీ। చీఫ్ మేనేజర్ వంశీ, జిల్లా పశుసంవర్ధక పశువైద్య అధికారి డా జి.వి.రమేష్ , డా. సయ్యద్ ముస్తాక్ ఖాద్రి, బ్యాంక్ మేనేజర్ వరప్రసాద్, ఫీల్డ్ ఆఫీసర్ శ్రీనివాసరావు, చిట్యాల, ఉరుమడ్ల పశువైద్య అధికారులు డా. వి. అభినవ్, డా.అమరేందర్, మదర్ డైరీ చిల్లింగ్ సెంటర్ మేనేజర్ చెన్నారెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగ లోన్ కోసం నేడు ఇంటర్వ్యూ

*చిట్యాల, మార్చి 6, ప్రభాతవార్త*

వికలాంగ కార్పొరేషన్ ద్వారా చిట్యాల మండలం మంజూరైన యూనిట్ కోసం ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న వికలాంగులకు నేడు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఎస్పీ జయలక్ష్మి తెలిపారు. ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు తమ ఒరిజినల్ సదరం సర్టిఫికెట్, ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్, విద్యార్హత, ఆదాయ ధ్రువీకరణ పత్రం లతోపాటు ఆన్లైన్లో చేసుకున్న దరఖాస్తు ఫారం తీసుకొని ఇంటర్వ్యూ కు హాజరు కావాల్సిందిగా కోరారు.

# విశ్వ ఉనికి రహస్యం భౌతికమే..

## ఓయూ విశ్రాంత ఆచార్యులు కవి కిషోర్

*నార్కట్‌పల్లి,ప్రభాతవార్త మార్చి 6*



మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం సైన్స్ కళాశాల ఆధ్వర్యంలో, ప్రిన్సిపాల్ డా ప్రేమ్ సాగర్ అధ్యక్షతన జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉపకులపతి ఆచార్య కాజా అల్తాఫ్ హుస్సేన్ మరియు ఉస్మానియా జెనెటిక్స్ విభాగం విశ్రాంత ఆచార్యులు కవి కిషోర్ విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా ఉప కులపతి ఆచార్య కాజా అల్తాఫ్ హుస్సేన్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి వైజ్ఞానిక దృష్టిని అలవర్చుకొని జీవన విధానములో భాగంగా అన్వయించుకోవాలన్నారు. సమాజంలో ఎదురయ్యే అనేక సవాళ్లను సైన్స్ ద్వారా పరిష్కార మార్గాలకు పునాదులు వేయాలని సూచిం చారు. అనంతరం ఓయూ జెనెటిక్స్ విభాగం విశ్రాంతి ఆచార్యులు కవి కిషోర్ మాట్లాడుతూ విశ్వం ఉనికిని వివరించిన బిగ్ బ్యాంగ్ సిద్ధాంతం మరియు పరిణామ సిద్ధాంతాల ప్రామాణికతను ప్రశ్నించే దీటైన సిద్ధాంతం వేరొకటి లేదని అన్నారు.విశ్వం యొక్క ఉనికి మరియు గమనం భౌతిక గుణాల, ప్రమాణాల సత్యంగా గుర్తించా లన్నారు. విశ్వ రహస్యా లను శాస్త్రవేత్తలు ఇప్పటికీ కేవలం 30 శాతం మాత్రమే విశ్లేషించగలిగారని అన్నారు.ప్రతి పదార్థానికి, శక్తికి అభిముఖంగా డార్క్ పార్టికల్స్ మరియు డార్క్ శక్తి ఉంటుందన్నారు. మానవుల్లో కేవలం 0.4శాతం వ్యత్యాసాల వల్ల ప్రతి ఒక్కరూ భిన్నంగా కనబడు తున్నారు అని, కానీ 99 శాతం ఒకే రకమైన జన్యుపదార్థంతో రూపొందినట్లు వివరించారు.మానవుల్లో కొంత శాతం మేర జంతువుల జన్యులతో పోలిన జన్యువులు ఉన్నట్లు శాస్త్రవేత్తలు గుర్తించారని వివరించారు. మానవ స్వభావాలు అనేకం జన్యు ప్రేరేపితంగా ఉన్నట్లు వివరించారు.ఈ కార్య క్రమంలో ప్రిన్సిపాల్ డా ప్రేమ్ సాగర్, డా.ఉపేందర్ రెడ్డి,ఆచార్య అన్నపూర్ణ, డా.దోమల రమేష్,డా.కళ్యాణి,డా. రూప,డా.రామచందర్ గౌడ్, డా.జ్యోతి, డా.శివరాం తదితర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఐసెట్ 2025 నోటిఫికేషన్ విడుదల

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 6*

2025-26 విద్యా సంవత్సరానికి గాను ఎంబీఏ మరియు ఎంసీఏలో ప్రవేశాల కొరకు నిర్వహించే ఐసెట్ 2025 నిర్వహణ బాధ్యతను తెలంగాణ ఉన్నత విద్య మండలి,మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం,నల్లగొండకు ఇవ్వడం విధితమే. ఐసెట్ 2025 కు చైర్మన్ గా విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్, కన్వీనర్ గా రిజిస్ట్రార్ ఆచార్య అల్వాల రవి వ్యవహరించనున్నారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం నల్లగొండ లో ఐసెట్ 2025 నోటిఫికేషన్ ను సెట్ చైర్మన్ మరియు కన్వీనర్ ఇతర విశ్వవిద్యాలయ అధికారుల సమక్షంలో విడుదల చేశారు. జూన్ 8 మరియు 9 తారీకుల్లో నాలుగు విడతలుగా, తెలంగాణ వ్యాప్తంగా 16 ఆన్లైన్ పరీక్ష కేంద్రాల్లో నిర్వహించనున్నట్లు కన్వీనర్ ఆచార్య అల్వాల రవి తెలిపారు.ఆన్లైన్ దరఖాస్తులు మార్చి 10 నుండి మే 3వ తారీకు వరకు సమర్పించ వచ్చున్నారు. 50 రూపాయల అపరాధ రుసుముతో మే 17 వరకు 500 రూపాయల అపరాధ రుసుముతో మే 26 వరకు ఆన్లైన్ దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. ఎస్సీ, ఎస్టీ మరియు దివ్యాంగులు 550 రూపాయలు, సాధారణ అభ్యర్థులు 750 రూపాయలు పరీక్ష



రుసుము చెల్లించాలని తెలిపారు.ఆన్లైన్ దరఖాస్తుల్లో పొరపాట్ల సవరణకు మే 16 నుండి మే 20 వరకు అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. నాలుగు విడతలుగా జరగనున్న పరీక్షలు ఉదయం 10 నుండి మధ్యాహ్నం 12:30 వరకు,తిరిగి మధ్యాహ్నం 2:30 నుండి సాయంత్రం 5 గంటల వరకు రెండవ విడత పరీక్షలు నిర్వహించనున్నారు.పరీక్ష యొక్క ప్రాథమిక కీ జూన్ 21న విడుదల చేయ నున్నారు, ప్రాథమిక కీ పై అభ్యంతరాలు తెలుపుటకు జూన్ 22 నుండి జూన్ 26 వరకు అభ్యర్థులకు అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. జూలై 7న తుది కీ మరియు పరీక్ష ఫలితాలను విడుదల చేయనున్నట్లు ఆచార్య అల్వాల రవి తెలిపారు. పరీక్షలో సాధారణ అభ్యర్థులకు 25 శాతం మార్కులు, ఎస్సీ,ఎస్టీ అభ్యర్థులకు కనీస ఉత్తీర్ణత శాతం ఏమీ లేనట్లు,ఉన్నత విద్య మండలి తీర్మానించినట్లు తెలిపారు. అభ్యర్థులు అర్హతలు, సిలబస్, మోడల్ పేపర్ మరియు ఆన్లైన్ దరఖాస్తు లు వంటి పూర్తి వివరాలకు హెచ్ టి టి వి ఎస్ :// ఐసిఈటి. టిఎస్సిహెచ్ఈ .ఎసి.ఐఎన్ వెబ్ సైట్ ను సందర్శించాలని తెలిపారు.ఐసెట్ 2025, నోటిఫికేషన్ విడుదల సందర్భంగా చైర్మన్ మరియు ఉప కులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్ మాట్లాడుతూ గతంలో నిర్వహించిన పీ సెట్ మరియు ఎడ్ సెట్ మాదిరిగానే ఐసెట్ 2025 సైతం చక్కని అవకాశం గా భావించి సమర్థతను చాటి చెప్పాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐక్యుఏసి, డైరెక్టర్, డా రమేష్, డీన్. ఆచార్య బి. సరిత, ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ డైరెక్టర్ ఆచార్య ఆకుల రవి, సిఓఈ. డా. ఉపేందర్ రెడ్డి, ఆడిట్ సెల్ డైరెక్టర్ డా వై ప్రశాంతి, ప్రిన్సిపాల్ డా కె శ్రీదేవి, అరుణప్రియ, సుధారాణి, డా సబీనా హెరాల్డ్,ఆచార్య అన్నపూర్ణ, డా జక్కా సురేష్ రెడ్డి, డా హరీష్ కుమార్, డా సంధ్యారాణి, డా ఎస్ శ్వేత తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై గ్రామాలలో అవగాహన

*నార్కట్‌పల్లి,ప్రభాతవార్త మార్చి 6*

రోజురోజుకు పెరుగుతన్నసైబర్ నేరాల పాలై ఆస్తి నష్టం,ప్రాణనష్టం కలుగకుండా ఉండేందుకు గాను పోలీసుల ఆధ్వర్యంలో మండలంలోని గ్రామాలలో ప్రజలకు రైతులకు అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేసి వారికి సంబందిత సమాచారాన్ని అందిస్తున్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఎ.పి.లింగోటం గ్రామంలో బుధవారం రాత్రి సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు.గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్లు చేసి ఓటిపి, బ్యాంకు ఖాతా వివరాలు వంటివి అడిగితే ఎవ్వరూ కూడా ఇవ్వవద్దని స్థానిక ఎస్సై డి.క్రాంతి కుమార్ తెలిపారు.అదే విధంగా డిజిటల్ అరెస్ట్ లాంటి విషయాలను పోలీసులము అని బెదిరించడానికి చేప్తూ మోసాలకు పాల్పడుతున్నందున అటువంటి ఫోన్ కాల్స్ కు స్పందించవద్దని వివరించారు.కార్యక్రమంలో పోలసుల సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# తాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**దేవరకొండ, మార్చి 06, ప్రభాతవార్త:** ఈ వేసవిలో దేవరకొండ డివిజన్ పరిధిలో ప్రజలు తాగునీటికి ఇబ్బంది పడకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి , గ్రామాలు, మున్సిపల్ కాలనీ లలోని చివరి ఇండ్ల వరకు తాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసు కోవాలని చెప్పారు. గురువారం దేవరకొండ పట్టణంలో ఆర్ డి ఓ కార్యాలయంలో శాసనసభ్యులు బాలునాయక్ తో కలిసి డివిజన్ పరిధిలోని మండలాలలో తాగు నీరు, ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్, ఆర్ అండ్ ఆర్ భూసేకరణ అంశాలపై సమీక్ష నిర్వహించారు. దేవరకొండ మున్సిపాలిటీ తో పాటు, అన్ని గ్రామాలలో డిమాండ్ కు సరిపడ తాగునీటిని సరఫరా చేసే విధంగా మిషన్ భగీరథ, ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ ,విద్యుత్ అధికారులు సంయుక్తంగా, సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ చెప్పారు. ఆయా మండలాల వారిగా తాగు నీటి డిమాండ్, ప్రస్తుతం చేస్తున్న తాగునీటి సరఫరాలను, అలాగే ఎక్కడైనా తాగునీటి సరఫరాకు సరిపడే నీరు లేనట్లయితే ప్రత్యామ్నాయ మార్గాలను గుర్తించి వెంటనే ప్రతిపాదనలు పంపించాలని ఆదేశించారు. ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ మాట్లాడుతూ వర్షాకాలంలో నియోజకవర్గం పరిధిలో అన్ని చెరువులలో నీరు పుష్కలంగా ఉందని, వచ్చే జూన్ వరకు ఎలాంటి తాగు నీటి సమస్య రాకుండా చూడాలని అధికారులతో కోరారు. ముఖ్యంగా ఏప్రిల్, మే నెలలలో తాగు నీటికి సమస్యలు వచ్చే అవకాశాలు ఉన్నాయని, అవసరమైతే అద్దె బోర్ల ద్వారా ప్రజలకు త్రాగునీరు అందించాలని, అలాగే తాగునీటి సరఫరాకు అవకాశాలు లేని చోట ప్రత్యామ్నాయ మార్గాలకు ప్రణాళిక రూపొం దించాలని, ఎట్టి పరిస్థితులలో ప్రజలు తాగు నీటికీ ఇబ్బంది పడకుండా చూడాలని కోరారు .ఎక్కడైనా తాగునీటి వనరులు, లేదా బోర్లకు చిన్నచిన్న మరమ్మతులు ఉన్నట్లయితే వాటిని చేపట్టి పూర్తిచేసేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని, రానున్న మూడు నెల్లల్లో ఎలాంటి సమస్యలు రాకుండా





గ్రామాలు, వార్డుల్లో తిరిగి సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. మల్లేపల్లిలో సంపు నిర్మాణం తో పాటు , ఆయా గ్రామాలలో అవసరమైన చోట బోర్ల లీజుకు ప్రతి పాదనలు రూపొందించా లన్నారు.గత వేసవిలో ఆర్ డబ్ల్యూఎస్ , మిషన్ భగీరథ , పంచాయతీరాజ్ అధికారులందరూ బాగా పనిచేసి తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూశారని ,ఈ సంవత్సరం సైతం అలాగే కృషి చేయాలని కోరారు. కొన్ని గ్రామా లలో తాగునీటి ఫ్లో వ్వాల్సు ను తొలగిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని ,దీనివల్ల తాగునీరు వృధా అవుతుందని, దీనిపై గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించాలని, ఒకవేళ ఎవరైనా బల వంతంగా వాల్వులు తీసినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామన్న హెచ్చరికను తెలియజేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి హెచ్చరించారు. ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ పై సమీక్ష సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సైట్ క్లియర్ గా ఉన్నచోట తక్షణమే ఫోటోలను తీసి పంపించాలని, ఏవైనా సాంకేతిక సమస్యలు వస్తే తమ దృష్టికి తీసుకురావాలని, ఇందిరమ్మ ఇండ్ల పనులు ప్రారంభించే ముందు మార్కింగ్ చేసి సంబంధిత శాసనసభ్యుల ద్వారా ప్రారంభించాలనిఎంపీడీవోలను ఆదేశించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని, మొదటి ప్రాధాన్యతలో పూర్తిగా ఇల్లు లేని వారికి, గుడిసెలో నివసిస్తున్న వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరిగిందని, జనవరి 26 న మంజూరు చేసిన జాబితాలు మరోసారి పూర్తి జాగ్రత్తగా పరిశీలించి అర్హులకు మాత్రమే ఇల్లు వచ్చేలా చూడాలని, ఎట్టి పరిస్థితులలో అనర్హులు రాకూడదని తెలిపారు. మొదటి ప్రాధాన్యత తర్వాత ఇందిరమ్మ ఇండ్లకు దరఖాస్తు చేసుకున్న వారికి ఇండ్లు ఇవ్వడం జరుగుతుందని, రానున్న నాలుగేళ్లలో ప్రతి పేదవాడికి ప్రభుత్వం ఇల్లు కట్టించి ఇస్తుందని తెలిపారు . ఇందిరమ్మ ఇండ్ల బాధ్యత పూర్తిగా ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులదేనని ఆయన అన్నారు. భూసేకరణ సమీక్ష సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ నక్కలగండి కింద నక్కలగండి తండాలో ఇల్లు కోల్పోయిన వారికి నష్టపరిహారం ఇవ్వలేదని, దీనిపై మరోసారి విచారణ జరిపించి వారికి న్యాయం జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ తో కోరగా, ఈ విషయంపై ప్రభుత్వ నిబంధనలను మరోసారి పరిశీలించి 10 రోజుల్లో విచారించి తగు చర్య తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తెలిపారు. పెండ్లి పాకల ప్రాజెక్టు కింద నాలుగు గ్రామాలలో ముంపు సందర్భంగా సర్వే సమయంలో నిర్మాణాలకు సంబంధించిన విలువను సరిగా చేయలేదని, అందువల్ల న్యాయపరంగా ఆ గ్రామాలలో ఇండ్లు నష్టపోయిన వారికి పరిహారం వచ్చేలా చూడాలని కలెక్టర్తో ఎం ఎల్ ఏ కోరారు. గుడి తండా, కారోబార్ తాండ తదితర గ్రామాలలో భూసేకరణ సమస్యలను ఈ సమావేశం లో చర్చించారు. అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, దేవరకొండ అడిషనల్ ఎస్పీ మోనిక, దేవరకొండ ఇన్చార్జి ఆర్డీవో శ్రీదేవి, దేవరకొండ మున్సిపల్ కమిషనర్, మిషన్ భగీరథ ,ఆర్డబ్ల్యూఎస్, ఇరిగేషన్,విద్యుత్, అధికారులు, తహసిల్దారులు, ఎంపీడీవోలు ఉన్నారు.

# యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

పీఏ పల్లి మండల కేంద్రంలో జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు

ప్రారంభించిన సూర్య హాస్పిటల్ డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి

**పెద్ద అడిశర్లపల్లి, మార్చి 06,ప్రభాతవార్త:** నేటి యువత విద్యార్థి దశ నుండే చదువుతోపాటు ఆటల పోటీలలో కూడా రాణించాలని, క్రీడలు మానసిక శారీరక ఉల్లాసానికి ఎంతో గాను దోహదపడతాయని సూర్య హాస్పటల్ ఎండి డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి అన్నారు, పీఏ పల్లి ప్రీమియర్ లీగ్ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఆర్గనైజేషన్ పోతేం అంబేద్కర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి క్రికెట్ పోటీలకు గురువారం నాడు డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు, మొదటి బహుమతి 30016, దాత డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి, రెండవ బహుమతి 20016, దాత వంగాల శ్రీనివాస్ రెడ్డి, మూడవ బహుమతి 10016 దాత అలుగుబెల్లి శ్రీనివాస్ రెడ్డిలు బహుకరించనున్నట్లు వారు తెలిపారు, ఈ సందర్భంగా డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ యువత చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని ఆకాంక్షించారు, అంతేకాకుండా క్రీడలు మానసిక ఒత్తిడి తగ్గించడంతోపాటు శారీరక దృఢత్వం



పెంపొందించడంతో పాటు వ్యక్తుల మధ్య స్నేహపూర్వకమైన సంబంధాలు ఏర్పడతాయని అన్నారు, యువత పోటీలలో గెలుపు ఓటములను సమానంగా తీసుకొని స్నేహపూరకమైన సంబంధాలు పెంపొందించుకొని క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో నాయకులు ఘనపురం శంకర్, వంగాల శ్రీనివాస్ రెడ్డి, బొల్లి గోర్ల కొండలు, బొల్లి గోర్ల కోటేష్, జెల్లా బుచ్చయ్య, నిర్వాహకులు పోతేం అంబేద్కర్, ధర్మపురం నవీన్, పంది మణిపాల్, పోతెం రాంబాబు, పేర్ల విజేందర్, పేర్ల మహేందర్, పేర్ల సైదులు, పేర్ల ప్రవీణ్, కూరాకుల ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## సమాచారం ఇవ్వకుండా పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యం

**దేవరకొండ, మార్చి 06, ప్రభాతవార్త:** మండలంలోని కాచారం గ్రామ పంచాయతీలో అక్రమాలు జరిగా యని, సంబంధిత పంచాయతీ కార్యదర్శి శ్రీజకు స్థానిక మాజీ 4వ వార్డ్ మెంబర్ హరిదాస్ దరఖాస్తు చేసుకున్నాడు. గత 45 రోజులు కావస్తున్నా ఇంతవరకు సమాచారం ఇవ్వడం లేదని, పంచాయతీలో జరిగిన అవ కతవకలు బయట పడుతాయనే సమాచారం ఇవ్వడం లేదని, పలుమార్లు పంచాయతీ కార్యదర్శిని అడిగిన పట్టించు కోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, 30 రోజుల్లో సమాచారం ఇవ్వాలనే నిబంధనలు ఉన్నా కార్యదర్శి పట్టించుకోవడం లేదని గురువారం సంబంధిత అప్పిలేట్ అధికారి అయిన ఎంపీడీవో డానియల్ కు ఫిర్యాదు చేశారు.



## నల్గొండ వార్త

### ఇంటర్ పరీక్షల సందర్బంగా ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ. ప్రభాతవార్త మార్చి 6** గురువారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రం లోని ప్రగతి జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని జిల్లా ఎస్ పి శరత్ చంద్ర పవర్ తో కలిసి ఆకస్మిఖంగా తనిఖీ చేశారు. ప్రగతి జూనియర్ కళాశాలకు కేటాయించిన విద్యార్థులు, గురువారం పరీక్షకు హాజరైన విద్యార్థుల వివరాలను పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటిండెంట్తో అడిగి తెలుసుకున్నారు.ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా చూడాలని ఇంటర్ విద్యా శాఖ అధికారులు, చీఫ్ సూపరింటిండెంట్లు,డిపార్టుమెంటల్ అధి కారులతో కోరారు. అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

### చింతపల్లిలో బిజెపి గెలుపు సంబరాలు

చింతపల్లి,6మార్చి,ప్రభాతవార్త:



తెలంగాణలో జరిగిన మూడు ఎమ్మెల్సీ స్థానాలకుగాను రెండింటిలో భారతీయ జనతాపార్టీ అభ్యర్థులు మల్క కొమరయ్య,అంజిరెడ్డి మైల్ విజయం సాధించడంతో చింతపల్లి బిజెపి మండల అధ్యక్షులు సముద్రాల నగేష్ ఆధ్వర్యంలో గురువారం బిజెపి నాయకులు బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా సముద్రాల నగేష్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ గెలుపుకు సహకరించిన ఓటర్ మహా శయులందరికీ ధన్యవాదాలు తెలిపారు.గెలుపుకోసం కష్టపడ్డ నాయకులకు, కార్యకర్తలకు అభినందనలు ,తపస్ సంఘ నాయకులకు ధన్య వాదాలు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ పతనం మొదలైందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కుకడపు రామకృష్ణ, ధరణిపతి రమణారావు,వెన్నం శేఖర్,బొడ్డు మహేష్,కుందేళ్ల చెన్నయ్య, నాల్ల శివకుమార్,మేకల నర్సింహా,గజ్జె అభినవ్,జక్కుల రమేష్, పాలకూర్ల రాజు,అక్కోజి,లక్ష్మిపతి,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

### స్నేహం సౌభ్రాతృత్వానికి ప్రతీక రంజాన్

**నార్కట్పల్లి ప్రభాతవార్త మార్చి 6** రంజాన్ పవిత్ర మాసం స్నేహం, దానం, సౌభ్రాతృత్వానికి ప్రతీకలని నార్కట్పల్లి మాజి జడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్ అన్నారు.గురువారం అమ్మనబోలు గ్రామం లోని మసీదులో గిన్నెల శివప్రసాద్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొని అందరికీ రంజాన్ మాస శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కావటి యాదయ్య,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కావటి పరశురాం,మండల పార్టీ ఉపాధ్యక్షుడు రాపోలు వెంకటేశం, మైనార్టీ సభ్యులు షేక్ యూనివర్స్ గ యునస్,ముజీబ్ , మునిఫ్ ,ఫయాజ్ ,సలీం, కాసిం తదితరులు పాల్గొన్నారు .



## ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

### డీఎస్పీ రాజశేఖర్ రాజు

త్రిపురారం.ప్రభాతవార్త:

ఇంటర్ వార్షిక పరీక్షలను ప్రశాంతమైన వాతావరణంలో ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్ రాజు అన్నారు. మండలంలోని కంప సాగర్ ఆదర్శ పాఠశాలలో ఏర్పాటుచేసిన పరీక్షా కేంద్రాన్ని గురు వారం ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పరీక్షల అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ పరీక్షలు జరుగుతున్న తీరు, అందుకు చేసిన ఏర్పాట్లు, వసతులు,బందోబస్తు, తదితరములు పై పరీక్షల చీఫ్ సూపర్ డిండెం ట్, ప్రిన్సిపల్ మలికంటి వెంకటేశ్వర్లు అడిగి తెలుసుకున్నారు. పరీక్షల నిర్వహణ సమయంలో ఎలాంటి మాస్ కా పీయింగ్ లకు ఆస్కారం లేకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. ఆయన వెంట ఎస్సై వై



ప్రసాద్ తదితరులున్నారు. 11 మంది విద్యార్థులు గైర్హాజర్. కంప సాగర్ ఆదర్శ పాఠశాల ఏర్పాటు చేసిన ఇంటర్ పరీక్ష కేంద్రం లో గురు వారం ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 323 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా ద్వితీయ భాష పేపర్ 2 కు 312 మంది మాత్రమే హాజరైనట్లు ప్రిన్సిపా ల్ మలికంటి వెంకటేశ్వర్లు తెలిపారు.

## రేషన్ షాపులను తనిఖీ చేసిన టాస్క్ ఫోర్స్ అధికారులు

హుజూర్ నగర్ (గరిడేపల్లి) మార్చి 6 ప్రభాతవార్త :

హుజూర్నగర్ నియోజకవర్గ పరిధిలో పలు మండలాల్లో గురువారం టాస్క్ ఫోర్స్ అధికారులు రేషన్ దుకాణాలను తనిఖీ చేశారు. హుజూర్నగర్ నియోజకవర్గం పరిధిలోని హుజూర్నగర్ పట్టణంలో రెండు రేషన్ దుకాణాలు, గోపాలపురం లో ఒకటి, బూరుగడ్డ లో ఒకటి, గరిడేపల్లి మండలంలో కల్మలచెరువులో ఒకటి, పొనుగోడులో ఒకటి, మేళ్లచెరువు మండలంలో మూడు రేషన్ దుకాణాలలో తనిఖీలు నిర్వహించి నియమ నిబంధనల ప్రకారం రేషన్ దుకాణాలను నిర్వహించాలని స్టాక్ బోర్డులను



మెయింటెన్స్ చేయాలని డీలర్లకు రాష్ట్ర ఫోర్స్ అధికారులు సూచించారు. కార్యక్రమంలో టాస్క్ ఫోర్స్ అధికారులతో పాటు సివిల్ సప్లై ఆర్ఐ ప్రమోద్ పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు నిధుల వరద

### కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గాల అభివృద్ధికి

### 49 కోట్ల 59 లక్షలు మంజూరు

### డబుల్ రోడ్ల నిర్మాణానికి 30 కోట్లు మంజూరు

### అభివృద్ధి పనులపై మరోసారి మంత్రి ఉత్తమ్ మార్క్



ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) కోదాడ,

హుజూర్నగర్ నియోజకవర్గాలు అభివృద్ధిలో దూసుకుపోతున్నాయి. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. రాష్ట్ర భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి రెండు నియోజకవర్గాలకు నిధుల వరద పాలిస్తున్నారు. రెండు నియోజకవర్గాల్లో ప్రజలకు కావలసిన అభివృద్ధి పనులను మంజూరు చేయిస్తూ శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేస్తున్నారు. అభివృద్ధికి ప్రాధాన్య తేవటం మంత్రి చిత్తశుద్ధికి, అంకితభావానికి నిదర్శనంగా చెప్పవచ్చు.అభివృద్ధికి చిరునామా గా నిలిచిన నీటిపారుదల, పౌరసరఫరాల శాఖామంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి అభివృద్ధి పనులపై తనదైన శైలిలో మరోమారు కెప్టెన్ మార్క్ వేసుకున్నారు. ఇప్పటికే కోదాడ,హుజుర్నగర్ నియోజకవర్గాలలో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన పాఠశాలల నిర్మాణాలకు శంకుస్థాపన చేసిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆ పాఠశాలలకు రవాణా సౌకర్యం మెరుగు పరిచేందుకు గాను ఏక కాలంలో డబుల్ రోడ్ నిర్మించేందుకు గాను 30 కోట్ల ఆర్ బి నిధులను మంజూరు చేయించారు.అంతే గాకుండా హుజుర్నగర్ పట్టణం రాజీవ్ గాంధీ జంక్షన్ నుండి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించిన హౌజింగ్ బోర్డు కాలనీ వరకు ఉన్న రహదారి ఆ ధ ునికీకరణకు గాను 6 కోట్ల 50 ల క్షలను ఆయన మంజూరు చేయించారు.వీటితో. పాటు హుజుర్నగర్ నియోజకవర్గ కేంద్రంలో నూతనంగా నిర్మించ తల పెట్టిన నీటిపారుదలశాఖా డివిజనల్ కార్యాలయానికి 7 కోట్ల 99 లక్షలతో పాటు కోదాడ నియె ాజకవర్గ కే ంద్రంలో న ూతనంగా ని ర్మించ తల ెట్టిన నీటి పారుదల శ ాఖా స ూపరెండేంట్ ఇంజినీర్ సర్కిల్ కార్యాలయానికి 5 కోట్ల 10 లక్షల నిధ ులను మ ంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రత్యేకంగా వ చేయించారు. నిధులు మంజూరు చేయించడం పట్ల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అభివృద్ధిలో రాజీపడకుండా మంత్రి నిధులు మంజూరు చేయిస్తూ రెండు నియోజకవర్గాలను అభివృద్ధిలో అగ్ర భాగాన నిలుపుతున్నారన్నారు. రానున్న రోజుల్లో కోదాడ హుజూర్నగర్ నియోజకవర్గాలలో ఇక సమస్యలు ఉండవని అభిప్రాయపడుతున్నారు. మంత్రి దృష్టికి ఏ సమస్య తీసుకెళ్లిన పరిష్కారానికి కృషి చేస్తున్నారు.

## పనిచేసే వారికి పార్టీ గుర్తింపు ఇస్తుంది

### ఎమ్మెల్యే మందుల సామేలు

తిరుమలగిరి మార్చి 6 ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసే వారికి పార్టీ గుర్తించి నామినేటెడ్ పదవులు ఇస్తుందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. రానున్న స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఆయా గ్రామాల నాయకులు స్వచ్ఛందంగా ఎన్నుకునే విధంగా కృషి చేయాలని కోరారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న అన్ని రోజులు గడ్డు కాలములో ఎల్సోజు నరేష్ పార్టీ కోసం నిరంతరం పనిచేశారని చెప్పారు.పార్టీ కోసం పనిచేసే వారిని పార్టీ ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని చెప్పారు. ఎవరు కూడా తొందరపడి పదవులు రాలేదని నిరాశ పడవద్దని చెప్పారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గానికి ఎమ్మెల్యే మందుల సామేలు నియామక పత్రాలు అందజేశారు. మార్కెట్ కమిటీ చైర్మన్ గా చామంతి. తిరుమలగిరి మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ గా తిరుమలగిరి మండల కేంద్రానికి చెందిన ఎల్సోజు చామంతి నరేష్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. వైస్ చైర్మన్ గా చింతరెడ్డి రాజగోపాల్ రెడ్డి, డైరెక్టర్లు గా దేశగాని రాములు, అంగోతు రాములు, గాదరబోయిన ఉప్పలయ్య, బైరబోయిన సైదులు, కందే అంజయ్య, చెరుకు వేణుగోపాలరావు, మహమ్మద్ హఫీజ్, తాటిపాముల జలంధర్, బీరవోలు వాసుదేవరెడ్డి, రాపాక సోమేష్, దొడ్డ రమేష్, పిఎ సి ఎస్ చైర్మన్ పాలేపు చంద్రశేఖర్, బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా చైర్మన్ డైరెక్టర్లను పలువురు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ సూపర్వైజర్ అనిల్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న,జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్సోజు నరేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మార్కెట్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా నరసింహుని నిత్య కళ్యాణం

మఠంపల్లి. మార్చి 06 ప్రభాతవార్త:



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆల యంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు . స్వామివారి కళ్యాణ ాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్ట పల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్ష్మీ నరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల గెలుపు పట్ల హర్షం

హుజూర్ నగర్ టౌన్, మార్చి 6, ప్రభాతవార్త:



ఫిబ్రవరి 27వ తారీకు జరిగిన తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్సీల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ రెండు ఎమ్మెల్సీ స్థానాలు కైవసం చేసుకోవడం పట్ల హుజూర్ నగర్ బిజెపి నాయకులు హర్ష వ్యక్తం చేస్తూ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఈవీఎం ద్వారా నిర్వహించిన బ్యాలెట్ ల ద్వారా నిర్వహించిన ఏ ఎన్నికల్లోనైనా బిజెపి సత్తా చాటుతుందని ఎమ్మెల్సీ ఎన్నికలు రుజువు చేశాయన్నారు.. మెదక్, అదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, పట్టభద్రుల,టీచర్ ఎమ్మెల్సీల గెలుపు తెలంగాణలో రాబోయే రోజులు అధికారంలోకి వచ్చేది బిజెపి పార్టీ అని మరోసారి నిరూపించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్స్ ఇంటి రవి, కుందూరు కోటిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు నారపరెడ్డి, పట్టణ అధ్యక్షుడు అంబల్ల నరేష్ గౌడ్ కంటు నాగరాజు, జనార్దన్ రెడ్డి, విజయ్, బలవంత్ సింగ్, శ్రీకాంత్, లక్ష్మీనారాయణ, సుధీర్, నరేందర్ రెడ్డి, నరేష్, కనకయ్య, రామయ్య, మురళి గోపితదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ డైరెక్టర్గా సోమేశ్

తిరుమలగిరి మార్చి 6 ప్రభాతవార్త.



తిరుమలగిరి మార్కెట్ కమిటీ డైరెక్టర్గా తిరుమలగిరి గ్రామానికి చెందిన వ్యాపారవేత్త రాపాక సోమేశ్ నియమి తుల య్యారు గురువారం నాడు ఈ యన స్థానిక ఎమ్మెల్యే మ ందుల సామేలు నుండి డైరెక్టర్ గా నియామక పత్రాన్ని అం దుక ున్నారు రాపాక సోమేశ్ మా ట్లాడుతూ ఈ అవకాశం కల్పించి న స్థానిక ఎమ్మెల్యే జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మండల పార్టీ అధ్యక్షులకు కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు రైతులకు అందుబాటులో ఉండి రైతులకు మద్దతుల వచ్చే విధంగా కృషి చేస్తానని తెలిపారు.

# గెస్ట్ హౌస్‌గా సరస్వతి నిలయం

**మందుబాబులుకు,అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మారిన వైనం**
**నిద్రావస్థలో విద్యాశాఖ అధికారులు**
**పాఠశాలను స్వాధీన పరుచుకోవాలని విద్యార్థి సంఘాలు డిమాండ్**

*అనంతగిరి ప్రభాత వార్త :*

ప్రభుత్వ సరస్వతి నిలయాలు విద్యార్థులకు విద్యను అందించడానికి ఏర్పాటు చేస్తే ఆ పాఠశాల భవనం కబ్జాదారుల కబంధహస్తాలలో ఉండి ఎన్నో ఏళ్లుగా గెస్ట్ హౌస్ లా మార్చి అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మార్చారు. వివరాలకు వెళితే అనంతగిరి మండల కేంద్రంలోని వడ్డెర కాలనీలో 18 సంవత్సరాల క్రితం నాగుల బండ వద్ద కొన్ని కుటుంబాలు నివాసం ఉండడంతో వారి పిల్లల చదువు కోసం ప్రభుత్వం ప్రాథమిక పాఠశాలను ఏర్పాటు చేశారు.కాల క్రమేణా కాలనీ వాసులు వివిధ ప్రాంతాలకు వెళ్లిపోయారు.ఇదే అదునుగా భావించిన పక్కనే ఉన్న క్రషర్ మిల్లు నిర్వహిస్తున్న నియోజకవర్గ మాజీ ప్రజాప్రతినిధి



కుమారుడు ఆ భూమిపై కన్ను పడి స్వాధీన పరుచుకొని పాఠశాల తోపాటు భూమిని క్రషర్ మిల్లు అవసరాలకు ఉపయోగిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి.క్రషర్ మిల్లులో పనిచేస్తున్న కూలీలకు నివాస గృహంగా ప్రాథమిక పాఠశాలలో వినియోగిస్తున్నారు.రాత్రి సమయం లో కూలీలు పాఠశాలలో మద్యం సేవిస్తున్నట్లు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు విమర్శలు వెలువెత్తుతున్నాయి.దీనిపై గత మండల విద్యాధికారులకు తెలిసిన నిమ్మకు నీరెత్తినట్లు ఉండడం పై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.18 సంవత్సరాల నుండి మూతపడ్డ పాఠశాలకు ఒక ఉపాధ్యాయుని నియమించడం సదురు ఉపాధ్యాయుడు డిప్టేషన్



పై వేరే ప్రాంతంలో విధులు నిర్వహించడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది.ప్రభుత్వం అందిస్తున్న గ్రాండ్స్ నిధులను అధికారులు అవినీతికి పల్పడిన ఉంటారని విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. సంవత్సరాల తరబడి పాఠశాల కబ్జాకు పాల్పడితే విద్యాశాఖ అధికారులు పట్టించుకోకపోవడం పై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వ పాఠశాల ప్రైవేట్ వ్యక్తుల పరమయి అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిన పాఠశాలను విద్యార్థులకు విద్యను అందించే సరస్వతి నిలయాలుగా మార్చాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

## పేద ముస్లింలకు నిత్యవసరాలు పంపిణీ..



*కోదాడ, మార్చి 6, ప్రభాతవార్త:*

రంజాన్ పర్వదినం పురస్కరించుకొని బాబు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని షాదిఖానా లో 700 మంది ముస్లిం పేదలకు నిత్యవసర సరుకుల కిట్లను పంపిణీ చేసినట్లు బాబు చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ మోలానా అహ్మద్ నద్వి తెలిపారు. గత పది సంవత్సరాలుగా బాబు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.రంజాన్ మాసం మొత్తం పట్టణంలోని అన్ని వీధుల్లో పేదలను గుర్తించి అనేక సహాయ సహకారాలు అందించే కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. బాబు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా విద్యా, వైద్యం నిత్యవసరాలు కనీస అవసరాలు తీర్చడమే బాబు చారిటబుల్ ట్రస్ట్ లక్ష్యంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ ముస్లింమతపెద్దలు, పాల్గొన్నారు.

## పాఠశాలలో ఆకస్మిక తనిఖీ నిర్వహించిన డీఈవో

*మునగాల మార్చి 6 ప్రభాతవార్త*

మండల పరిధిలోని పలు పాఠశాల లని గురువారం జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ కుమార్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. స్థానిక జిల్లా పరిషత్



పాఠశాల లో నిర్వహించే ఉదయం స్టడీ అవర్ సమయంలో అస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రార్థన సమయంలో పిల్లలను ఉద్దేశించి ప్రసంగిస్తూ జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలంటే ఇష్టంగా చదవాలని అన్నారు. స్థానిక ఉన్నత పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువుతున్న బ్లెస్సీ అను విద్యార్థినిని 2025 సంవత్సరంలో ఇన్స్పైర్ బహుమతి పొందినందుకు అభినందించారు . అనంతరం మండల పరిధిలోని ముకుందాపురం జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలను సందర్శించి పాఠశాల ని పరిశీలించి ఉపాధ్యాయులకు తగు సూచనలు చేసి విద్యా ప్రమాణాలను మెరుగుపరచాలని, ఇంటింటి సర్వే చేసి విద్యార్థులను గుర్తించి విద్యార్థుల సంఖ్యను పెంచాలని సూచించారు. ఎస్పీ కోటిరెడ్డి పాఠశాల అభివృద్ధి కై చేయూతనందించేందుకు సిద్ధంగా ఉన్నందున ఉపాధ్యాయులందరూ ఐక్యంగా పాఠశాల అభివృద్ధిలో పాల్గొనాలని తెలియజేశారు. మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి పదవ తరగతి విద్యార్థులప్రీ ఫైనల్ పరీక్షల నిర్వహణను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మండలంలో ప్రథమ స్థానంలో నిలవడానికి బాగా చదివి జిల్లా స్థాయిలో మంచి పేరు తెచ్చుకోవాలని విద్యార్థులకు సూచన చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు ,కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయ ప్రత్యేక అధికారి సునీతరాణి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పరీక్ష సక్రమంగా రాయలేదని మనస్థాపంతో విద్యార్థిని ఆత్మహత్య

*కోదాడ, మార్చి 6, ప్రభాతవార్త:*

పరీక్ష బాగా వ్రాయలేదని మనస్థాపంతో ఒక విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మున్సిపల్ పరిధిలోని కోమరబండలో గురువారం చోటుచేసుకుంది రూరల్ ఎస్సై అనిల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం కోమరబండ గ్రామానికి చెందిన బచ్చలకూర శంకర్ బిడ్డ నవ్య పట్టణంలోని ఒక కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పరీక్షలు రాస్తున్నట్లు తెలిపారు బుధవారం ప్రథమ సంవత్సరం మొదటి పరీక్ష రాసి ఇంటికి వచ్చిన నవ్య తాను గత పది రోజులుగా జ్వరంతో ఉండటం వల్ల పరీక్షను సక్రమంగా రాయలేదని బాధపడుతున్న క్రమంలో తల్లిదండ్రులు సర్ది చెప్పినప్పటికీ మనస్థాపం చెందిన ఆ విద్యార్థిని గురువారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్ కు చీరతో వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## అగ్ని ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన



*మునగాల మార్చి 6 ప్రభాతవార్త*

అగ్ని ప్రమాదాల పై విద్యార్థులకు సరైన అవగాహన ఉండాలని సాయి గాయత్రి విద్యాలయ ప్రిన్సిపల్ అర్వపల్లి శంకర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని స్థానిక సాయి గాయత్రి విద్యాలయలో కోదాడ అగ్నిమాపక సిబ్బంది విద్యార్థులకు అగ్నిప్రమాదాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిబ్బంది విద్యార్థులకు అగ్ని ప్రమాదాల సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనుకోని అగ్ని ప్రమాదంలో చిక్కుకున్నప్పుడు తమను తామరక్షించుకోవడం కోసం తీసుకోవలసిన చర్యలపై పాఠశాల దశలోనే విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు నేడు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది పాఠశాల ఉపాధ్యాయ బృందం , విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ లు పటిష్టం గా నిర్వహించాలి



*మునగాల మార్చి 6 ప్రభాతవార్త*

అంగన్వాడి కేంద్రాలను పటిష్టంగా నిర్వహించాలని జిల్లా డి డబ్ల్యుఓ కందిబండ. శ్రీనివాసరావు అన్నారు. స్థానిక రైతు వేదికలో మునగాల నడిగూడెం అంగన్వాడీలకు ఐ సి డి ఎస్ ఆధ్వర్యంలో ప్రాజెక్టు పరిధిలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల్లో విద్యార్థుల సంఖ్య పెంచడంతోపాటు వారికి పౌష్టిక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలన్నారు. గర్భిణీలకు బాలింతలకు ప్రభుత్వం నుండి అందించే పౌష్టికాహారాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. పౌష్టికాహారం అందించడంతో పాటు రిజిస్టర్ నమోదు లో జాగ్రత్త పడాలన్నారు. విధులకు అంగన్వాడి టీచర్లు ఆయాలు సకాలంలో హాజరు కావాలన్నారు. ఈ సమావేశంలో సిడిపిఓ పారిజాత , సూపర్వైజర్లు సరిత ,శ్రీలత ,రజిని అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

## బీజేపీ నాయకుల సంబరాలు



*అనంతగిరి మార్చి 06 ప్రభాత వార్త:*

మండల కేంద్రంలో బీజేపీ నాయకులు గురువారం సంబరాలు జరుపుకున్నారు.ఉమ్మడి నిజామాబాద్, ఆదిలాబాద్,మెదక్,కరీంనగర్ టీచర్స్ ,పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలను బీజేపీ కైవసం చేసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు చింతకుంట్ల సతీష్ స్వీట్లు పంచి ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు ఆరు గ్యారంటీలతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టాభద్రులు ఓటుతో బుద్ధి చెప్పారని అన్నారు.పట్టభద్రుడు కాంగ్రెస్ పార్టీ మాటలు నమ్మకుండా బీజేపీ పార్టీకి ఓటు వేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల బీజేపీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

## వానరానికి.. ....అంత్యక్రియలు.. ..

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 6*

రోడ్డుపై అదుపు లేకుండా వాహనాలను నడపడం వలన నోరు లేని మూగజీవాలు ప్రాణాలు కోల్పోతున్నాయి.అటువంటి దయనీయ స్థితిలో ప్రానాలు కోల్పోతున్న మూగజవాలకు అంత్యక్రియలు నిర్వహిస్తూ తమ వంతు బాధ్యతను నెరవేరుస్తున్నారు నార్కట్‌పల్లికి చెందిన పలువురు యువకులు.గురువారం ఉదయం విజయవాడ నుండి హైదరాబాద్ వెళ్లే రోడ్డు మార్గంలో నార్కట్‌పల్లి బైపాస్ రోడ్డు పై హనుమాన్ గుట్ట వద్ద గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టి ఒక వానరం మృతి చెందింది.విషయం తెలుసుకున్న నోముల నాగరాజు చరవాని ధ్వారా నడింపల్లి శ్రవణ్ కుమార్‌కి సమాచారం అందించిగా చెదురుపల్లి ప్రవీణ్ బొల్లెదు రామలింగం బోడ వేణు, పాల సాయి లు కలిసి మృతి చెందిన వానరానికి అంత్యక్రియలు నిర్వహించారు.వాహనదారులు ఆహారం కోసం రోడ్లపై సంచరించే మూగ జీవాలను గమనిస్తూ వాహనాలు నడపాలని, అలాగే మూగజీవాల ప్రాణాలు కాపాడాలి అని వారు విజ్ఞప్తిచేశారు.



## బిజెపి కంచుకోటగా ఉత్తర తెలంగాణ

నేరేడుచర్ల మార్చి 6 ప్రభాతవార్త

ఉత్తర తెలంగాణలో పట్టబద్రులు, ఉపాధ్యాయుల ఎం.ఎల్.సి ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులు విజయం సాధించడంతో కంచుకోటగా మారిందని బిజెపి జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి అన్నారు, నేరేడుచర్లలో గురువారం పట్టణ మండల బిజెపి ఆధ్వర్యంలో ఎం ఎల్ సి ఎన్నికల్లో గెలుపొందడం పట్ల బాణసంచా కాల్చి మితాయిలు పంపిణీ చేసి నిర్వహించిన విజయోత్స వంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ ఉమ్మడి మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ ఉపాధ్యాయుల ఎమ్మెల్సీగా మల్క కొమరయ్య , ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్, నిజామాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీగా చిన్నమైల్ అంజిరెడ్డి ల ఘన విజయాల పట్ల హర్షం వక్తం చేశారు కాంగ్రెస్ పార్టీ 14 నెలల కుతంత్ర పాలనను తెలంగాణ ఉపాధ్యాయులు, పట్టభద్రులు తిరస్కరించారని, బిజెపి వైపే తెలంగాణ ఉపాధ్యాయులు, పట్టభద్రులు ఉండి బిజపి కి పట్టం కట్టారని పేర్కొన్నారు, ఈ విజయానికి కారణమైన బిజెపి నాయకులకు కార్యకర్తలకు ఉపాధ్యాయులకు పట్టభద్రులకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు కొణతం నాగిరెడ్డి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బాల



వెంకటేశ్వర్లు, జిల్లా కౌన్సిల్ మెంబర్లు పార్తనబోయిన విజయ్ కుమార్, సంకలమద్ది సత్యనారాయణ రెడ్డి, పాలకవీడు మండల అధ్యక్షులు నరీ నాయక్, సీనియర్ నాయకుల, మెట్టు శ్రీనివాస్ రెడ్డి తాళ్లూరి రమేష్ నాయుడు, నంద్యాల వెంకటరెడ్డి ,జూలూరి అశోక్, అంబటి నాగేశ్వర రావు, కాంపెల్లి నారాయణరెడ్డి, చింతకుంట్ల రాజేష్ రెడ్డి, ఆకుల జగతయ్య, ఏమిరెడ్డి శంకర్ రెడ్డి, నందిపటి హిందూజా, కాలం నాగయ్య, కాంపెల్లి నారాయణ రెడ్డి, పందిరి శ్రీనివాసరెడ్డి , దేవిరెడ్డి నాగిరెడ్డి, వెన్నం సురేష్, కాల్వ సైదులు తదితరులు పాల్గొన్నారు.

## విజయదుర్గా దేవాలయంలో అసిస్టెంట్ కమీషనర్ పూజలు

నేరేడుచర్ల, మార్చి 6 ప్రభాతవార్త

ఉమ్మడి నల్గొండ జిల్లా దేవాదాయశాఖ అసిస్టెంట్ కమీషనర్ భాస్కరశర్మ గురువారం నేరేడుచర్లలోని శ్రీ విజయదుర్గ ఆలయంలోప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో అమ్మవారి దేవాలయంకు ఇంత ప్రాధాన్యత సంతరించుకోవడం అభినందనీయమన్నారు. దేవా లయం పరిసరాలు అహ్లాదకరంగా ఉందన్నారు, ఆయనను దేవాలయం కమిటీ ఛైర్మన్ కొణతం చిన వెంకటరెడ్డి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో సోమప్ప దేవాలయం కమిటీ ఛైర్మన్ చిత్త నూరి సత్యనారాయణ, నాగండ్ల శ్రీధర్, ఆలయ పూజారి శ్రీనివాసాచార్యులు, లక్ష్మారెడ్డి, యారవసురేష్, దిద్దకుంట్ల పురుషోత్తంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ ఎల్ బి సి టన్నెల్ ప్రమాదంపై సమగ్ర విచారణ జరపాలి

హుజూర్ నగర్ టౌన్, మార్చి 6, ప్రభాతవార్త




: నాగర్ కర్నూల్ జిల్లాలో జరిగిన శీలితీది టన్నె ల్ ప్రమాదంపై నిపుణుల కమిటీతో సమగ్ర దర్యాప్తు జరిపి అందుకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి, మరణించిన కార్మికుల ఒక్కొక్క కుటుంబానికి కోటి రూపాయల నష్టపరిహారం చెల్లించాలని సిఐటియు భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యల్క సోమయ్య గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం హుజూర్నగర్ ఆర్డిఓ కార్యాలయం ముందు ఎస్ ఎల్ బి సి ప్రమాదంపై సమగ్ర విచారణ జరపాలని రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ధర్నా నిర్వ హించారు. అనంతరం కార్యాలయ డిటి శ్రీనివాసు కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సోమయ్య గౌడ్ మాట్లాడుతూ ఫిబ్రవరి 22 న ఉదయం ప్రమాదం జరిగితే 12 రోజులు గడిచిన గల్లంతైన కార్మికుల ఆచూకీ తెలుసుకో లేకపోవడం బాధాకరమన్నారు. ఎస్ ఎల్ బి సి పనులలో కనీస భద్రత ప్రమాణాలు పాటించకపోవడం,జియాలజికల్ అధికారుల వైఫల్యం వల్లనే ఈ ప్రమాదం జరిగి ఇద్దరు ఇంజనీర్లతో సహా 6 మంది కార్మికులు గల్లంతయ్యారని అన్నారు. కార్మికుల కుటుంబా లను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని , మరణించిన కార్మికుల కుటుంబాలకు కోటి రూపాయల నష్టపరిహారం తో పా టు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టర్ ను బ్లాక్ లిస్టులో పెట్టాలని డిమాండ్ చేశారు. 1979 వలస కార్మిక చట్టాన్ని అమలు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నా యని కనీసం ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం దాటిన రాష్ట్రంలో కార్మిక శాఖ మంత్రిని నియ మించలేదని విమర్శించారు. మరోసారి ఇలాంటి సంఘటనలు జరగకుండా ఉండాలంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక సమస్యల పట్ల శ్రద్ధ వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకు లు ఉపతల నరేష్ నకరికంటి అంజయ్య కలకొండ వీరస్వామి బెస్త మధు విహాల్ రాకేష్ రాజు ఉపేందర్ వెంకన్న నాగేశ్వరరావు మట్టపల్లి నాగరాజు రామకృష్ణ రాము చల్లా సుశీల మంగమ్మ కిట్టమ్మ స్వర్ణ తదితరులు పాల్గొన్నారు.

## స్థల పరిశీలన చేసిన కలెక్టర్

గరిడేపల్లి, మార్చి 6, ప్రభాతవార్త



:గరిడేపల్లి మండలం గడ్డిపల్లి గ్రామంలోని 57 సర్వే నెంబర్లో గల ప్రభుత్వ భూమిని గురువారం సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందన్ లాల్ పవార్ పరి శీలించారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల జవహర్ నవోదయ పాఠశాలను గరిడేపల్లి మండలం గడ్డిపల్లి గ్రామంలో మంజూరు చేసింది. ఈ పాఠశాల నిర్మాణానికి అవసరమైన స్థల సేకరణలో భాగంగా మండల రెవెన్యూ శాఖ సర్వే నెంబర్ 57లో 30 ఎకరాలు కేటాయించింది. ఈ భూమిని జిల్లా కలెక్టర్ పరిశీలించి వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో హుజూర్నగర్ ఆర్డీవో శ్రీనివాస్ ఆర్ అండ్ బి డి ఈ రమేష్ , గరిడేపల్లి తహసిల్దార్ కవిత, ఆర్ఐ రాంబాబు, సర్వేయర్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

## ఉపాధ్యాయులు, పట్టభద్రుల మద్దతుతో బీజేపీ విజయం

గరిడేపల్లి 6 ప్రభాతవార్త



తెలంగాణ బీజేపీ కంచుకోటగా మారిందని, ప్రధాని మోదీ విధానాలకు ఉపాధ్యాయులు, మేధావులు, పట్టభద్రులు మద్దతు తెలుపుతున్నారని సూర్యాపేట జిల్లా బీజేపీ అధ్యక్షురాలు చల్ల శ్రీలతరెడ్డి అన్నారు. ఉమ్మడి మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ ఉపాధ్యాయుల ఎమ్మెల్సీగా మల్క కొమరయ్య, పట్టభద్రుల ఎమ్మెల్సీగా అంజిరెడ్డి గెలుపొందిన సందర్భంగా గరిడేపల్లి మండల కేంద్రంలో మండల బీజేపీ అధ్యక్షుడు కుక్కడపు వెంకటేశ్వర్లు నిర్వహించిన విజయోత్సవ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీలతరెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పతనానికి ఈ విజయం నాంది అని, ప్రజలు కాంగ్రెస్‌ను తిరస్కరిస్తున్న దానికి సంకేతమని తెలిపారు. విజయంలో భాగస్వామ్యమైన ఉపాధ్యాయులు, పట్టభద్రులు, బీజేపీ నేతలు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. మొదట విజయోత్సవ ర్యాలి సందర్భంగా బాణాసంచా తో సంబరాలు జరుపుకొని స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యుడు నర్సింగ్ అంజయ్య, బీజేపీ నాయకులు పోకల వేంకటేశ్వర్లు, మేకల వేంకటేశ్వర్లు, రామినేని కృష్ణయ్య, చిత్తలూరి సోమయ్య, మహిళా నాయకురాలు శోభా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హుజూర్ నగర్ వార్త

## ఘనంగా శ్రీసాయినాధుని పల్లకీ సేవ ఉత్సవం

మేళ్లచెరువు మార్చి 6 ప్రభాతవార్త

స్థానిక శ్రీషిర్డీ సాయిబాబా ఆలయంలో గురువారం సందర్భంగా పల్లకీ సేవ ఉత్సవ కార్యక్రమాలు, అభిషేకములు, హారతులు, దైవనామస్మరణ భజనలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లోకొంకపాక శివవి ష్ణువర్ధన సంఖ్యలో భకు_ులు పాల్గొన్నారు.

## విద్యార్థులంతా సైన్స్‌పై శ్రద్ధ, అవగాహన పెంచుకోవాలి

మేళ్లచెరువు మార్చి 6 ప్రభాతవార్త



స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం, గురువారం స్కైవాచ్ పేరుతో విద్యార్థులు, ఉపాధ్యాయులు టెలిస్కోప్ సహకారంతో అంతరిక్షంలోని గ్రహాలను వీక్షించారు. ఆకాశంలో వింతలు, విశేష దృశ్యాలు టెలిస్కోప్‌లో చూసి ఆనందించారు. నక్షత్రాలు, గ్రహాలు, స్థితిగతులను తెలుసుకున్నారు. చందమామను, చందమామ వెలుగును, బుధుడు మరింత వెలుగుతో ప్రకాశిస్తున్న శుక్ర గ్రహాలను వీక్షించి సంతోషించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి కాకుమాను వెంకటరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులంతా సైన్స్ పై శ్రద్ధ, అవగాహన పెంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో పొనగండ్ల నారపరెడ్డి,సత్యనారాయణప్రసాద్,శ్రీరాం శ్రీనివాస్,మధుసూదన్‌రెడ్డి,బ్రహ్మచారి,జాఫర్‌తోపాటు విద్యార్థులు,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## తండాలలో మంచినీటి కొరత లేకుండా చూడాలి

మేళ్లచెరువు మార్చి 6 ప్రభాతవార్త



మండలంలోని హేమ్లతండా, జగ్గుతండా, కప్పలకుంట తండాల్లో గురువారం మంచినీటి పథకాలను, నర్స రీలను, హరితహారం మొక్క లను, పల్లె ప్రకృతివ నములను ఎంపివో మహ్మద్ అబ్దుల్ ఫరీద్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపివో మాట్లాడుతూ తండాల్లో మంచినీరు, త్రాగునీరు కొరత లేకుండా చూడాలని, నర్స రీలకు,హరితహారం మొక్కలకు, పల్లె ప్రక ృతివనాలకు శ్రద్ధగా నీరు పోయాలని, శ్రద్ధగా పెంచాలని అన్నారు. ఈ కార్యక్రమాల్లో గ్రామపంచాయితీ కార్యదర్శి కనిశెట్టి నాగేంద్రబాబుతోపాటు గ్రామపంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

## 8 న జరిగే లోక్ అదాలత్ కు సభ్యుల నియామకం

హుజూర్ నగర్ టౌన్, మార్చి 6, ప్రభాతవార్త :

మార్చి 8 న హుజూర్ నగర్ న్యాయస్థానాల ప్రాంగణంలో జరగే జాతీయ మెగా లోక్ అదాలత్ కు సభ్యులను నియమిస్తూ రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తి డాక్టర్ శ్యాం శ్రీ ఉత్తర్వులు జారీ చేశారు. రెండవ అదనపు జిల్లా న్యాయ స్థానం బెంచి కి ప్రిసైడింగ్ అధికారిగా రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తి డాక్టర్ శ్యాం శ్రీ, సభ్యులుగా చక్రాల వెంకటేశ్వర్లు, షేక్ సైదా హుస్సేన్ లను, సీనియర్ సివిల్ జడ్జి కోర్టు బెంచ్ కు ప్రిసైడింగ్ అధికారిగా సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యామ్ కుమార్, సభ్యులుగా కాల్వ శ్రీనివాసరావు, చనగాని యాదగిరి లను నియమించారు, అలాగే జూనియర్ సివిల్ జడ్జి కోర్టు బెంచ్ కి ప్రిసైడింగ్ అధికారి గా జూనియర్ సివిల్ జడ్జి కుమారి భవ్య శ్రీ, సభ్యులుగా కుక్కడపు బాలకృష్ణ, కమతం నాగార్జున లు వ్యవహరిస్తారని ఆమె ఉత్తర్వుల లో పేర్కొన్నారు. లోక్ అదాలత్ విజయవంతం చేయడానికి సభ్యులు కృషి చేయాలని ఆమె ఈ సందర్భంగా కోరారు.

## ఎమ్మెల్సీ ల గెలుపు పట్ల వర్షం వ్యక్తం

మోటకొండూర్ మార్చి 6 ప్రభాతవార్త

ఆదిలాబాద్, నిజాంబాద్ మెదక్ ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీలు ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా మల్కా కొమురయ్య, పట్టభద్రులు ఎమ్మెల్సీగా అంజి రెడ్డి లు గెలుపొందిన శుభ సందర్భంగా గురువారం మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు యెల్లంల శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో విజయ ోత్సాహంతో బాణసంచా కాల్చి సంబరాలు జరిపారు.ఈ కార్యక్ర మంలో నాయకులు పీసరి తిరుమల్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు చిర్ర రవీందర్ జిల్లా కౌన్సిల్ నెంబర్ తండా కృష్ణ ,కిసాన్ మోర్చా అధికార ప్రతినిధి పాశం కృష్ణా రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు అనంతుల పాండు రంగారెడ్డి, మండల నాయకులు ఆలేటి నాగరాజు ,పల్ల జితేందర్ రెడ్డి



,బాల్ద నర్సింహులు ,భూమండ్ల సతీష్, సుల్తాన్ మహేందర్, శనిగరం ప్రదీప్, భూమండ్ల మురళీ, పెరబోయిన నరేష్, రేగు మల్లేష్, గుర్రం అంజిరెడ్డి ,తొడిగల నరేందర్ రెడ్డి ,భూత్ అధ్యక్షులు నుచ్చు క్రాంతి కుమార్, పూర్ణ తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాజపేటలో బిజెపి శ్రేణుల సంబరాలు

రాజాపేట, మార్చి 6 ప్రభాతవార్త

కరీంనగర్, మెదక్, ఆదిలాబాద్, నిజామాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలో బిజెపి అభ్యర్థులు విజయం సాధించిన సందర్భంగా గురువారం రాజపేట మండల కేంద్రంలో రాజపేట మండల శాఖ ఆధ్వర్యంలో బాణసంచా పేల్చి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు . ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ కనుమరుగైతే, ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భూస్థాపితం అయిందన్నారు. కార్యకర్తలు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని రాబోయే రోజులు పూర్తిగా భారతీయ జనతా పార్టీవే అని రాష్ట్రంలో బీఆర్ఎస్ కి కానీ కాంగ్రెస్ కు కానీ ఇక స్థానం లేదని ఇక పూర్తిగా భారతీయ జనతా పార్టీని స్థానిక సంస్థల రాబోయే అసెంబ్లీ ఎలక్షన్లు కూడా పూర్తిగా ఏకాదిపత్యంగా విజయం సాధిస్తుందని మాట్లాడరు. ఈ కార్యక్రమంలో సీనియర్



నాయకులు గాండ్ల నరసింగరావు, కుమ్మరి లక్ష్మణ్, కిసాన్ మోర్చా అధ్యక్షులు భగవాన్ రెడ్డి, బూరుగు శేఖర్ రెడ్డి, , ఐరేణి శ్రీధర్, గవ్వల సిద్దేశ్వర్, జెన్నె సిద్దులు, మాయకోటి రాజు, కాకళ్ళ నవీన్ , పోచయ్య, కొన్నె విజయ్ , చిన్నం వేణు, రంగ నరేష్, సంగెం వేణు, పెంట నాగరాజు, పుల్లయ్య, సోమసాని చేంద్ర మోళి, దొంకెన సంపత్, వడిగంటి నాగరాజు మునిగంటి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## బొందుగుల ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్

రాజాపేట, మార్చి 6 ప్రభాతవార్త

బొందుగుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు ఆకస్మికంగా సందర్శించారు. పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ కష్టపడి చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. పదవ తరగతి విద్యార్థులు అందరూ ఉత్తమ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యేలా ప్రతి ఒక్క ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. ప్రీఫైనల్ తెలుగు పరీక్ష రాస్తున్న విద్యార్థుల వద్దకు వెళ్లి పరిశీలించారు. ప్రధాన ఉపాధ్యాయుడు జక్కుల ప్రభాకర్ ఉపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. విద్యార్థులకు మంచి వాతావరణంలో నాణ్యమైన విద్య అందించడానికి కృషి చేయాలని



సూచించారు. బొందుగుల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జెల్ల ప్రభాకర్, భారతి, భావిక, జయలక్ష్మి, సోమిరెడ్డి, మాధవి రమేష్, పి.డి. ఐలోని శోభారాణి, గౌస్ పాషా, జరీనా, రఫిక్ తదితరులున్నారు. క్రమశిక్షణ పాఠశాల వాతావరణం విద్యార్థుల నుండి వచ్చిన సమాధానాల పట్ల కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేసి సంతోషపడ్డారు.

## నేడు అఖిలాండ బ్రహ్మా నాయకుడి తిరుకల్యాణ మహోత్సవం



రాజపేట,మార్చి 6 ప్రభాతవార్త

రేణిగుంట రెవెన్యూ గ్రామ పరిధిలోని శ్రీగిరి సంకల్ప సిద్ధి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ప్రథమ వార్షిక బ్రహ్మోత్సవాల భాగంగా గురువారం సాయంత్రం ఎదుర్కోలు మహోత్సవ కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో సాంప్రదాయంగా నిర్వహించారు. మొదటగా ఆలయ ట్రస్టు సభ్యులు వట్టం రాఘవేందర్,కూర బద్రీనాథ్, ఎల్లారెడ్డి, నాగిరెడ్డి శ్రీనివాసరావు పుణ్య దంపతులు, పలువురు రెండు గ్రూపులుగా విడిపోయి అమ్మవారి స్వామివారి తరఫున అర్చక స్వాముల సమక్షంలో కళ్యాణ తేదీని సమయాన్ని ఖరారు చేశారు. వైదిక కార్యక్రమ నిర్వాహకులు అజ్జాచార్య మంగళగిరి నవీన్ ఆచార్యులు ఇతర అర్చక బృందం శ్రీ మహాలక్ష్మి గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వార్ల తిరు కళ్యాణ మహోత్సవ తేదీని సమయాన్ని ఖరారు చేసి వివరించారు. శుక్రవారం ఉదయం 11 గంటలకు శుభ ముహూర్తము ఖరారు చేశారు. . శుక్రవారం జరిగే శ్రీ స్వామి అమ్మవార్ల తిరు కళ్యాణ మహోత్సవానికి అన్ని ఏర్పాట్లు ఆలయ ట్రస్ట్ సభ్యులు చేశారు. కళ్యాణమంటపాన్ని పూలమాలలు విద్యుత్తు దీపాలు పచ్చని తోరణాలు ఇతర విశేష వస్తువులతో అందంగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో సమీప గ్రామాలతో పాటు ఇతర ప్రాంతాల నుండి వేలాదిమంది భక్తులు పాల్గొన్నారు.

## కమల దళం సంబరాలు

త్రిపురారం. ప్రభాతవార్త:



తెలంగాణలో పా గా వేయడమే బిజెపి లక్ష్యం. కేంద్రంలో నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న వాళ్ల అభివృద్ధి, సంక్షేమ పథకాలకు అన్ని వర్గాల ప్రజల్లో ఆదరణ పెరుగుతుందని దానితోనే రాబోయే కాలంలో తెలంగాణలో బిజెపి పాగా వేయడం ఖాయమని ఆ పార్టీ మండల అధ్యక్షుడు రెమడాల రమేష్ అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి విజయం సాధించడం పట్ల గురువారం మండల కేంద్రంలో పార్టీ శ్రేణులు పార్టీ జెండాను చేత పూని విజయోత్సవ ర్యాలీ నిర్వహించి బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు పొ నుగోటి హరీష్, నరసింహారావు,సైదయ్య, రామకృష్ణ, జానకి రాంరెడ్డి, మహేష్,సోమయ్య, మధు, నాగరాజు, హనుమ, రమేష్, క్రాంతి, కిరణ్ తదితరులున్నారు




## నూతన సంవత్సర వైష్వకర్మణ పంచాంగ ఆవిష్కరణ

తుర్కపల్లి, మార్చి 6 ప్రభాతవార్త



తుర్కపల్లి మండలం పల్లెపహాడ్ గ్రామానికి చెందిన బ్రహ్మశ్రీ రాళ్ల బండి లంకేశ్వర చార్యులు గుణించిన శ్రీ విశ్వ వాసు నామ సంవత్సర వైష్వ కర్మణ పంచాంగాన్ని గురువారం హయత్ నగర్, కుంట్లూరులో శ్రీ ఆది శంకర చార్య వేద ధర్మ పీఠంలో పీఠం వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ పడకండ్ల వెంకటాచార్య గురుకుల్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆది శంకర చార్య వేద ధర్మ పీఠ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు

## పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి

తుర్కపల్లి, మార్చి 6 ప్రభాతవార్త

పాల రైతులకు మదర్ డైరీ నాలుగు బిల్లులు విజయ డైరీ రెండు బిల్లులు బకాయి పడ్డ మొత్తం 85 కోట్ల రూపాయలు వెంటనే పాల రైతులకు చెల్లించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి అన్నారు .గురువారం తుర్కపల్లి మండల కేంద్రంతో పాటు వెంకటాపురం, దత్తాయపల్లి, వాసాలమర్రి, కొండాపురం పాల రైతులతో కలిసి ఈనెల 11న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడే రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్, రైతు సంఘం జిల్లా నాయకులు కొక్కొండ లింగయ్య సిఐటియు మండల కన్వీనర్ వెంకటేశం, పాల సంఘాల చైర్మన్లు ముత్రాజుపల్లి చంద్రం, దుబ్బాక రాములు, పాల సంఘాల సెక్రటరీలు అనిల్ కుమార్, దుడుక బాబు ,మధు ,పాడి రైతులు మంత్రి నరసింహ, రాజు, పసుల నరసింహులు, ఆకుల శేఖర్, పలుగుల స్వామి, పలుగుల మల్లేష్, వెంకయ్య, పెద్దాకుల బలరాం ,గుంటి చంద్రయ్య, కొండపాక మహేష్, మల్లయ్య, చిన్నూరి దానయ్య,,లక్ష్మయ్య, మల్లేశం పాల్గొన్నారు

## కౌలుకు తీసుకున్నాం పంట పొలం ఎండిపోవడంతో రూ. 3 లక్షలు నష్టం

### పరిస్థితి చూసైనా వెంటనే సాగునీరు అందించాలన్న జేఏసి

రాజపేట, మార్చి 6 ప్రభాతవార్త

కౌలుకు తీసుకొని సేద్యం చేసిన ఎనిమిది ఎకరాల వరి పంట నీరు లేకపోవడంతో కళ్ళ ముందే ఎండిపోయి మూడు లక్షల రూపాయల పెట్టుబడి నష్టం కలిగించిందని, పశువుల మేతగా మారిందని బాధిత రైతు జక్కుల శ్రీకాంత్ అన్నారు. గురువారం తన ఆవేదనను సోషల్ మీడియా ద్వారా వివరించారు. అంకతి బాలయ్య అనే రైతు వద్ద 8 ఎకరాల పొలాన్ని కౌలుకు తీసుకొని వరిపడ్డ సేద్యం చేయగా రెండున్నర లక్షల రూపాయల పెట్టుబడి పెట్టినట్టు భూగర్భ జలాలు రోజురోజుకు అడుగంటి పోతుండడంతో కళ్ళముందే వేగంగా 8 ఎకరాల వరి పంట ఎండిపోయిందన్నారు. ఈ విషయంపై జలసాధన సమితి మండల కన్వీనర్ ఎర్రగోకుల జస్వంత్, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, జేఏసీ సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వ ఎన్నికల ముందు తర్వాత ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలని, ఇప్పటికైనా పరిస్థితిని అర్థం చేసుకొని వెంటనే 15వ, ప్యాకేజీ ద్వారా గొలుసుకట్టులు చెరువులు నింపాలన్ని డిమాండ్ చేశారు.

# కష్టపడ్డందుకు పార్టీ గుర్తింపు

*తిరుమలగిరి మార్చి 6 ప్రభాతవార్త.*



కష్ట పడినందుకు గుర్తింపు. నరేష్ కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం కృషి చేసినందుకు మార్కెట్ కమిటీ చైర్మన్. నరేష్ భార్య చామంతికి చైర్మన్ పదవిగా పార్టీ గుర్తించి ఇచ్చింది. నరేష్ 2001 సంవత్సరంలో ఎన్ ఎస్ ఏ జూనియర్ కళాశాల అధ్యక్షులుగా, 2005లో ఎన్ ఎస్ యు ఐ డిగ్రీ కళాశాల అధ్యక్షులుగా 2007 లో ఉమ్మడి జిల్లా ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రధాన క ఎన్ ఎస్ యు ఐ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పదవులు నిర్వహించారు. 2009లో రాష్ట్ర ఎన్ఎస్ యు ఐ కార్యదర్శిగా, 2010లో యువజన విభాగం పట్టణ అధ్యక్షులుగా, 2014లో యువజన విభాగం మండల ఉపాధ్యక్షులుగా, 2016లో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా, 2019 నుండి తిరుమలగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా పనిచేస్తూ వస్తున్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం హయంలో కూడా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మనోధైర్యాన్నిస్తూ పార్టీ బలోపేతానికి నిరంతరం గత 20 సంవత్సరాలుగా కృషి చేస్తూ వస్తున్నారు. ఇన్ని రోజులుగా పార్టీ కోసం నిరంతరం పనిచేస్తున్నందుకు గుర్తింపుగానే పార్టీ నేడు గుర్తించి మార్కెట్ కమిటీ చైర్మన్ గా పదవి ఇచ్చారు.

# ఎమ్మెల్సీల గెలుపుపై బీజేపీ విజయోత్సవసంబరాలు

*మోతె.. మార్చి 6 ప్రభాతవార్త.*



..మోతె మండల కేంద్రంలో బిజెపి నాయకులు గురువారం ఉపాధ్యాయ, ఎమ్మెల్సీ పట్టభద్రుల విజయోత్సవ సంబరాలు మండల బీజేపీ అధ్యక్షులు భూక్య శంకర్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ నెంబర్ బాణోత్ శ్రీనివాస్ నాయక్, సోమగారి సోమేశ్ గౌడ్ ,మైనంపాటి శ్రీనివాస్ రెడ్డి, మల్సూర్ నాయక్ పెరుగు మధు, సైదా నాయక్, నాగం వెంకటేశ్వర్లు, రామచంద్రయ్య ,వెంకన్న, శ్రీకాంత్, ధర్మారెడ్డి ,శ్రీకాంత్, వెంకట్ రెడ్డి కృష్ణమూర్తి కళ్యాణ్ తదితరు పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం సీజ్ వ్యక్తి పై కేసు

*మద్దిరాల /మార్చి 06:ప్రభాతవార్త:*

మండల పరిధిలోని మామిండ్లమడవ గ్రామానికి చెందిన షేక్ మాధార్ తండ్రి బఖారీ అనువ్యక్తి ప్రజా పంపిణీ వ్యవస్థకు సంబందించిన రేషన్ బియ్యం 4 క్వింటాళ్లను చుట్టుపక్కల గ్రామాలలో లబ్ది దారుల వద్ద తక్కువ దరలకు కొనుగోలు చేసి ప్రభుత్వం ను మోసగిస్తూ కావలిసిన వారికి ఆదిక దరలకు అమ్ముటకు ఇంటి వద్ద నిల్వ చేయగా నమ్మదగిన సమాచారం మేరకు వెళ్ళి పట్టుబడి చేసి (04) క్వింటాళ్ల రేషన్ బియ్యం ను సీజ్ చేసి షేక్ మాధార్ పై కేసు నమోదు చేయనైనది ఎస్ ఐ వీరన్న తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ఎవరైనా అక్రమ వ్యాపారాలు, అక్రమ రవాణాలు చేసినట్లయితే వారిపైచట్టపరమైన కటిన చర్యలు తీసుకొనబడుని తెలిపారు.వారి వెంట సిబ్బంది పాల్గొన్నారు



# తిరుమలగిరి మార్కెట్ కమిటీ

## చైర్ పర్సన్ ను సన్మానించిన నాగం సుధాకర్ రెడ్డి



*నూతనకల్.. మార్చి 06 ప్రభాత వార్త..*

. తిరుమలగిరి మార్కెట్ కమిటీ నూతన చైర్పర్సన్ ఎ. చామంతి నరేష్ ల ను గురువారం తిరుమలగిరిలోని వారి నివాసంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి పుష్పగుచ్చాలు అందజేసిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గుగులోత్ కృష్ణ నాయక్ ఉప్పుల పాపయ్య యాదవ్ బంటు బద్రి మూడు శంకర్ నాయక్ గుగులోత్ వీరన్న పాత్రలో జలంధర్ బత్తిని వెంకటేష్ తదితలు ఉన్నారు

# నాగారం మండల హార్వెస్టర్ నూతన కమిటీ ఎన్నిక

*నాగారం మార్చి 6.నాగారం*

మండల హార్వెస్టర్ యూనియన్ నూతన కమిటీ నీ గురువారం ఏక గ్రీవం ఎన్నుకున్నట్లు కమిటీ అధ్యక్షులు నర్సింగ వెంకన్న ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధ్యక్షులుగా కదారి సైదులు, కార్యదర్శిగా వడ్లకొండ అంజయ్య, కోశాధికారిగా దశరథ, ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ వివిధ గ్రామాల సభ్యుల సమక్షంలో కమిటీని ఎన్నుకోవడం జరిగిందని ఎన్నికకు సహకరించిన సభ్యులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

# ఇరుగు మంగమ్మ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



*నూతనకల్.. మార్చి 06 ప్రభాతవార్త..*

మండల పరిధిలోని మిర్యల గ్రామానికి చెందిన ఇరుగు మంగమ్మ అనారోగ్యంతో మృతి చెందగా ఆ గ్రామ మాజీ సర్పంచ్ మాజీ పిఎసిఎస్ చైర్మన్లు కనకటి సునీత వెంకన్న లు గురువారం మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం వారి కుటుంబానికి ఆర్థిక సహాయంగా పదివేల రూపాయలు అందజేశారు ఈ కార్యక్రమంలో వైఎస్ ఎంపీపీ జక్కి పరమేష్ మన్యం రమేష్ కనకంటి వెంకన్న ఆంజనేయులు లింగన్న కొమ్ము మల్లేష్ ఇరుగు నగేష్ లింగయ్య వినయ్ నాగయ్య రమేష్ ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం .బొబ్బల వెంకట్‌రామ్‌రెడ్డి

*చండూరు రూరల్,6మార్చి,ప్రభాతవార్త:*

మండలంలోగల పుల్లెంల గ్రామానికి చెందిన చాపల శంకర్ ఇటీవల అనారోగ్యంతో మరణించారు.విషయం తెలుసుకున్న టిఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొబ్బల వెంకట్‌రామ్‌రెడ్డి గురువారం మృతుని కుటుంబాన్ని






# స్త్రీ మూర్తిలో దాగిన శక్తి

పల్లవి : అమ్మాయిలం మేం అమ్మాయిలం
అందమైన రూపమున్న ఆదిశక్తులం
చరణం : అభిమానిస్తే అమృతమౌతం
అల్లరి మూకలనణచి వేస్తం
అదుపులో ఉంటే అబ్బురపడతం
అండగ ఉంటే ఆనందిస్తం
॥అమ్మాయిలం॥

చ : ఆకతాయిలను అడ్డగించుతం
ఆత్మీయులకు అండగ ఉంటం
ఆరాధిస్తే అమ్మగ చూస్తం
అడ్డు తగిలితే ఆదిశక్తే ఔతం
॥అమ్మాయిలం॥

చ : అనాథలకు మార్గం చేపి
ఆదర్శవంతులుగ మేమూ చేస్తం
అన్యాయాల్ని అణగదొక్కుతం
అవినీతిని ఎండగడుతం
॥అమ్మాయిలం॥

చ: ఆదరిస్తే ఆసరగుంటం
అజ్ఞానపు చీకట్లను పారద్రోలుతం
అనంత శక్తులను ఆర్జించి
అవహేళన చేసే వారి అంతమె చూస్తం
అదర్మపు అధికారుల చీల్చి చెండాడుతం
॥అమ్మాయిలం॥

**బి నాగసుధ**

టిజిటి, తెలుగుఆదర్శపాఠశాల, ఇమాంపేటసూర్యాపేట

# మహిళ దినోత్సవ శుభాకాంక్షలు

అవును అని అనలేని లోకంలో
కాదనలేని మీ గొప్పతనం

తప్పులెన్నో చేసిన పోనిలే.. అంటూ
అందరికీ ప్రేమనుపంచే
మీలోని అమ్మతనం

ప్రతి ఒక్కరి కడుపు బాధని
తీర్చగలిగే కమ్మదనం
బాధలెన్నో ఉన్నా
నవ్వుతున్న మీ నిండుతనం
అమ్మగా అక్కగా చెల్లిగా మరి ఆలిగా

మీతో ముడిపడిన ప్రతి బంధం అద్భుతం
పరిస్థితి ఏదయినా
ఎదురీదుతూ ఎదుగుతున్న
మీలోని ధీరగుణం

పుస్తకాలూ నేర్పలేని
జీవిత పాఠాలు ఎన్నెన్నో
నేర్పుతున్న మీ జ్ఞానం

లక్ష్యం ఎంత పెద్దదయినా
సహనంతో గెలుస్తూ లోకానికి మీ
ఉనికిని చాటుతున్న మీ నైజం

ప్రతి రంగం మీ రాకతో
చేసుకుంది సంబరం
మీ ప్రతిభని చూసి

మురిసిపోతుంది అంబరం
ఓ సుగుణాల మహిళ
మీకే మా వంతనం.. మీకే మా వందనం
మహిళ దినోత్సవ శుభాకాంక్షలు
హ్యాపీ ఉమెన్స్ డే

**జెపి ఇమ్మాన్యుయేల్**

# గొలుసుకట్టు విధానంతో చెరువులను కుంటలను మూసీ జలాలతో నింపాలి



చౌటుప్పల్, మార్చి 6 ప్రభాతవార్త

గొలుసుకట్టు విధానం ద్వారా పిల్లాయిపల్లి మూసీ కాలువ నీటిని చెరువులు, కుంటల్లోకి తీసుకరావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. సిపిఎం గ్రామీణ పోరుబాట కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని మందోళ్లగూడెం సిపిఎం గ్రామశాఖ ఆధ్వర్యంలో మందోళ్లగూడెంలోని పిల్లాయిపల్లి కాలువను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన కాలువను పరిశీలించి ఈ కాలువ ద్వారా గొలుసుకట్టు విధానంతో సమీపంలో గల వాహిళ్లకుంట, ఎర్రకుంట, బీరప్పకుంట, సింగరాయిచెర్వులను నింపడం ద్వారా చిన్నకొండూరు తూర్పు భాగంలో ఉన్న తూర్పుగూడెం, మందోళ్లగూడెం, సప్పిడోళ్లగూడెం, కుంట్లగూడెంలకు సాగునీరు, తాగునీరు లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి చెన్నబోయిన వెంకటేశం, గ్రామశాఖ కార్యదర్శి సప్పిడి రాఘవరెడ్డి, ఇట్టబోయిన శేఖర్, సప్పిడి లక్ష్మారెడ్డి, పాపగల్ల శంకరయ్య, కూరేళ్ల నర్సిరెడ్డి, మానె కుమారస్వామి, పోచంపల్లి నర్సిరెడ్డి, యాట వెంకటేశం, మంద దశరథరెడ్డి, వలిగొండ కిషన్, రామచంద్రం తదితరులున్నారు.

# డ్రైనేజి కాలువ నిర్మాణాలను త్వరిత గతిన చేపట్టాలి

చౌటుప్పల్, మార్చి 6 ప్రభాతవార్త

చౌటుప్పల్ మున్సిపాలిటీలో జాతీయ రహదారి విస్తరణ పనుల్లో భాగంగా చేపడుతున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజి కాలువ నిర్మాణ పనుల అంసపూర్తిగా మిగిలిపోవడంతో ప్రజలు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారని, తక్షణం పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ బిజెపి మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో గురువారం వ్యవసాయ మార్కెట్ యార్డు వద్ద కాలువ అసంపూర్తి పనుల వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ డ్రైనేజి కాలువ నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదని, అసంపూర్తిగా మిగిలిపోయిన పనుల వద్ద డ్రైనేజి నీరు చేరి దుర్వాసన వెదజల్లుతుందన్నారు. ఇప్పటికైనా పనులను వేగవంతంగా చేపట్టాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ఇటీవల జరిగిన కరీంనగర్ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులు ఘన విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ విజయోత్సవ వేడుకలను నిర్వహించారు. మిఠాయిల పంపిణీ చేశారు. రానున్న రోజుల్లో తెలంగాణలో ఏ ఎన్నిక జరిగినా బిజెపి గెలుపు ఖాయమన్నారు. ఈ



కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు దూడల భిక్షంగౌడ్, రామనగోని శంకరయ్య, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, ముత్యాల భూపాల్‌రెడ్డి, పోలోజు శ్రీధర్‌బాబు, కడారి కల్పన, కె.అశోక్, బత్తులజంగయ్యగౌడ్, రిక్కల సుదాకర్‌రెడ్డి, ఊడుగు వెంకటేశం, కట్ట కృష్ణ, భాస్కర్, పబ్బు వంశీ, కడారి ఐలయ్య, తేలుకుంట్ల శ్రీధర్‌గుప్తా, వనం ధనుంజయ్య, సప్పిడి లింగారెడ్డి, బాతరాజు లింగస్వామి, దూసరి సన్ని, గణేష్ తదితరులున్నారు.

# వివాహ వేడుకలకు హాజరైన జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పైల సోమిరెడ్డి

మోత్కూర్ మార్చి 6 ప్రభాతవార్త

భువనగిరి: జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పైళ్ల సోమిరెడ్డి గారు ముషిపట్ల గ్రామానికి చెందిన జిల్లాల నర్సిరెడ్డి గారి ద్వితీయ పుత్రుడు, పనకమండ గ్రామానికి చెందిన బుషిపాక సైదులు కూతురు, ధర్మాపురం ఏనుగుల వెంకటయ్య కుమారుడు, వివాహాలకు హాజరై నూతన వధూవరులను వ్యక్తిగతంగా కలుసుకుని, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొత్త జీవితం ప్రారంభిస్తున్న దంపతులు ప్రేమ, పరస్పర అవగాహనతో కుటుంబ బంధాలను మరింత బలంగా నిర్మించుకోవాలని ఆకాంక్షించారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ కొత్తపల్లి వెంకటేశ్వర్లు జినుకల కనకయ్య గారు గారు కేమిడి సైదులు గారు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్,ఎండి సమిరుద్దీన్ గారు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎర్రసానిపల్లి సందీప్ బుషిపాక రమేష్ యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు అవిశెట్టి కిరణ్, రవి యాదవ్ గారు జిట్ట నరేష్ గారు ఆలకుంట్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఆడపడుచు పెళ్లికి ఏ జె ఆర్ చేయూత

వలిగొండ మార్చి 6 ప్రభాతవార్త:

మండలంలోని పహిల్వాన్ పురం గ్రామానికి చెందిన దేశగొని లక్ష్మమ్మ కిష్టయ్యల కూతురు వివాహం గురువారం మండలంలోని సుంకిశాల గ్రామంలో గల వెంకటేశ్వర కళ్యాణమండపంలో జరగగా ఏజేఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఎలిమినేటి జంగారెడ్డి వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువత, ఎ జె ర్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ శ్రేణుల సంబరాలు..

.మధిర మార్చి 6 ప్రభాతవార్త

..కరీంనగర్, నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్ గ్రాడ్యుయేట్ , టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయం సాధించటం పట్ల గురువారం మధిరలో బీజేపీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేకులు కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణాలో బీజేపీ బలపడుతుంది అని అన్నారు.ఉపాధ్యాయుల సమస్యలు పట్ల ప్రభుత్వం పై పోరాడేది ఒక్క భారతీయ జనతా పార్టీ మాత్రమే అని అన్నారు.తెలంగాణాలో ప్రత్యామ్నాయం బీజేపీ పార్టీ నే అని వారన్నారు. ఈ సందర్భంగా మేధావులు ఉపాధ్యాయులు గ్రాడ్యుయేట్ ఓటర్స్,ఎమ్మెల్సీ అభ్యర్థులు కొమరయ్య అంజిరెడ్డిలను గెలిపించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు..... తెలంగాణలో బీజేపీ ని విశ్వశించి గెలిపిస్తున్నారుఅని అన్నారు.రానున్న స్థానిక ఎన్నికల్లో బీజేపీ విజయం తథ్యం అని అన్నారు.సాంబశివరావు, పట్టణ అధ్యక్షులు శివరాజు సుమంత్, మండల అధ్యక్షులు గుండా చంద్ర శేఖర్ రెడ్డి, పాపట్ల రమేష్, జిల్లా అధికార ప్రతినిధి రామిశెట్టి నాగేశ్వరావు, జిల్లా రామకృష్ణ,అజారి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు...

# మోడీ చరిస్మాతో అదరణ

## పెద్దబోయిన వెంకటరమణయాదవ్

మిర్యాలగూడ, మార్చి 6 ప్రభాతవార్త



ప్రధాన మంత్రి నరేంద్రమోడీ చరిస్మాతో తెలంగాణలో బిజెపికి అదరణ పెరుగుతుందని అందుకు నిదర్శనమే ఎమ్మెల్సీ ఎన్నికల విజయమ నిమిర్యాలగూడ-2 అధ్యక్షులు పెద్దబోయిన వెంకటరమణయాదవ్ అన్నారు. ఈనెల 5న ప్రకటించిన ఉమ్మడి అదిలాబాద్- నిజామాబాద్, కరీంనగర్, మెదక్‌జిల్లాల పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ బలపరిచిన అభ్యర్థులు అంజిరెడ్డి, కొమరయ్యల విజయం పట్ల గురువారం పార్టీ శ్రేణులువిజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. అనంతరం బాణాసంచకాల్చి మిఠాయిలు పంచుకొని పరస్పరం అభినందనలు తెలుపుకున్నారు. పార్టీ జిల్లాఉపాధ్యక్షులు రేపాల పురుషోత్తంరెడ్డి, జిల్లా నాయకులు బంటు సైదులులతో కలిసి మాట్లాడుతూ తెలంగాణలో అన్ని వర్గాల అదరాభిమానాలు మద్దతుతో బిజెపిఅధికారంలోకి రావడంతో తథ్యమన్నారు. ఈ కార్యక్రమంల నాయకులు సత్యప్రసాద్, ఎడ్ల రమేష్, శేఖర్, శ్రీనివాస్‌రెడ్డి, తల్లంఅశోక్, సోములు,వేణు, సత్యనారాయణ, నక్క రవికుమార్, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని

సంస్థాన్‌నారాయణపురం, మార్చి 6 ప్రభాతవార్త



రానున్న వేసవిలో గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఎంఎస్ఓ బి.జయశ్రీ అన్నారు. నారాయణపురం మండలంలో గురువారం ఆమె పర్యటించారు. నర్సరీలను సందర్శించి మొక్కల పెంపకం తదితర అంశాలను సమీక్షించారు. అనంతరం ఎంపిడిఓ కార్యాలయంలో ఈజీఎస్ పనులు, తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తుగా తీసుకోవాల్సిన అంశాలపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ, ఎంపిఓ, ఎపిఓ, ఈజీఎస్ సిబ్బంది తదితరులున్నారు.

# నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

## -మండల కార్యదర్శి రవినాయక్

మిర్యాలగూడ, మార్చి 6 ప్రభాతవార్త



మిర్యాలగూడ మండలం చిల్లాపురం గ్రామంలో గురువారం సిపిఎం అధ్వర్యంలో ప్రజా సమస్యలపై అధ్యయనం సర్వే నిర్వహించినట్లు పార్టీ మండల కార్యదర్శి రవినాయక్ అన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తెలంగాణరాష్ట్రంలో ఉద్యోగాల నోటిఫికేషన్ వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యువతకు ఇచ్చిన వాగ్ధానాలనువెంటనే అమలు చేయాలని, దాదాపు రాష్ట్రంలో 40లక్షలకు పైగా నిరుద్యోగులు ఉన్నారని వెంటనే నోటీఫికేషన్లువేసి భర్తీ చేయాలన్నారు. కొత్త ప్రభుత్వం ఖచ్చితంగా నిరుద్యోగ అశలు తీరస్తుందని అశాభావాన్ని వ్యక్తం చేశారు. అయన వెంట మండల నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, అశీర్వాదం, సైదులు, రవిలున్నారు.

# ఉరి వేసుకొని యువకుడి మృతి

మిర్యాలగూడ, మార్చి 6 ప్రభాతవార్త



చెట్టుకు ఉరివేసుకొని యువకుడు మృతి చెందిన ఘటన మిర్యాలగూడ రైల్వే స్టేషన్ సమీపంలో గురువారం వెలుగు చూసింది .మిర్యాలగూడ గ్రామీణ ఎస్ఐ పిల్లి లోకేష్ తెలిపిన వివరాల ప్రకారం..వాడపల్లికి చెందిన గంధం అరుణ్‌కుమార్ (26) దామరచర్ల మండలకేంద్రంలోనాగకృష్ణ పెట్రోల్ బంక్‌లో పనిచేస్తున్నాడు. ఈనెల 3న విధులు ముగించుకొని అరుణ్‌కుమార్ ఇంటికి వెళ్లకుండా మిర్యాలగూడ రైల్వే స్టేషన్ దగ్గరలో చెట్టుకు చున్నీతో ఉరి వేసుకొని చనిపోయాడని, మృతుని సోదరుడు గందం వెంకయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు తెలిపారు.

# పద్మశాలి మహాసభను విజయవంతం చేయాలి

*రాజాపేట మార్చి 6 ప్రభాతవార్త*

అఖిల భారత పద్మశాలి మహాసభను విజయవంతం చేయాలని రఘునాథపురం గ్రామానికి చెందిన ,తెలంగాణ ప్రాంత పద్మశాలి యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సామల భాస్కర్ కోరారు. గురువారం రఘునాథపురంలో పద్మశాలి యువ నాయకుల ఆధ్వర్యంలో పద్మశాలి మహాసభ ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 103 సంవత్సరాల చరిత్ర గల అఖిలభారత పద్మశాలి సంఘం చరిత్రలో మరో మైలురాయి,17 వ, అఖిలభారత పద్మశాలి మహాసభ అదేవిధంగా తెలంగాణ ప్రాంత పద్మశాలి ఎనిమిదవ మహాసభ ఈనెల 9వ, తేదీన హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో జరిగే 17వ, అఖిలభారత పద్మశాలి మహాసభ మరియు 8 వ, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం మహాసభ లకు ఈ దేశంలోని 18 రాష్ట్రాల నుండి ప్రజా ప్రతినిధులు పద్మశాలి కుల బంధువులు అదేవిధంగా అక్కడి కార్యవర్గ సభ్యులు అదేవిధంగా మన తెలంగాణలోని 33 జిల్లాలలో నుండి పద్మశాలి కుల బంధువులు చేనేత వర్గాల నాయకులు అదేవిధంగా మరమగ్గాల కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారని ఈ మహాసభకు ముఖ్య అతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తో పాటు, మంత్రి వర్గం హాజరవుతున్నారని తెలిపారు, కావున మన సమస్యలను సంఘ ఐక్యతను ప్రభుత్వాలు దృష్టికి తీసుకుపోయి వాటి పరిష్కారానికి సమాజ ఉజ్వల భవిష్యత్తుకు కృషి చేయాలని పట్టుదలగా తీసుకోవడమైనదని ఇందు కొరకు రాష్ట్ర జిల్లా గ్రామ పట్టణాల నుండి మన పద్మశాలీలు అంతా ప్రభంజనంగా ఈ సమావేశమునకు హాజరై జయప్రదం చేసి సంఘ ఐక్యతను చాటాలని పద్మశాలి కుల బాంధవులకు ముఖ్యంగా యువ నాయకులకు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో పద్మశాలి యువ నాయకులు బల్ల సుదర్శన్, కటకం గణేష్ , బల్ల గణేష్, బల్ల రాజు, చిప్ప సుదర్శన్, కటకం పృధ్వి, గోలి కిరణ్ కుమార్, వనం సంతోష్ తదితరులు పాల్గొన్నారు

## నీటి శుద్ధి కేంద్రం ప్రారంభించిన ప్రభాకర్ రెడ్డి

*అడ్డగూడూరు, మార్చి 06 ప్రభాతవార్త*

:మండలంలోని చౌళ్ళరామారంలో కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గ్రామ సామాజిక నీటి శుద్ధి కేంద్రాన్ని గురువారం బీఆర్ఎస్ అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ అంజయ్య తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ ఫ్లోరైడ్ ప్రభావిత ప్రాంతమైన మన గ్రామాల్లో కలుషిత నీటి వచ్చే కాళ్లు, కీళ్లనొప్పులతో పాటు తరచూ సీజనల్ వ్యాధులకు గురవుతున్నారని తెలిపారు. సమాజంలో నీటి కాలుష్యం వలన నూటికి ఎనభై శాతం వ్యాధులకు, అనర్ధాలకు గురవుతున్నారు.. ఈ కార్యక్రమంలో బ్యాంక్ డైరెక్టర్ పోగుల నర్సిరెడ్డి, భాస్కర్ రెడ్డి, తోట కృష్ణారెడ్డి తోట భాస్కర్ రెడ్డి, మందుల కిరణ్, తోట నవీన్, కూకట్ల రాజు, తోట సుజాత, జ్యోతిసాగర్, కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ ప్రతినిధులు చెవిటి శ్రీను, నాగరాజు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎన్నిక

*అడ్డగూడూరు, మార్చి 06, ప్రభాతవార్త:*

మండల పరిధిలోని ఆజింపేట గ్రామానికి చెందిన లింగాల రామస్వామి గౌడ్ ను గౌడ సంక్షేమ సంఘం మండల అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు గురువారం ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండాల మల్లేష్ గౌడ్, విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు మల్కాపురి శ్రీకాంత్ గౌడ్ నియామక పత్రం అందించడం అందజేశారు. నూతన మండల అధ్యక్షుడిగా ఎన్నికైన రామస్వామి మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన గౌడ సంఘం నాయకులకు పెద్దలకు వారు కృతజ్ఞతలు తెలిపారు. గౌడ సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

## డాగ్ షెల్టర్ గదులను ప్రారంభించిన ఎస్పీ

*ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)*



సూర్యాపేట జిల్లా పోలీస్ శాఖకు నూతనంగా ట్రాకర్ లూసీ , ఎక్స్ ప్లోజీవ్ బ్రూనో అనే రెండు డాగ్స్ ను కేటాయించిన సందర్భంగా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు నిర్మించిన డాగ్ షెల్టర్ గదులను (జాగిలం గదులు) గురువారం జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ప్రారంభించారు. ముందుగా ఎస్పి గారికి ట్రాకర్ డాగ్ లూసీ పూలబుకే తో స్వాగతం తెలిపింది. ఈ సందర్బంగా ఎస్పి మాట్లాడుతూ పోలీస్ శాఖ నందు విధుల నిర్వహణ, కేసుల చేదనలో డాగ్స్ (జాగిలం) కు ఒక ప్రత్యేక స్థానం ఉన్నది అన్నారు. చాలా కేసుల్లో నేరస్తులను పసిగట్టుటలో డాగ్స్ బాగా పని చేశాయి, హంటర్, ట్రాకర్, నార్కోటిక్, ఎక్స్ ప్లోజీవ్ ఇలా 6 విభాగాల్లో శిక్షణ పొందిన డాగ్స్ మనకు ఉన్నాయి అన్నారు. ఇప్పుడు కొత్తగా ట్రాకర్ డాగ్ (పేరు లూసీ) ఇది నేర స్థలంలో లభించే ఆధారాలతో నేరస్తులను గుర్తిస్తుంది, మరో డాగ్ ఎక్స్ ప్లోజీవ్ (పేరు బ్రూనో) ఇది పేలుడు సామాగ్రిని గుర్తిస్తుంది అన్నారు. బాగా విధులు నిర్వర్తించాలని డాగ్ స్క్వాడ్ సిబ్బందిని ఆదేశించారు. డాగ్ శిక్షణలో ప్రతిభ చూపిన ప్రశంసా పత్రాలను డాగ్ స్క్వాడ్ సిబ్బందికి అందించారు.ఈ కార్యక్రమం నందు అదనపు ఎస్పీ లు నాగేశ్వరరావు, జనార్ధన్ రెడ్డి, ఏ ఆర్ డి ఎస్ పి నరసింహ చారి, ఆర్ ఐ లు నారాయణ రాజు, నరసింహ, డాగ్ స్క్వాడ్ ఆర్ ఎస్ ఐ రాజశేఖర్, ఆర్ఎస్ఐ లు సురేష్, కె.అశోక్, ఎం .అశోక్, రెహమాన్, మహేష్, ఏ ఆర్ సిబ్బంది ఉన్నారు.

## బొందుగుల ఎం.ఎల్. హెచ్. పి. కి నోటీసులు జారీ చేసిన కలెక్టర్

*రాజాపేట, మార్చి 6, ప్రభాతవార్త*



రాజపేట నుండి జిల్లా ఆసుపత్రికి వచ్చిన గర్భిణీ స్త్రీ పట్ల దురుసుగా ప్రవర్తించిన సిబ్బందిపై చర్యలు తీసుకుంటానని, విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న బొందుగుల ఎం ఎల్ హెచ్ పి కి నోటీసులను జిల్లా కలెక్టర్ గురువారం జారీ చేశారు. వివిధ రోగాలతో ఆసుపత్రికి వచ్చే పేషెంట్లకు డాక్టర్లు, సిబ్బంది మెరుగైన వైద్యం అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. రాజాపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డాక్టర్ లు మరియు సిబ్బంది విధులకు సమయానికి రావాలని ఆదేశించారు. అక్కడ ఉన్న పేషెంట్లను పలకరిస్తూ వసతులు ఎలా ఉన్నాయని పేషెంట్లు అడిగి తెలుసుకున్నారు. వైద్యం సమయానికి అందిస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు. హాస్పిటల్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. హాస్పిటల్ లో సానిటేషన్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించాలని ఎంపీడీఓ ను ఆదేశించారు. ప్రజలు ప్రైవేట్ హాస్పిటల్ కి వెళ్లకుండా ప్రభుత్వ ఆసుపత్రి లో ఉన్న అన్ని సౌకర్యాలు సద్వినియోగం చేసుకొని డబ్బులు వృదా చేసుకోకుండా వినియోగించుకోవాలన్నారు. కమలమ్మ అనే మహిళ రాజాపేట ఆసుపత్రి నుండి జిల్లా ఆసుపత్రి కి పంపిస్తే అక్కడ సిబ్బంది, వచ్చిన పేషెంట్ పై దురుసుగా ప్రవర్తించిన వారిపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ చెప్పారు. అనంతరం రాజాపేట మండలం బొందుగుల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ హనుమంతరావు సందర్శించారు.ఈ సందర్భంగా పది పరీక్షలకు మరో 15 రోజుల సమయం మాత్రమే ఉందని, ప్రాధాన్యత కలిగిన అంశాలపై పట్టు సాధించే దిశగా నిరంతర సాధన చేయాలన్నారు.

## స్టూడెంట్ మిత్ర పుస్తకం ఆవిష్కరణ

*భువనగిరి రూరల్ మార్చి 6 ప్రభాతవార్త:*



భువనగిరి మండలంలోని అనంతారం గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఆర్ ఎస్ కె ఫౌండేషన్ అధినేత, సామాజికవేత్త డా ర్యాకల శ్రీనివాస్ సౌజన్యంతో 10వ తరగతి చదువుతున్న విద్యార్థుల భవిష్యత్తు నిమిత్తం "స్టూడెంట్ మిత్ర (కెరియర్ గైడెన్స్ బుక్లెట్)" అనే పుస్తకాన్ని విద్యార్థులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి పూర్తిచేసిన వెంటనే ఉన్నత చదువుల కొరకు, ప్రతి విషయాన్ని పుస్తకంలో పొందుపరిచామని తెలిపారు. మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులందరికీ ఈ బుక్లెట్లను అంద జేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ రంగరాజన్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ పి లావణ్య, ఆర్ ఎస్ కే ఫౌండేషన్ సభ్యులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

*తుర్కపల్లి ,మార్చి 6 ప్రభాతవార్త*

జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని టి జేయు జిల్లా అధ్యక్షుడు ఎండి షానూర్ అన్నారు. గురువారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ప్రతి జర్నలిస్టుకి టీజేయు అండగా ఉంటుందని, జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న ఏకైక యూనియన్ అని అన్నారు. జిల్లాలోని జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల సమస్యలను పరిష్కరించి పట్టాలను అందజేసి ఇందిరమ్మ గృహ పథకంలో ప్రతి ఒక్క వర్కింగ్ జర్నలిస్టుకు ఇల్లు కట్టించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 50 సంవత్సరాలు దాటిన ప్రతి వర్కింగ్ జర్నలిస్టు 15 వేల రూపాయల ఫింషన్ సదుపాయం కల్పించాలని అన్నారు .ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు షేక్ బురాన్, ఉపాధ్యక్షుడు నరసింహులు, జిల్లా కార్యవర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పసి పాల్గొన్నారు

## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ పంపిణీ

*తుర్కపల్లి ,మార్చి 6 ప్రభాతవార్త*

తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు పూర్వ విద్యార్థి షాదుల్లా పరీక్ష ప్యాడ్స్ అందజేశారు. అనంతరం విద్యార్థి మేలుకో కార్యక్రమం ద్వారా విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని గ్రామానికి చెందిన కళాకారుడు జహంగీర్ నిర్వహించారు . ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాంపల్లి శ్రీనివాస్, ఉపాధ్యాయులు బల్ల ఉపేందర్ రావు, దేస శ్రీనివాసాచారి, పెద్ది బిక్షమయ్య ,పలుగుల సతీష్ కుమార్, చింతలపూడి విశ్వేశ్వరరావు, మాధురి, ముసుగుల సుజాత, బండి మధుకర్, బీరవెల్లి హరిత, అదరాసుపల్లి వెంకటలక్ష్మి, ఉదయ్, సాయిరాం ,బాల శంకర్ ,భాను పాల్గొన్నారు

## బహుమతి ప్రధానోత్సవానికి ఎమ్మెల్యే కు ఆహ్వానం అందజేత

*తుర్కపల్లి ,మార్చి 6 ప్రభాతవార్త*

జనని స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన టాలెంట్ టెస్ట్ 2025 ఫలితాలలో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ బీర్ల అయిలయ్య హాజరుకావాలని టాలెంట్ టెస్ట్ కన్వీనర్ కమలాకర్ ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ చైర్మన్ మైదం భాస్కర్,పట్టణ అధ్యక్షులు ఎం ఏ ఏజాజ్, సింగిల్ విండో డైరెక్టర్ సాగర్ రెడ్డి,జెట్టా సిద్దులు, సుంకరి విక్రం,కాసుల భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## గౌడన్నల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా కాంగ్రెస్ ప్రభుత్వ చర్యలు

*రాజాపేట, మార్చి 6 ప్రభాతవార్త*

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు గడుస్తున్నప్పటికీ ఎన్నికల ముందు గౌడన్నలకి ఇచ్చిన హామీలను నెరవేర్చకపోగా రాష్ట్రంలోని అత్యంత బలమైన సామాజిక వర్గంగా పేరు పొందిన గౌడన్నల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా చర్యలు చేపడుతున్నారని రాజపేట టిఆర్ఎస్ పార్టీ మండల యువజన అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్ విమర్శించారు. గురువారం ఆయన రాజపేటలో మీడియాతో మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో గౌడన్నల ఆత్మ గౌరవాన్ని నిలబెట్టేలా కెసిఆర్ ప్రభుత్వం హైదరాబాద్ నడి బొడ్డున నెక్లెస్ రోడ్డులో నీరా కేఫ్ ను ప్రారంభిగా రేవంత్ రెడ్డి సర్కార్ నీరా కేఫ్ తరలించి టాడి కార్పొరేషన్ లో విలీనం చేయడాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నామన్నారు. హైదరాబాదులోని కోకాపేటలో గత ప్రభుత్వం గౌడ భవనం కోసం ఐదు ఎకరాల భూమిని కేటాయిస్తే ఇప్పటివరకు ఈ ప్రభుత్వం భవన నిర్మాణానికి చర్యలు తీసుకోలేదని, యాదాద్రి భువనగిరి జిల్లా నందనంలో దాదాపు 7 కోట్ల రూపాయలతో నిర్మించిన నీరా కేంద్రం ప్రారంభానికి నోచుకోలేదని ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ గౌడన్నల్లకిచ్చిన హామీల్లో భాగంగా జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న జిల్లాగా నామకరణం చేస్తామని హైదరాబాదులోని ట్యాంక్ బండ్ పై సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని నెలకొల్పుతామని చెప్పి మాట నిలబెట్టుకో లేదన్నారు. గౌడన్నలకు చెల్లించే ఎక్స్గ్రేషియా ఐదు లక్షల నుంచి పది లక్షల వరకు పెంచుతామన్న హామీని తుంగలో తొక్కి 14 నెలల్లో గాయాల పాలైన ఒక్క గౌడన్న కి కూడా ఎక్స్గ్రేషియా చెల్లించని ఘనత ఈ ప్రభుత్వాన్నిదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీలోని గౌడ నాయకులు పీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ లు ముఖ్యమంత్రి దగ్గర గౌడ సామాజిక వర్గ గౌరవాన్ని తాకట్టుపెట్టి వారి పదవులు కాపాడుకోవడం కోసమే ప్రయత్నిస్తున్నారని ఎద్దేవ చేసారు. ఇకనైనా ప్రభుత్వం గౌడ సామాజిక వర్గం పై చిన్న చూపు మానేసి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని లేనిపక్షంలో రాష్ట్రంలోని గౌడ జాతి ఎదురు తిరిగే రోజు వస్తుందని పల్లె సంతోష్ గౌడ్ హెచ్చరించారు.

# గోవర్ధనగిరి దారి అలంకారంలో దర్శనమిచ్చిన యాదాద్రి షుడు

## స్వామివారికి బ్రహ్మోత్సవాలకు రాష్ట్ర నలుమూలల నుంచి తరలివస్తున్న భక్తులు

*యాదగిరిగుట్ట మార్చి 6 ప్రభాతవార్త:*

ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి ఆలయంలో స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల తేది.01.03. 2025 శనివారము నుండి 11.03.2025 మంగళవారము వరకు అత్యంత వైభవముగా నిర్వహించబడుతున్నాయి.దేవస్థానంలో కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు గురువారం ఉదయం శ్రీ స్వామి వారి ఆలయములో నిత్యారాధనల అనంతరము ఉదయం గం.900లకు స్వామి వారు గోవర్ధనగిరి దారి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు . ఆలయ అర్చకులు స్వామివారి ని గోవర్ధనగిరి దారి అలంకారంలో అత్యంత సుందరంగా అలంకరించి ఆలయ ప్రధానార్చకులు ఉప ప్రధానార్చకులు, యజ్ఞాచార్యులు, వేద పండితులు, అర్చక బృందము, పారాయణీకులు మేళ తాళాలు మంగళ వాయిద్యాలు వేద పారాయణ నడుమ వేద పారాయణికులు స్వామి వారి పారాయణాల పటిస్తుండగా స్వామివారి సేవను ఆలయ మాడవీధులలో ఊరేగింపు సేవ నిర్వహించి ఆలయ తూర్పు రాజగోపురం ముందు స్వామి వారిని వేంచేపు చేసి ఆలయ ప్రధాన అర్చకులు నల్లందిగల్ లక్ష్మినరసింహ ఆచార్యులు ఉప ప్రధానార్చకులు అర్చకులు స్వామివారి వైభవాన్ని గోవర్ధనగిరి దారి అలంకార విశేషాలు భక్తులకు వివరించారు. భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో స్వామివారిని సేవిస్తూ తరించారు. సాయంకాలము గం. 700లకు స్వామి వారిని సింహ వాహన శేవ లో అలంకరించి తిరు వీధులలో ఆలయ ప్రధానార్చకులు, ఉప ప్రధానార్చకులు, యజ్ఞాచార్యులు, వేదపండితులు, అర్చక బృందం, పారాయణీకులు అత్యంత వైభవముగా ఊరేగింపు వేడుక నిర్వహించారు. ఈ వేడుకలో ఆలయ అధికారులు, ఉద్యోగ సిబ్బంది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**-గోవర్ధనగిరి దారి అలంకార శేవ ప్రత్యేకత :**

పరమాత్మ శ్రీకృష్ణ అవతారములో బృందావనములో ఎన్నో లీలలను చూపాడు. ఒకనాడు బృందావనములోని గోపకులందరు మేఘాధిపతియైన ఇంద్రుడిని పూజిస్తే వర్షములు పడునని, తద్వారా గోవులకు గ్రాసము లభించునని ఇంద్రపూజ చేయడం ప్రారంభించారు. శ్రీకృష్ణుడు ఇంద్రపూజను నిరాకరించి గోవర్ధన పర్వతమును పూజించమని చెప్పగా. దానికి కోపగించిన ఇంద్రుడు, కుంభ వర్షమును కురిపించడం ప్రారంభించాడు. ఇంద్రుని గర్వాన్ని ఆణచుటకై శ్రీకృష్ణుడు తన చిటికెన వ్రేలుతో గోవర్ధన పర్వతాన్ని ఎత్తి గోవులను, గోపాలకులను రక్షించాడు ఇదియే గోవర్ధనగిరి దారి శ్రీకృష్ణుడు విశేషమును గ్రహించిన ఇంద్రుడు గర్వాన్ని వదిలి గోవిందః ఇతి లోకేత్వాం, గోస్య భువిమానవాః అని గోవింద అను నామమును శ్రీకృష్ణునికి బిరుదుగా ఇచ్చి ఉపక్రమించెను. శ్రీ స్వామి వారు గోవర్ధన గిరి ధారిగా భక్తులకు దర్శన భాగ్యము కలిగించాడు.

**-సింహ వాహన శేవ ప్రత్యేకత**

బ్రహ్మోత్సవములలో స్వామి వారు సింహవాహనారూపుడై భక్తులకు దర్శనం ఇచ్చారు. నృసింహ ఆకృతి కలిగిన స్వామి వారు మృగరాజైన సింహముపై ఊరేగుట భక్తులకు ఎంతో కనుల విందు చేసింది.. సింహవాహనారూపుడైన స్వామి వారిని దర్శించిన దుష్టశక్తుల భయము తొలగి స్వామి అనుగ్రహం కలుగునని శాస్త్రోక్తం.

**-ధార్మిక, సాహిత్య, సంగీత మహాసభలు**

బ్రహ్మోత్సవములలో భాగంగా నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకుంటున్నాయి. శ్రీపుండరీక భక్త సేవా సమాజం, భూదానోపోచంపల్లి వారిచే భజన నిర్వహించారు శ్రీ భాగ్య లక్ష్మిమహిళా భజన మండలి, యాదగిరిగుట్ట వారిచే భజన నిర్వహించారు. ఆలయ ఆస్థానం విద్వాంసులు చే మంగళవాద్యం నిర్వహించారు ఆలయ ఆస్థానం విద్వాంసులు చే వైదిక ప్రార్థన నిర్వహించారు శ్రీమాన్ ఎ.కె.శ్రీ నివాసా చార్యులు , హైద్రాబాద్ వారిచే భగవత్ భక్తులు, వారిని భగవానుడు రక్షించిన విధానము ఉపన్యాసం నిర్వహించారు. శ్రీ ముదపాక బాలసుందరం భాగవతార్ , తాడేపల్లి గూడెం వారిచే విరాటపర్వం అనే హరికథా గానము చేసిరి హరికథ నిర్వహించారు. స్మరణ డాన్స్ అకాడమీ బృందం హైద్రాబాద్ వారిచే భరతనాట్యం నిర్వహించారు. మహతి ఆర్ట్స్, వింజమూరి లక్ష్మి బృందం, హైద్రాబాద్ వారిచే భక్తి సంగీతం నిర్వహించారు. దుర్గాబాయ్ దేశ్ ముఖ్ ఫైన్ ఆర్ట్స్ బృందం, హైద్రాబాద్ వారిచే భక్తి సంగీతం నిర్వహించారు. సాయంకాలము గం.600ల నుండి రాత్రి గం.900ల వరకు ప్రముఖ శాస్త్రీయ సంగీత విద్వాంసులు శ్రీ గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్ (టి.టి.డి. ఆస్థాన విద్వాంసులు) వారిచే అన్నమాచార్య సంకీర్తన విభావరి నిర్వహించారు.ఈ సేవలో ఆలయ ప్రధాన అర్చకులు ఉప ప్రధాన అర్చకులు వేద పారాయణికుల పారాయణాలు వేదపఠనాల నడుమ స్వామి వారి సేవ అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలలో ఆలయ ఆనువంశిక ధర్మకర్త బి.నరసింహ మూర్తి , ఆలయ కార్యనిర్వహణాధికారి ఎ. భాస్కర రావు , డిప్యూటీ ఈవో దోర్బల భాస్కర్ శర్మ, ఏఈవోలు గజవెల్లి రఘు, రమేష్ బాబు.ఆలయ అధికారులు ఆలయ సిబ్బంది,భక్తులు పాల్గొని శ్రీ స్వామి వారిని దర్శించుకుని సేవించుకున్నారు.

# భీమా ఇవ్వని భీమా

### -కోట్లలో పేరుకుపోతున్న బకాయిలు

### -ఆశగా ఎదురుచూస్తున్న బాధిత రైతు కుటుంబాలు

*భువనగిరి, ప్రభాతవార్త :*



విపత్కర పరిస్థితుల్లో ప్రాణాలు కోల్పోయిన అన్నదాతలకు అక్కున చేర్చుకోవాల్సిన భీమా పథకం నిధుల లేమీతో కొట్టుమిట్టాడుతుంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సెంటు భూమి ఉండి పట్టాదారు పాస్‌పుస్తకాలు కలిగిన ప్రతి రైతు కుటుంబానికి రూ.5లక్షల భీమా పరిహారం చెల్లించేలా స్పష్టమైన మార్గదర్శకాలను జారీ చేసింది. ఇదే పథకాన్ని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం యధావిధిగా కొనసాగింపు వైపే అడుగులు వేసింది. 2018లో 99,753 మంది రైతు భీమా పథకంలో నమోదు కాగా అందులో 568 మంది యాదాద్రి భువనగిరి జిల్లాలో చనిపోతే అందుకు సంబంధించిన 568 మందికి, ఒక్కొక్కరికి రూ.5లక్షల చొప్పున 28.40కోట్లు, 2019లో 97,593 మంది భీమా పథకంలో నమోదు కాగా ... అందులో 563 మంది చనిపోతే ఒక్కొక్కరికి రూ.5లక్షల చొప్పున 28.15కోట్లు 2020లో 1,14,096 మంది రైతులు రైతు భీమా పథకంలో నమోదు అయితే అందులో 785 మంది చనిపోతే అందులో ఒక్కొక్కరికి రూ.5లక్షల చొప్పున 39.25కోట్లు, 2021వ సంవత్సరంలో రూ.1,10,223 మంది రైతు భీమాలో నమోదు అయితే అందులో 595 మంది చనిపోతే 597 మందికి ఒక్కొక్కరికి రూ.5లక్షల చొప్పున రూ.29.85కోట్లు, 2022వ సంవత్సరంలో 1,19,612 మంది రైతులు రైతు భీమాలో నమోదు అయితే అందులో 598 మంది చనిపోతే ఒక్కొక్కరికి రూ.5లక్షల చొప్పున 28.90 కోట్లు, 2023వ సంవత్సరంలో 1,31,185 మంది రైతుభీమాలో నమోదు అయితే అందులో 641 మంది చనిపోతే 633 మందికి మాత్రమే ఒక్కొక్కరికి రూ.5లక్షల చొప్పున 31.65కోట్లు, 2024వ సంవత్సరంలో 1,35,869 మంది రైతులు రైతు భీమా పథకంలో నమోదు అయితే అందులో 365 మంది చనిపోతే కేవలం 279 మందికి మాత్రమే ఒక్కొక్కరికి రూ.5లక్షల చొప్పున 13.95కోట్ల నిధులను రైతుల కుటుంబాలకు పంపిణీ చేశారు. వాస్తవంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో 2018 నుంచి 2024 సంవత్సరాల మధ్యకాలంలో 4,118 మంది రైతులు చనిపోతే 4,023 మంది రైతులకు ఒక్కొక్కరికి రూ.5లక్షల చొప్పున 201.15 కోట్ల నిధులు రైతు కుటుంబాలకు భీమా పరిహారం చెల్లించినట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నప్పటికి మరో 95 రైతు కుటుంబాలకు సుమారుగా రూ.5కోట్ల నిధులు రైతు కుటుంబాలకు భీమా పరిహారం చెల్లింపులు జరగాల్సి ఉంది. ప్రభుత్వం కొండంత లక్ష్యంతో రైతు భీమా పథకానికి అంకురార్పణ చేస్తే ఏడాది కాలంగా నిధుల లేమీతో భీమా పథకం కింద చెల్లింపులు నిలిచిపోవడంతో బాధితుల కుటుంబాలు నిత్యం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ చెప్పులు అరిగేలా తిరగాల్సిన దుస్థితి దాపురించినా కనికరం చూపే నాధుడే కరువయ్యారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రైతు భీమా పథకం కింద పెండింగ్‌లో ఉన్న బకాయి రైతు బంధు ప్రీమియం పరిహారం చెల్లించి బాధిత కుటుంబాలను అక్కున చేర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# రైతుల హక్కుల కోసం సిపిఐ నిరంతరం పోరాటం

### -జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు

*మిర్యాలగూడ, మార్చి 6 ప్రభాతవార్త*



పోరాటలతోనే రైతుల హక్కులు సాధ్యమైతాయని సిపిఐ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లుఅన్నారు. మిర్యాలగూడ మండలం యాద్గార్‌పల్లిలో గురువారం రైతు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరంఅయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులపై చిన్న చూపు చూస్తున్నాయని, పెండింగ్‌లో ఉన్న రుణమాఫీ, రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలపై నిరంతరం పోరాటం చేసి ఉద్యమాలకు సిద్ధం కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో రైతులు కట్టా మాధవరెడ్డి, బంటు గుర్వయ్య, శ్రీనివాస్, రామాచారి, గువ్వల వెంకటయ్య, మట్టయ్య,బంటు మట్టయ్య, సైదులు, వెంకటేష్, లింగస్వామి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

*ప్రభాతవార్త, నడిగూడెం (సూర్యాపేట)*

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, సూర్యాపేట లో జరుగుతున్న ఇంటర్మీడియేట్ సెకండ్ ఇయర్ పరీక్ష కేంద్రాన్నిగురువారం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆకస్మిక తనిఖీ చేశారు. పరీక్ష నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించి, విద్యార్థుల హాజరు శాతం గురించి చీఫ్ సూపరింటెండెంట్ యాదయ్య ను అడిగి తెలుసుకున్నారు. సీ.సీ కెమెరా నిఘా నడుమ నిబంధనలకు అనుగుణంగా పరీక్ష నిర్వహించాలని, పరీక్షా కేంద్రాల్లో తాగునీటి వసతి, అత్యవసర వైద్య సేవల కేంద్రం ఏర్పాటు, మరుగుదొడ్లు, కళాశాలలో ఎలాంటి వ్యర్థాలు లేకుండా పరిశుభ్రంగా ఉండాలని సూచించారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సజావుగా పరీక్షలు నిర్వహించాలని సూచించారు. పరీక్ష పూర్తయిన వెంటనే జవాబు పత్రాలను పోలీసు బందోబస్తు మధ్య క్లోస్డ్ వాహనంలో నిర్దేశిత కేంద్రాలకు తరలించాలని సూచించారు. పరీక్షలు పూర్తి పారదర్శకంగా, పక్కాగా పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. సెల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్ వాచీలు వంటి ఉపకరణాలను ఎట్టి పరిస్థితుల్లోనూ పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించకూడదని, నిశిత పరిశీలనతో విద్యార్థులను అనుమతించాలని స్పష్టం చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి మందులను పరిశీలించారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఎండలు బాగ ఉండటంవలన విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా లో ఈరోజు జరిగిన ఇంటర్మీడియట్ సెకండియర్ సెకండ్ లాంగ్వేజ్ పరీక్షలో 7695 విద్యార్థులకు గాను 7416 పరీక్షలకు హాజరయ్యారని 279 గైర్హాజరయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్యామ్ సుందర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

